www.trinetnews.com

# ట్రైనెట్ తెలంగాణ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి 01 సంచిక 56 ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు గురువారం అక్టోబర్ 01,2026 పేజీలు:12 వెల.10/-

## ప్రేమను నిరాకరించిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిపై దాడి

ప్రేమిస్తున్నా.. పెళ్లి చేసుకుంటానంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిని ఓ యువకుడు ఏడాది కాలంగా వేధిస్తున్నాడు. నిరాకరించిన ఆమెపై విచక్షణ రహితంగా దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన యువతిని ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో బుధవారం చోటుచేసుకుంది. ఆర్జీఐఏ పోలీసుల వివరాల ప్రకారం.. ఝార్ఖండ్‌కు చెందిన యువతి(25) ఐటీ ఉద్యోగిని. హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూ మాదాపూర్‌లో నివాసం ఉంటోంది. అదే సంస్థలో పని చేస్తున్న ఆకాశ్.. ప్రేమిస్తున్నానంటూ వెంటపడుతున్నాడు. గతంలో ఆమె మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వెనక్కి తగ్గాడు.

# సిరిసిల్ల గడీల మీద గురిపెడదాం.. ఫిరంగులమై పేలుదాం: సీఎం రేవంత్

సిరిసిల్ల: పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిరిసిల్ల.. ఉరిసిల్లగా మారిందని సీఎం రేవంత్‌రెడ్డి (=వఝుత్‌ష్ట తీవసంఎ) ధ్వజమెత్తారు. సిరిసిల్లలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. " ప్రపంచంలోనే ధనిక కుటుంబంగా ఆనాడు నిజాం నవాబుకు పేరుంటే.. ఇవాళ కేసీఆర్ తెలంగాణ ఉద్యమాన్ని, సిరిసిల్ల ప్రజల ఓట్లను సొమ్ముగా మార్చుకుని రూ.వేల కోట్ల ఆస్తులు సంపాదించుకుని విలాసవంతమైన జీవితం గడుపుతున్నారు. వందల ఎకరాల్లో ఫామ్‌హౌస్‌లు నిర్మించారు. కేటీఆర్‌ను అమెరికా నుంచి దిగుమతి చేసి సిరిసిల్ల ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు. 2009 నుంచి 2026 వరకు ఆరుసార్లు ఇక్కడి ప్రజలు గెలిపించారు. అయినా.. ఎందుకు నేత కార్మికుల ఆత్మహత్యలు ఆపలేకపోయారు? గల్ఫ్‌కు వలసపోతున్న కార్మికులను ఎందుకు ఆపలేకపోయారు? మీ కుటుంబాలను ఆదుకోవడానికి అణాపైసా సాయం చేయలేదు. ఒక్క రోజైనా కేసీఆర్ కుటుంబం.. మీ గురించి ఆలోచన చేసిందా? సామాజిక సమస్యలకు నిలయంగా సిరిసిల్ల మారింది. కార్మికుల కన్నీళ్లు, సంఘాల ఆందోళనలకు నిలయంగా మారింది. సిరిసిల్ల సమస్యలకు నిలయంగా మారలేదు.. మార్చారు. సిరిసిల్ల అంటే సిరులకు నిలయం అని అర్థం. ధైర్యం, దైవం కలిసి.. వెలిసిన ప్రాంతం ఇది. సిరిసిల్ల ప్రజల వేలాది ఓట్లను పచ్చనోట్లుగా మార్చుకున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ రూ.లక్ష కోట్లు కొల్లగొట్టారు. మానేరు ఇసుక కొల్లగొట్టి కేటీఆర్, రవీందర్‌రావు, సంతోష్‌రావు రూ.వేల కోట్లు దోచుకున్నారు.

పేజి 2లో ▶



## అరేబియా సముద్రంలో రూ.3 వేల కోట్ల విలువైన మాదకద్రవ్యాలు స్వాధీనం

- ఐసీజీ--గుజరాత్ ఏటీఎస్ సంయుక్త ఆపరేషన్
- 526 కిలోల హెరాయిన్, మెథాంఫెటమైన్ పట్టివేత
- ఐదుగురు పాకిస్థానీయుల అరెస్టు



ఢిల్లీ, సెప్టెంబర్ 30 (ట్రైనెట్ న్యూస్): అరేబియా సముద్రంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల అక్రమ రవాణా ముఠా భారీ కుట్రను భారత తీర రక్షక దళం (ఐసీజీ) భగ్నం చేసింది. గుజరాత్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్)తో కలిసి నిర్వహించిన సంయుక్త ఆపరేషన్‌లో రూ.3 వేల కోట్లకుపైగా విలువైన మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకుంది.లక్షద్వీప్‌కు పశ్చిమంగా అరేబియా సముద్రంలో సెప్టెంబర్ 25న ఈ ఆపరేషన్ చేపట్టారు. ఇందులో హెరాయిన్, మెథాంఫెటమైన్ సహా సుమారు 526 కిలోల అత్యంత నాణ్యమైన మాదకద్రవ్యాలను అధికారులు పట్టుకున్నారు. పేజి 2లో ▶




## నిమ్స్ డాక్టర్ లక్ష్మీ భాస్కర్‌పై సస్పెన్షన్ వేటు

- అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కేసులో అరెస్టై కస్టడీలో ఉన్న నిమ్స్ అదనపు మెడికల్ సూపరింటెండెంట్, అదనపు ప్రొఫెసర్ డాక్టర్ నోరి లక్ష్మీ భాస్కర్‌పై సస్పెన్షన్ వేటు పడింది.

2లో

## గ్రామసభల నిర్ణయాలకు ప్రాధాన్యం'

### వీబీ జీ రామ్ జీ అమలుపై మంత్రి సీతక్క సమీక్ష

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 30: వీబీ జీ రామ్ జీపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుకు సంబంధించి క్షేత్రస్థాయి పరిస్థితులపై సమీక్ష చేపట్టారు. గ్రామాల్లో పనుల గుర్తింపు, ఉపాధి కల్పన, పనుల పురోగతిపై అధికారులతో చర్చించారు. సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ల నుంచి క్షేత్రస్థాయి సమస్యలపై మంత్రి ఆరా తీశారు. వీబీ --జీ రామ్ జీ అమలులో గ్రామ పంచాయతీల పాత్ర, బాధ్యతలపై దిశానిర్దేశం చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఉపాధి అవకాశాలు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. పనుల ఎంపికలో గ్రామసభల నిర్ణయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పేజి 2లో ▶



## ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం కల్పించడం ఈసీ బాధ్యత: డిప్యూటీ సీఎం భట్టి



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 30: ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా, పారదర్శకంగా జరగాలని, ఎన్నికల సంఘం పక్షపాత వైఖరిపై ప్రజల్లో అనుమానాలున్నాయని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఎస్ఐఆర్‌పై ప్రజల్లో ఉన్న అనుమానాలను ఈసీ నివృత్తి చేయాలన్నారు. ఓట్ల తొలగింపుపై ఎన్నికల సంఘం పారదర్శకంగా సమాధానం చెప్పాలన్నారు. వేలాది ఓట్ల తొలగింపు ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపుతుందన్నారు. పేజి 2లో ▶

## భారత నౌకాదళ వ్యూహాత్మక పాత్ర మరింత కీలకం

- నౌకాదళ కమాండర్ల సదస్సులో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- ఆధునిక యుద్ధంలో సాంకేతిక పరివర్తన, సమాచార భాగస్వామ్యం అవసరం:



2లో

## చికిత తానిపర్తి అభినందనలు తెల్పిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 30: జపాన్‌లో జరుగుతున్న ఆసియా క్రీడలు 2026లో మిక్స్‌డ్ కాంపౌండ్ ఆర్చరీలో అద్భుత ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకం సాధించడమే కాకుండా 2028లో లాస్ ఏంజెల్స్‌లో జరగబోయే ఒలింపిక్స్‌లో పాల్గొనడానికి అర్హత సాధించిన తెలంగాణ ముద్దుబిడ్డ చికిత తానిపర్తితో పాటు సాహిల్ జాదవ్‌కు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుభాభినందనలు తెలిపారు.

ఆసియా క్రీడల్లో ఒకేరోజు రెండు స్వర్ణ పతకాలు సాధించి తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తంగా చేసిన ఆర్చరీ క్రీడాకారిణి చికిత రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారని కొనియాడారు. పెద్దపల్లికి చెందిన తానిపర్తి చికిత ప్రతిభను గుర్తించి ఆమెను వెన్నంటి ప్రోత్సహించిన తల్లిదండ్రులు, కోచ్‌లను ముఖ్యమంత్రి గారు అభినందించారు. పేజి 2లో ▶



## నాచారం ఎస్సై పల్లా ప్రభాకర్‌రెడ్డి పదవీ విరమణ

37 ఏళ్ల సుదీర్ఘ సేవలో అనేక అవార్డులు, రివార్డులు



2లో

## పేదోళ్ల ఇళ్లను కూల్చడమేనా ప్రజాపాలన?: హరీశ్‌రావు




2లో

## శంషాబాద్‌లో విజయవాడ వెళ్లే విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్

హైదరాబాద్: శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఓ విమానం అత్యవసరంగా ల్యాండైంది. విజయవాడ వెళ్తున్న 591 ఎయిర్‌లైన్స్ విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే పైలట్ ఈ విషయాన్ని గుర్తించి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కు సమాచారం ఇచ్చారు. అనంతరం తిరిగి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లోని ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. ఈ విమానంలో 45 మంది ప్రయాణికులు ఉన్నారు. సురక్షితంగా ల్యాండ్ కావడంతో వారంతా ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం సాంకేతిక బృందం విమానాన్ని తనిఖీ చేసింది. ప్రయాణికులను ప్రత్యామ్నాయ విమానంలో విజయవాడ పంపేందుకు ఏర్పాట్లు చేశారు.



## దొంగతనం నెపంతో దాడి.. వ్యక్తి మృతి



2లో

# సంపాదకీయం

## ఎన్నికల కమిషన్ ఎవరికోసం?

'తుపాకీ పోలీసు చేతిలో ఉన్నప్పటికీ దాన్ని ఎవరిపై పేల్చాలో నిర్ణయించే అధికారం పైవాడి చేతుల్లోనే ఉంటుంది' అని ప్రముఖ నవలాకారుడు జార్జి ఆర్వెల్ తన సుప్రసిద్ధ నవల '1984'లో అన్నారు. ఒక భయంకర ఊహాజనిత ప్రపంచం గురించి చిత్రించిన ఆ నవలలో 'థాట్ పోలీస్' అని ఆర్వెల్ నిర్వచించిన వ్యవస్థలో నిర్ణయాలు అమలు చేసేవారు స్వతంత్రంగా ఆలోచించే శక్తిని కోల్పోతారు. పైవాడు ఏది చెబితే అది చేసే రోబోల్లా మారతారు. మన అధికార వ్యవస్థ ఆ సత్యాన్ని ప్రతిబింబిస్తుందనడంలో అతిశయోక్తి లేదు.

ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పేరుతో అనేక కీలక నిర్ణయాలు తమకు తెలియకుండా తీసుకున్నారని ఇద్దరు ఎన్నికల కమిషనర్లు తమ కమిషన్‌లో వివిధ విభాగాలకు పంపిన 14 నోట్స్‌ను సెప్టెంబర్ 24న ఇండియన్ ఎక్స్‌ప్రెస్ లీక్ చేసింది. ఈ సంచలన వార్తా కథనంతో ప్రతిపక్షాలకు, బీజేపీని వ్యతిరేకించే అనేక వర్గాలకు ఎక్కడి లేని ఆవేశం పుట్టుకొచ్చింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను దేశద్రోహి అని నిందిస్తూ, ఆయనను ఉరితీయాలని డిమాండ్ చేస్తున్నారు. కొత్తగా ప్రభవించిన కాక్రోచ్ జనతా పార్టీ కూడా దేశవ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చింది. విచిత్రమేమంటే రెండు రోజుల తర్వాత ఇదే ఎన్నికల కమిషన్ తమ నిర్ణయాలన్నీ కలిసికట్టుగా తీసుకున్నామని ప్రకటించింది. ముగ్గురు ఎన్నికల కమిషనర్లు సమావేశమైన ఫొటోను కూడా పత్రికలకు విడుదల చేశారు.

అయితే ప్రతిపక్షాలు, బీజేపీ వ్యతిరేక వర్గాలు ఎంత గగ్గోలు సృష్టిస్తున్నా కేంద్రంలో కీలకమైన నిర్ణయాలు తీసుకునే ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్ షా దాని గురించి అంత సీరియస్‌గా ఉన్నట్లు కనపడడం లేదు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో వార్త వచ్చిన సమయానికి మోదీ ఢిల్లీలోని సేవాతీర్థ్‌లో చింతన్ శిబిర్ పేరుతో కేంద్ర కేబినెట్ మంత్రులతో రెండు రోజుల ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. తాము చేపట్టబోయే పాలనా సంస్కరణలు, వికసిత్ భారత్-- 2047కు రోడ్ మ్యాప్‌పై సుదీర్ఘంగా చర్చించారు. ఎక్స్‌ప్రెస్ వార్తపై సెప్టెంబర్ 25న ప్రతిపక్షాలు తీవ్ర ఆందోళనకు ఉపక్రమించాయి. ఆ రోజు దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి అయినందున ప్రధాని మోదీ యువతీ యువకులతో కలిసి భజన్ క్లబ్బింగ్ పేరిట 'అచ్యుతం, కేశవం' 'రాధే రాధే' వంటి భజన గీతాలను ఆలపించారు. స్వయంగా కంజీరా వాయిస్తూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం యూపీ ట్రేడ్ షో, అహ్మదాబాద్‌లో ఎల్ఎన్‌జీ రైలు ప్రారంభం, ఉగ్రవాద నిరోధక సదస్సు తదితర కార్యక్రమాల్లో పాల్గొన్నారే కానీ విపక్షాల ఆందోళన పట్ల ఏ మాత్రం స్పందించలేదు.

తమ మధ్య ఎలాంటి విభేదాలూ లేవని ముగ్గురు ఎన్నికల కమిషనర్లు ప్రకటించినంత మాత్రాన దేశంలో ఎన్నికల వ్యవస్థ సక్రమంగా నడుస్తుందని బుద్ధిజీవులు ఎవరూ అనుకునే అవకాశాలు లేవు. ఇద్దరు మాజీ ఎన్నికల కమిషనర్లు లావాసా, రావత్ కూడా 'సర్' అమలవుతున్న తీరును తీవ్రంగా విమర్శించారు. సర్ నిర్వహణకు అనుసరిస్తున్న పద్ధతి రాజ్యాంగ వ్యతిరేకమని, లోపభూయిష్ఠమని లావాసా విమర్శిస్తే... ఎన్నికల కమిషన్ పనిచేస్తున్న తీరు సక్రమంగా లేదని, దాని విశ్వసనీయతపై కారుమేఘాలు కమ్ముకున్నాయని రావత్ అభిప్రాయపడ్డారు. నిజానికి వివిధ విభాగాలకు ఇద్దరు ప్రస్తుత కమిషనర్లు పంపిన నోట్స్ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రతినిధికి ఎలా చేరాయి? ఒక్కో విభాగం నుంచి నోట్స్ సేకరించడం కష్టమని, ఇద్దరు ఎన్నికల కమిషనర్లలో ఏ ఒక్కరో తమ వద్ద ఉన్న అన్ని నోట్స్‌ను లీక్ చేయడం అసాధ్యమని ఎన్నికల సంఘం అంతర్గత వర్గాలు చెబుతున్నాయి. ఏమైనప్పటికీ ఈ ముగ్గురు ఎన్నికల కమిషనర్లు చివరకు అంతా క్షేమమే అన్నట్లుగా పత్రికా ప్రకటన చేసి చేతులు దులుపుకున్నారు. నిజానికి గత మే నుంచి ఆగస్టు వరకు ముఖాముఖి చూసుకుని ఈ ముగ్గురు అధికారులు తమలో తాము సర్దుకుపోయేందుకు ఏ ప్రచ్ఛన్న హస్తం దోహదం చేసిందో ఊహించడం కష్టం కాదు.

మొన్నటి వరకూ కాంగ్రెస్ పార్టీ ఒక్కటే ఓట్ల చోరీ గురించి గొంతు చించుకుంటూ ఉండేది. అయితే ఇద్దరు ఎన్నికల కమిషనర్ల నోట్స్ బయటపడ్డాక దేశవ్యాప్తంగా మోదీ వ్యతిరేక శక్తులు వేర్వేరుగా స్పందించడం మొదలుపెట్టాయి. దేశమంతటా యూట్యూబర్లు విస్తృతంగా జ్ఞానేశ్ కుమార్‌ను దుయ్యబట్టడం మొదలుపెట్టారు. ఇంతకూ దేశంలో ఏ వివాదం ఎంతకాలం సాగుతుందో చెప్పలేము. నీట్ పేపర్ లీక్ వివాదం సద్దుమణిగింది. అయోధ్యలోని రామమందిరంలో చందా చోరీ గురించి ఎవరూ మాట్లాడడం లేదు. యూపీఐపై లెవీ చార్జీల గురించి కూడా జరగాల్సినంత చర్చ జరగలేదు. పెట్రోల్‌లో ఇథనాల్ వివాదం ఎప్పుడో తెరమరుగైంది. ఒక వివాదం తర్వాత మరో వివాదం వస్తూ పోతూనే ఉన్నది. పార్లమెంటు సమావేశాలు జరగడం, స్తంభించిపోవడం మామూలయిపోయాయి. ఇప్పుడు ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న అక్రమాల గురించి ఎవరైనా ఎంతకాలం మాట్లాడతారో చెప్పడం కష్టం. న్యాయవ్యవస్థ గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. అస్మదీయులనే ఎన్నికల కమిషనర్లుగా నియమించే అవకాశం గురించి ఒక న్యాయమూర్తి మాట్లాడితే 'మీరు మాత్రం మీకు నచ్చిన వారిని న్యాయమూర్తులుగా కొలీజియంలో నియమించుకోవడం లేదా?' అని సొలిసిటర్ జనరల్ ప్రశ్నించారు.

గతంలో బోఫోర్స్ కుంభకోణం గురించి ప్రతిపక్షాలు దాదాపు రెండేళ్లు తీవ్రంగా ఉద్యమించి చివరికి రాజీవ్ గాంధీ ప్రభుత్వం అధికారం కోల్పోయేలా చేశాయి. యూపీఏ పాలనలో అవినీతికి వ్యతిరేకంగా మూడేళ్లకు పైగా ఆందోళనను నిర్వహించి, మోదీ అధికారం చేపట్టే వరకూ బీజేపీ విశ్రమించలేదు. ఎన్నికల కమిషన్ అక్రమంగా 13 కోట్ల మంది ఓటర్ల పేర్లను తొలగించడం, జిల్లా, రాష్ట్ర అధికారులకు కేంద్ర డేటాబేస్ అందుబాటులో లేకపోవడం, 16 లక్షల మంది ఓటర్లను తొలగించడం సరైనదంటూ సీఈసీ ఏకపక్షంగా అప్పీళ్లు దాఖలు చేయడం, గోవాలో తొలగించిన ఓటర్లను స్థానిక అధికారులే జాబితాలో చేర్చలేకపోవడం తీవ్రమైన విషయాలే, సందేహం లేదు. అయినా వీటన్నిటిపై ప్రజల్లో ఒక ఉద్వేగపూరితమైన వ్యతిరేకతను నిర్మించకపోతే ప్రతిపక్షాలు చేయగలిగేది ఏమీ లేదు. పెద్ద ఎత్తున ఓటర్లను తొలగించడం వల్లే బెంగాల్, బిహార్, హరియాణా ఎన్నికల్లో బీజేపీ గెలిచిందని, ఆ ఎన్నికలను రద్దు చేయాలని వాదిస్తున్న ప్రతిపక్షాలు సదరు రాష్ట్రాల్లో ప్రజాందోళనలను ఎందుకు నిర్వహించలేకపోతున్నాయి? బోఫోర్స్ కుంభకోణం మాదిరి ప్రజల్లో చైతన్యం తేగలిగిన పరిస్థితి ఎన్నికల అక్రమాల విషయంలో రాగలదా?

భారతదేశంలో తమ ఓటు హక్కు గురించి ఎంతమంది పోరాడుతున్నారో చెప్పడం కష్టం. దేశవ్యాప్తంగా కనీసం 3 కోట్ల మంది తమను తాము ఓటర్లుగా నమోదు చేసుకోలేదు. నమోదు చేసుకున్న వారిలో 'సర్' పేరిట ఎన్నికల కమిషన్ తీసేసిన పేర్లను పరిగణనలోకి తీసుకుంటే మొత్తం 99 కోట్ల మంది ఓటర్లలో 86 కోట్ల మంది మాత్రమే ఓటర్లుగా మిగులుతారు. వీరిలో కూడా గత సార్వత్రిక ఎన్నికల గణాంక వివరాల ప్రకారం, కేవలం 66శాతం మంది అంటే 33 కోట్ల మంది ఓటు వేసేందుకు కనీసం ఆసక్తి కూడా చూపడం లేదు. ప్రతి పౌరుడు తన ఓటు హక్కును విధిగా వినియోగించుకునేలా వారిని చైతన్యపరచడం ఎన్నికల కమిషన్ విధ్యుక్త ధర్మం. అయితే 'సర్' ప్రక్రియ మూలంగా ఓటర్లలో ఉన్న చైతన్యం నీరుగారిపోతోందా?! రకరకాల ప్రశ్నలకు జవాబిస్తూ, అధికారుల చుట్టూ తిరిగేందుకు శ్రద్ధ, తీరిక ఉన్నవారెంతమంది? దేశంలో 18--35 సంవత్సరాల మధ్య వయస్సున్న యువ భారతీయుల సంఖ్య 35--40 కోట్ల వరకూ ఉంటుంది. కానీ వారిలో ఓటర్లు ఎంతమంది? తమను ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ప్రజలు, ముఖ్యంగా యువతరం ఉద్యమించేలా చేయగలిగిన శక్తి ప్రతిపక్షాలకు, మేధావులకు ఉన్నదా? ఉపాధి కోసం దేశంలో ఎక్కడెక్కడికో వెళ్లక తప్పని

## సిరిసిల్ల గడీల మీద గురిపెడదాం..
## ఫిరంగులమై పేలుదాం: సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి

నేత కార్మికులు, గీత కార్మికులను ఆదుకుంటామన్నారు.. ఏవీ చేయలేదు. వేములవాడ శివయ్య, భద్రాద్రి రామయ్యకు శఠగోపం పెట్టిన వ్యక్తి కేసీఆర్ ఒక్కరే. నేత కార్మికుల కోసం పదేళ్లలో బీఆర్ఎస్ రూ.2,234 కోట్లు ఖర్చు చేస్తే... రెండున్నర సంవత్సరాల ప్రజాపాలనలో రూ.1731 కోట్లు ఇచ్చాం. రెండున్నరేళ్లలో ఈ జిల్లాకు రూ.1700 కోట్ల నిధులు ఇచ్చాం. వచ్చే ఎన్నికల్లో సిరిసిల్ల గడీని బద్దలు కొడదాం. సిరిసిల్ల గడీల మీద గురిపెడదాం.. ఫిరంగులమై పేలుదాం. ఇదే కాంగ్రెస్ కార్యకర్తల ప్రతిజ్ఞ. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పద్మశాలి బిడ్డను మండలికి పంపాలి. సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసిన మొనగాడిని మంత్రివర్గంలోకి తీసుకోవాలి. రేవంత్, మహేశ్ గౌడ్.. జోడీ రాష్ట్రంలో కాంగ్రెస్‌ను రెండోసారి అధికారంలోకి తీసుకొస్తుంది" అని సీఎం అన్నారు. రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, శ్రీధర్‌బాబు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భారత నౌకాదళ వ్యూహాత్మక పాత్ర మరింత కీలకం

మొదటిపేజీ తరువాయి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30 (ట్రైనెట్ న్యూస్):** భారత నౌకాదళ కమాండర్ల రెండో సదస్సు--2026 న్యూఢిల్లీలోని నౌసేన భవన్‌లో ప్రారంభమైంది. సెప్టెంబర్ 29న ప్రారంభమైన ఈ మూడు రోజుల సదస్సులో నౌకాదళ సీనియర్ అధికారులు, ఆపరేషనల్, ఏరియా కమాండర్లు పాల్గొని కార్యాచరణ సంసిద్ధత, సముద్ర భద్రత, భవిష్యత్ సామర్థ్యాల అభివృద్ధిపై సమగ్రంగా చర్చిస్తున్నారు.

భారత నౌకాదళాధిపతి అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ ప్రారంభోపన్యాసం చేస్తూ ప్రస్తుత సముద్ర భద్రతా పరిస్థితులు, నౌకాదళ కార్యాచరణ స్థితిని సమీక్షించారు. సముద్ర రంగంలో ప్రస్తుతం ఎదురవుతున్న, భవిష్యత్‌లో తలెత్తే సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు అత్యున్నత స్థాయి యుద్ధ సంసిద్ధత, చురుకుదనం, వేగవంతమైన ప్రతిస్పందన సామర్థ్యాన్ని కొనసాగించాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వేగంగా అందిపుచ్చుకోవడంతోపాటు నౌకాదళ సామర్థ్యాలను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు.

సదస్సును ఉద్దేశించి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ సముద్ర రంగంలో భారత్ బాధ్యతలు వ్యూహాత్మకంగా విస్తరిస్తున్నాయని తెలిపారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో అత్యవసర పరిస్థితులకు ముందుగా స్పందించే శక్తిగా, విశ్వసనీయ భద్రతా భాగస్వామిగా భారత నౌకాదళం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. సముద్ర నిఘా వ్యవస్థలు, విశ్లేషణ సామర్థ్యం, కార్యాచరణ ప్రతిస్పందనను మరింత బలోపేతం చేయాలని సూచించారు.

పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులను ప్రస్తావించిన రాజ్‌నాథ్ సింగ్, భారత నౌకాదళం చేపట్టిన 'ఆపరేషన్ ఊర్జా సురక్ష' దేశ ఇంధన భద్రతను కాపాడటంలో ముఖ్యమైన పాత్ర పోషించిందన్నారు. రక్షణ రంగంలో ఆత్మనిర్భరత, స్వదేశీ సామర్థ్యాల అభివృద్ధి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. సురక్షితమైన సముద్రాలు దేశ భద్రతకు, వికసిత భారత్ లక్ష్య సాధనకు అత్యంత కీలకమని స్పష్టం చేశారు.

చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ ఎన్.ఎస్. రాజా సుబ్రమణి మాట్లాడుతూ భారత నౌకాదళం దేశానికి వ్యూహాత్మక శక్తిని పెంచే కీలక దళమని ప్రశంసించారు. సాంకేతిక పరిజ్ఞానం స్వీకరణ, ఆత్మనిర్భరత సాధన, దేశ ఇంధన భద్రత పరిరక్షణకు నౌకాదళం చేస్తున్న నిరంతర కృషిని అభినందించారు.

ఆధునిక యుద్ధ స్వరూపం వేగంగా మారుతోందని, అందుకు అనుగుణంగా సాంకేతిక పరివర్తనను వేగవంతం చేయాలని సీడీఎస్ సూచించారు. సాయుధ దళాల మధ్య నిరంతర సమాచార భాగస్వామ్యం, సమన్వయం, ప్రతికూల పరిస్థితులను తట్టుకునే సామర్థ్యం పెరగాలని తెలిపారు. త్రివిధ దళాల మధ్య సంయుక్త కార్యాచరణ, సమగ్ర అనుసంధానం మరింత బలోపేతం కావాల్సిన అవసరాన్ని వివరించారు.

భారత సైన్యాధిపతి జనరల్ ధీరజ్ సేథ్ కూడా నౌకాదళ కమాండర్లతో సమావేశమై ప్రస్తుత భద్రతా పరిస్థితులపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. త్రివిధ దళాల మధ్య సమన్వయం, పరస్పర కార్యాచరణ సామర్థ్యం, నూతన భద్రతా సవాళ్లకు సమగ్ర ప్రతిస్పందనలను మరింత బలోపేతం చేయడంపై చర్చించారు. సంయుక్త సంసిద్ధతను పెంచేందుకు దళాల మధ్య కార్యాచరణ అనుభవాలు, పాఠాలను నిరంతరం పంచుకోవాలని సమావేశం అభిప్రాయపడింది. మూడు రోజుల సదస్సులో నౌకాదళ కార్యకలాపాలు, యుద్ధ సామగ్రి, రవాణా--సరఫరా వ్యవస్థలు, మానవ వనరులు, శిక్షణ, దళాల అభివృద్ధి, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాల వినియోగంపై విస్తృతంగా చర్చించనున్నారు. దళాల సంఖ్యను సమర్థంగా వినియోగించడం, యుద్ధ సంసిద్ధతను బలోపేతం చేయడం, సామర్థ్యాల అభివృద్ధిని వేగవంతం చేసే చర్యలను కూడా సమీక్షించనున్నారు.

## చికిత తానిపర్తి అభినందనలు
## తెల్పిన సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

ఉపాధి పనుల్లో పారదర్శకత, నాణ్యత, జవాబుదారీతనానికి పెద్దపీట అని మంత్రి తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా మండల, జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి, గ్రామాలకు అభివృద్ధి, వీబీ --జీ రామ్ జీ అమలును మరింత పటిష్ఠం చేయాలని మంత్రి సీతక్క దిశానిర్దేశం చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో 12 వేల మందికిపైగా సర్పంచులతో పాటు పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మండల, జిల్లా అధికారులు పాల్గొన్నారు

## పేదోళ్ల ఇళ్లను కూల్చడమేనా ప్రజాపాలన?: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: 'పేదోళ్ల ఇళ్లను కూల్చి.. వారి బతుకులను రోడ్డున పడేయడమేనా ప్రజాపాలన' అని భారాస శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు విమర్శించారు. కొడంగల్ నియోజకవర్గం మద్దూరులో ఇళ్ల కూల్చివేతపై మంగళవారం ఆయన 'ఎక్స్'లో స్పందించారు. "కొడంగల్ బిడ్డను అంటూ కొడంగల్ ప్రజల ఇళ్లనే కూల్చేస్తారా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి? మద్దూరులో రాత్రికి రాత్రే పేదల ఇళ్లపైకి బుల్డోజర్లను నడిపించే హక్కు మీకు ఎవరిచ్చారు? కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా ఇంత కఠినంగా ఎందుకు వ్యవహరిస్తున్నారు? యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిందని గొప్పగా చెప్పుకొనే భూసేకరణ చట్టం-2013 ప్రకారం బాధితులకు తక్షణం పరిహారం, పునరావాసం కల్పించాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

'20 నెలలుగా 4 వేల మంది స్వీపర్లకు జీతాలు చెల్లించకపోవడం దుర్మార్గం. ఇదేనా ఒకటో తారీకున జీతాలు ఇవ్వడం అంటే..' అని ముఖ్యమంత్రిని, ఉప ముఖ్యమంత్రిని ఉద్దేశించి హరీశ్‌రావు 'ఎక్స్'లో మరో పోస్ట్ పెట్టారు.

## నాచారం ఎస్సై పల్లా ప్రభాకర్‌రెడ్డి పదవీ విరమణ

మొదటిపేజీ తరువాయి

**నాచారం, సెప్టెంబర్ 30 (ట్రైనెట్ న్యూస్):** నాచారం పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సబ్‌ఇన్‌స్పెక్టర్ పల్లా ప్రభాకర్‌రెడ్డి 37 ఏళ్ల సుదీర్ఘ పోలీసు సేవ అనంతరం మంగళవారం పదవీ విరమణ చేశారు.

1989లో కానిస్టేబుల్‌గా పోలీసుశాఖలో చేరిన ప్రభాకర్‌రెడ్డి అంకితభావంతో విధులు నిర్వహిస్తూ అంచెలంచెలుగా ఎదిగారు. 2011లో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన ఆయన, 2024లో సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందారు. గత రెండేళ్లుగా నాచారం పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా సేవలందించారు.

విధి నిర్వహణలో చూపిన ప్రతిభ, నిజాయతీ, క్రమశిక్షణకు గుర్తింపుగా ఆయన తన సర్వీసులో 95 నగదు రివార్డులు, ఒక సేవా పతకం, ఒక ఉత్తమ సేవా పతకం, ఆరు ప్రశంసాపత్రాలు, 60 గుడ్ సర్వీస్ ఎంట్రీ రివార్డులు అందుకున్నారు. మాజీ డీజీపీలు పేర్వారం రాములు, సుకుమార్, మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా పలు నగదు రివార్డులు స్వీకరించారు.

ప్రభాకర్‌రెడ్డి పదవీ విరమణ సందర్భంగా నాచారం పోలీస్‌స్టేషన్ సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. పోలీసుశాఖకు ఆయన అందించిన సేవలను కొనియాడుతూ భవిష్యత్ జీవితం ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, సిబ్బంది పల్లా ప్రభాకర్‌రెడ్డికి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

## ఎన్నికల వ్యవస్థపై
### ప్రజల్లో విశ్వాసం కల్పించడం ఈసీ బాధ్యత:

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల వ్యవస్థపై అనుమానాలు తొలగించడం ఈసీ బాధ్యత అని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. బ్యాలెట్ పేపర్‌పై ప్రజల్లో ఉన్న డిమాండ్లను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. రాజకీయ పార్టీలు గెలవొచ్చు.. ఓడిపోవచ్చు.. వ్యవస్థపై ప్రజల నమ్మకం ముఖ్యం అని చెప్పారు. తెలంగాణ సంక్షేమ పథకాలను 'ఫ్రీబీస్'గా చూడొద్దు అన్నారు. ?కొచ్చిలో 'ఇండియా టుడే సౌత్ కాన్క్లేవ్'లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకం వేగంగా అమలు చేస్తున్నామని, తొలిదశలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించామని వివరించారు. మరో 2 లక్షల ఇందిరమ్మ ఇళ్లకు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచి అమలు చేస్తున్నామని చెప్పారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలులో ఉందని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌తో 53 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. మంచి విద్యతో నాణ్యమైన మానవ వనరులను తయారు చేయవచ్చని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు సమాఖ్య స్ఫూర్తితో న్యాయం చేయాలని,రాష్ట్రాలు దేశానికి అందిస్తున్న సహకారాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. జీఎస్టీ సమావేశాల్లోనూ దక్షిణాది రాష్ట్రాల అంశాన్ని ప్రస్తావించాని తెలిపారు.

?రాష్ట్రాల మధ్య పోటీ ఆరోగ్యకరమైనదే అని స్పష్టం చేశారు. ఓఆర్ఆర్, అంతర్జాతీయ విమానాశ్రయం, ఫైనాన్షియల్ సిటీ, హైటెక్ సిటీ తెలంగాణకు బలం అని చెప్పారు. వైఎస్ రాజశేఖరరెడ్డితో కలిసి పనిచేసిన అనుభవం ఎప్పటికీ గుర్తుండిపోతుందని డిప్యూటీ సీఎం అన్నారు. వైఎస్ఆర్ మార్గనిర్దేశం కాంగ్రెస్ సిద్ధాంతాలపై నా నమ్మకాన్ని బలపరిచిందన్నారు.

?కాంగ్రెస్‌ను వీడిన పాత నాయకులంతా తిరిగి పార్టీలోకి రావాలని కోరారు.

?దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌ను వీడిన నాయకులకు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు.

?తిరిగి కాంగ్రెస్‌లో చేరి దేశాన్ని బలోపేతం చేయడానికి కలిసి పనిచేద్దాం అని పిలుపునిచ్చారు. రేవంత్‌రెడ్డితో 100 శాతం సఖ్యతతో కలిసి పనిచేస్తున్నామని..తామంతా చర్చించుకుని, ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు.

?రాష్ట్రంలో కాంగ్రెస్ సిద్ధాంతాల అమలే మా లక్ష్యం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## నిమ్స్ డాక్టర్ లక్ష్మీ భాస్కర్‌పై సస్పెన్షన్ వేటు

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 30:** అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కేసులో అరెస్టై కస్టడీలో ఉన్న నిమ్స్ అదనపు మెడికల్ సూపరింటెండెంట్, అదనపు ప్రొఫెసర్ డాక్టర్ నోరి లక్ష్మీ భాస్కర్‌పై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాహుల్ దేవరాజ్ సెప్టెంబర్ 28న ఉత్తర్వులు జారీ చేశారు.ఏసీబీ అధికారులు పంపిన రేడియో మెసేజ్‌ల ఆధారంగా డాక్టర్ లక్ష్మీ భాస్కర్‌ను సెప్టెంబర్ 22న సాయంత్రం 6.30 గంటల నుంచి అరెస్టు చేసి కస్టడీలో ఉంచినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆయన కస్టడీ 48 గంటలకు మించడంతో తెలంగాణ స్టేట్ సివిల్ సర్వీసెస్ (క్లాసిఫికేషన్, కంట్రోల్ అండ్ అప్పీల్) రూల్స్, 1991 ప్రకారం సస్పెన్షన్‌కు అర్హత ఏర్పడినట్లు నిమ్స్ అధికారులు తెలిపారు.

ప్రభుత్వ మెమో, ఏసీబీ రేడియో మెసేజ్‌లను పరిశీలించిన అనంతరం డాక్టర్ లక్ష్మీ భాస్కర్‌ను 2026 సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వచ్చేలా సస్పెండ్ చేస్తున్నట్లు నిమ్స్ డైరెక్టర్ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. సస్పెన్షన్ కాలంలో నిబంధనల ప్రకారం ఆయనకు జీవన భృతి చెల్లించనున్నట్లు పేర్కొన్నారు.

డాక్టర్ లక్ష్మీ భాస్కర్ సస్పెన్షన్‌కు సంబంధించిన సమాచారాన్ని ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ, తెలంగాణ ప్రభుత్వం, ఏసీబీ, విజిలెన్స్ కమిషన్ తదితర సంబంధిత అధికారులకు నిమ్స్ అధికారులు పంపించారు. ఉత్తర్వుల ప్రకారం, తదుపరి ఆదేశాలు వెలువడే వరకు సస్పెన్షన్ కొనసాగనుంది.

## అరేబియా సముద్రంలో రూ.3 వేల కోట్ల విలువైన మాదకద్రవ్యాలు స్వాధీనం

మొదటిపేజీ తరువాయి

వాటిని తరలిస్తున్న నౌకలోని ఐదుగురు పాకిస్థాన్ జాతీయులను అదుపులోకి తీసుకున్నారు.నిఘా వర్గాల నుంచి అందిన విశ్వసనీయ సమాచారంతో ఐసీజీ బృందాలు సముద్రం, గగనతలం నుంచి అనుమానిత నౌకపై నిఘా పెట్టాయి. దాని కదలికలను నిరంతరం పర్యవేక్షించి సమన్వయంతో వెంబడించాయి. చివరకు అంతర్జాతీయ సముద్ర జలాల్లో అనుమానాస్పదంగా ప్రయాణిస్తున్న ఇరాన్‌కు చెందిన ధౌ పడవను అడ్డుకుని తనిఖీ చేశాయి.అదుపులోకి తీసుకున్న పడవ, సిబ్బంది, స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాలను సాయుధ భద్రత మధ్య ముంబైకి తరలించారు. నిందితులను వివిధ దర్యాప్తు సంస్థలు సంయుక్తంగా విచారిస్తున్నాయి. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తుతోపాటు చట్టపరమైన చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న 'నషా ముక్త్ భారత్' సాధనలో ఈ ఆపరేషన్ కీలక విజయమని పేర్కొన్నారు. భారత సముద్ర జలాల్లో మాదకద్రవ్యాల అక్రమ రవాణాతోపాటు ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలను అడ్డుకోవడంలో ఏమాత్రం సహించబోమనే ఐసీజీ నిబద్ధతను ఈ చర్య చాటిచెప్పిందని అధికారులు వెల్లడించారు.

### దొంగతనం నెపంతో దాడి..
## వ్యక్తి మృతి

మొదటిపేజీ తరువాయి



వెల్దుర్తి: వెల్దుర్తి మండలం మన్నెవారి జలాల్‌పూర్ గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి దొంగతనం చేశాడనే నెపంతో ఓ వ్యక్తిపై గ్రామస్థులు కర్రలతో దాడి చేసిన ఘటనలో బాధితుడు మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. మంగళవారం ఉదయం గ్రామంలో గణేశ్ నిమజ్జనోత్సవం జరిగింది. ఈ సందర్భంగా గుండేని ప్రవీణ్ అనే వ్యక్తికి చెందిన చరవాణి చోరీకి గురయింది. దీన్నీ బ్యాగరి రామానుజం(40) దొంగలించాడని బాధితుడు ఆరోపించాడు. అర్ధరాత్రి గ్రామంలో గ్రామంలో కనిపించగా.. అతడిపై ప్రవీణ్ కుటుంబ సభ్యులు, ఇతరులు కలిసి దాడి చేశారు. ఈ ఘటనలో రామానుజంకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేయగా ప్రవీణ్ కుటుంబ సభ్యులు అడ్డుకున్నారు. దీంతో రామానుజం మృతి చెందాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని తూప్రాన్ ప్రభుత్వ మార్చురీకి తరలించారు. ఘటనకు సంబంధించి 8 మంది నిందితులు వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయారు. గ్రామంలో ఉద్రిక్తత ఏర్పడకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

గురువారం అక్టోబర్ 01,2026

www.trinetnews.com

## రాజకీయాలకు అతీతంగా ముమ్మరంగా ఓటర్ల నమోదు ప్రక్రియ ఎం.ఎల్.ఏ పద్మారావు గౌడ్

**సెప్టెంబర్ 30 (ట్రైనెట్ న్యూస్):**
సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో అర్హులైన పట్ట భద్రుల పేర్లను జాబితాలో నమోదు చేయించాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతల సమావేశం బుధవారం సీతాఫలమండీ లోని ఎం ఎల్ ఏ క్యాంపు కార్యాలయంలో జరిగింది.
ఈ సమావేశంలో పద్మారావు గౌడ్ మాట్లాడుతూ 2021 సంవత్సరంలో మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ పట్ట భద్రుల నియోజకవర్గంలో 5,31,268 మంది ఓటర్లు నమోదయ్యారని, సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 17 పోలింగ్ కేంద్రాల 10, 685 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు.





2023 సంవత్సరం నాటికి డిగ్రీ లేదా డిప్లొమా పూర్తి చేసిన వారిని కొత్తగా ఓటర్లు గా నమోదు చేయించాలి. ఈ ఓటర్ల నమోదు ప్రక్రియ ప్రారంభం అయ్యింది. నవంబరు 6 వరకు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని పద్మారావు గౌడ్ తెలిపారు. ఓటర్ల నమోదు ప్రక్రియలో సికింద్రాబాద్ నియవజవర్గ బీ. ఆర్. ఎస్. నాయకులు, మాజీ కార్పొరేటర్లు, యూత్, మహిళా, విద్యార్ధి, కార్మిక విభాగాలు, ఉద్యమకారులు, పోలింగ్ బూత్ కమిటీలు, బస్తీ కమిటీలు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ల వారు చురుకుగా వ్యవహరించాలని సూచించారు.ఫారం 18 ద్వారా ఆన్లైన్ లో ఓటర్ల ను నమోదు చేయించవచ్చునని కోరారు. బీ. ఆర్. ఎస్. యువ నేత కిశోర్ కుమార్ గౌడ్, తాజా మాజీ కార్పొరేటర్లు సామాల హేమ, కంది శైలజ, రాసురి సునీత, లింగాని ప్రసన్న లక్ష్మీ శ్రీనివాస్, సమన్వయకర్తలు రాజేందర్, రాజా సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## బకులూరు గ్రామంలో ఉన్న రంగురాళ్ల క్వారీని తక్షణమే రద్దు చేయాలి.

- రంగురాళ్ల కుంభకోణంపై సిబిఐ విచారణ జరపాలి.
- హైకోర్టు ఆదేశాల మేరకు పోలవరం ప్రాజెక్టు ఆపాలి.
- పెసా గ్రామసభ తీర్మానాలు తక్షణమే ఆమోదించి అమలు చేయాలి.
- కాకినాడ జిల్లాలోల గల ఆదివాసీలకు 5 వ షెడ్యూల్ ఫలాలు అందించాలి.
- నిజమైన కొండదొర తెగకు చెందిన ఆదివాసీలకు ఎస్టీ సర్టిఫికెట్లు మంజూరు చేయాలి.
- ఏపీ ఆదివాసీ జేఏసీ,ఆదివాసీ మహాసభ డిమాండ్.





**సెప్టెంబర్ 30 (ట్రైనెట్ న్యూస్):**
ఈరోజు తూర్పుగోదావరి జిల్లా,రాజమహేంద్రవరంలోని ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ...అల్లూరి సీతారామరాజు జిల్లా,కొయ్యూరు మండలం,బకులూరు గ్రామంలో ఉన్న రంగురాళ్ల క్వారీని తక్షణమే నిలుపుదల చేయాలని,రంగురాళ్ల కుంభకోణంపై సిబిఐ ఎంక్వైరీ నిర్వహించాలని,పోలవరం జాతీయ ప్రాజెక్టులో నిర్వాసితులందరికీ కొత్త భూసేకరణ చట్టం ప్రకారం ఆర్ అండ్ ఆర్,భూములు,ఇండ్ల నష్టపరిహారం పూర్తిగా చెల్లించే వరకు మరియు శాస్త్రీయ సమగ్ర పునరావాసం కల్పించే అంతవరకు 276 ఆదివాసీల గ్రామాల నిర్వాసితులను తొలగించరాదని,ఆర్ అండ్ ఆర్ పూర్తయ్యేంతవరకు ప్రాజెక్టు నిర్మాణాలలో నీటిని నిలవ చేసే విధంగా నిర్మాణాలు చేపట్టరాదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 2007 సంవత్సరంలో ఆదేశాలు జారీ చేసింది.కొత్త భూసేకరణ చట్టంలో 6 నెలలు ముందుగా నిర్వాసితులను తరలించిన తర్వాతే నీటి నిర్మాణ ప్రాజెక్టులు చేపట్టాలని పేర్కొన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కోర్టు తీర్పులను ధిక్కరించాయన్నారు.కాకినాడ జిల్లాలో గల రంపచోడవరం ఐటీడీఏ సబ్ ప్లాన్ సుమారు 43 ఆదివాసీ గ్రామాలకు 5వ షెడ్యూల్డ్ ఫలాలు అందించాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశించింది.హైకోర్టు ఆదేశాలను పాటించి భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ఆదివాసీలు జీవించే హక్కును కాపాడాలని,ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారం ప్రభుత్వం కేటాయించిన నిధులన్నీ ఆదివాసీల అభివృద్ధి సంక్షేమం కోసం మాత్రమే వినియోగించాలని నిజమైన కొండ దొరలకు ఎస్టీ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని,పోలవరం నిర్వాసితులకు ప్రత్యేక గ్రామపంచాయతీలు ఏర్పాటు చేయాలని,పెసా గ్రామసభ తీర్మానాలు తక్షణమే ఆమోదించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ మహాసభ లీగల్ అడ్వైజర్ ఐనపురపు సూర్యనారాయణ, ఆదోస మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి మడకం బంగారు బాబు,ఆదివాసి మహాసభ జిల్లా అధ్యక్షులు జి.నాగేశ్వరరావు,ఏపీ ఆదివాసీ జేఏసీ జిల్లా కార్యదర్శి గంపా నాగరాజు,ఏపీ ఆదివాసీ జేఏసీ మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు,కారం రామన్న దొర,మూలెం బుచ్చిరాజు దొర,ఈక రాంబాబు దొర,పూనెం విష్ణు,కోనపర్తి అర్జున్,రమేష్,గంగాభవాని,చిన్నబ్బాయి,చిన్న బాబు,దేవుడు,నాగరాజు,పద్మ,ఊహ,బుజ్జియ్య,వెంకటరత్నం,సతీష్,పి.చిట్టి బాబు,పాండవులు మొదలైన వారు పాల్గొన్నారు

## కాసాల 12వ వార్డులో పన్ను వసూళ్లపై గ్రామపంచాయతీ నిర్లక్ష్యం

- ట్రేడ్ లైసెన్సులు, పంచాయతీ పన్నులు లేకుండానే కమర్షియల్ షాపులు, హోటళ్ల
- కాసాల పంచాయతీ ఆదాయానికి భారీ గండి?
- గ్రామపంచాయతీ అనుమతి లేకుండానే వ్యాపారాల దందా!
- కాసాలలో పన్ను వసూళ్లకు పట్టింపు లేదా సర్పంచ్
- లైసెన్సులు లేకుండానే అధికారుల అండదండలతోనే పైసా వసూల్

**సెప్టెంబర్ 30 (ట్రైనెట్ న్యూస్):**
హత్నూర మండలం మండలంలోని కాసాల గ్రామపంచాయతీ పరిధిలోని 12వ వార్డులో పెద్ద సంఖ్యలో కమర్షియల్ షాపులు, హోటళ్లు, ఇతర వ్యాపార సంస్థలు కొనసాగుతున్నప్పటికీ, వాటిలో కొన్ని గ్రామపంచాయతీకి చెల్లించాల్సిన పన్నులు చెల్లించకుండా, ట్రేడ్ లైసెన్సులు అవసరమైన అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.
వ్యాపార సంస్థల నుంచి నిబంధనల ప్రకారం పన్నులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వసూలు కాకపోవడంతో గ్రామపంచాయతీ ఆదాయానికి గండిపడుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీకి రావాల్సిన ఆదాయం సక్రమంగా వసూలైతే గ్రామంలోని పారిశుద్ధ్యం, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు తదితర అభివృద్ధి కార్యక్రమాలకు మరిన్ని నిధులు వినియోగించే అవకాశం ఉంటుందని వారు పేర్కొంటున్నారు.








ఈ నేపథ్యంలో కాసాల గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని కమర్షియల్ షాపులు, హోటళ్లు, ఇతర వ్యాపార సంస్థలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఆయా సంస్థలకు పంచాయతీ పన్నులు చెల్లిస్తున్నారా? ట్రేడ్ లైసెన్సులు ఉన్నాయా? అవసరమైన అనుమతులు పొందారా? అనే అంశాలపై సమగ్రంగా తనిఖీలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.
ఈ అంశంపై గ్రామపంచాయతీ పాలకవర్గం స్పందిస్తూ, పంచాయతీ పరిధిలోని వ్యాపార సంస్థలను పరిశీలించి, నిబంధనల ప్రకారం పన్నులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వసూలు చేయడంతో పాటు అవసరమైన అనుమతులు ఉన్నాయా లేదా తనిఖీ చేయాలని పంచాయతీ కార్యదర్శిని కోరినట్లు తెలిసింది.
పంచాయతీ ఆదాయానికి నష్టం కలగకుండా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుని, అర్హత ఉన్న ప్రతి వ్యాపార సంస్థ నుంచి పన్నులు, లైసెన్స్ ఫీజులు వసూలు చేయాలని స్థానికులు కోరుతున్నారు. లైసెన్స్ లేనివారు నిబంధన ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అని అన్నారు

## విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే శంకర్ ప్రత్యేక ప్రాధాన్యత..

- విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం: మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం

**సెప్టెంబర్ 30 (ట్రైనెట్ న్యూస్):**
విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ పేదల బడి నిర్మాణ పనులు వేగం పుంజుకున్నాయని మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం అన్నారు. వారం రోజుల క్రితం భూమిపూజ నిర్వహించగా బుధవారం పాఠశాల భవనానికి సంబంధించిన పిల్లర్ల నిర్మాణ పనులతో పాటు బోర్‌వెల్ పనులను ఒకేరోజు ప్రారంభించడం సంతోషకరమని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే శంకర్ గత మూడేళ్లుగా విద్యారంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు పాఠశాలలు కళాశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని పేర్కొన్నారు.
రూ.15 నుంచి రూ.17 కోట్లతో జూనియర్ కళాశాల భవనం
జూనియర్ కళాశాల అభివృద్ధి విషయంలో తొలుత చిన్నచిన్న పనులతో సరిపెట్టుకోవచ్చని భావించినప్పటికీ స్థలాన్ని పరిశీలించిన అనంతరం భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని భారీ స్థాయిలో నూతన భవనాన్ని నిర్మించినట్లు బస్వం తెలిపారు.
మొదట లక్ష. రెండు లక్షల రూపాయలతో పనులు చేపట్టాలని భావించగా పరిస్థితులను సమగ్రంగా పరిశీలించిన అనంతరం సుమారు రూ.15 కోట్ల నుంచి రూ.17 కోట్ల వ్యయంతో నూతన జూనియర్ కళాశాల భవనం నిర్మించారని వివరించారు. విద్యార్థులకు మెరుగైన వాతావరణంలో విద్యను అందించాలనే సంకల్పానికి ఇది నిదర్శనమన్నారు.



120 ఏళ్ల నాటి హైస్కూల్‌కు ఆధునిక రూపం
సుమారు 120 ఏళ్ల చరిత్ర కలిగిన పాత హైస్కూల్ భవనం శిథిలావస్థకు చేరుకోవడాన్ని గుర్తించి దాని అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దాతల సహకారంతో సుమారు రూ.1.40 కోట్లతో అదనపు గదుల నిర్మాణం. ఆధునికీకరణ పనులు చేపట్టి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించినట్లు చెప్పారు.
36 మంది పిల్లలకు బడి.. టెంట్‌తోనే విద్యకు శ్రీకారం
కొన్ని నెలల క్రితం చదువుకోవడానికి పాఠశాల సౌకర్యం లేని 36 మంది పిల్లలను గుర్తించినట్లు బస్వం తెలిపారు. పిల్లల భవిష్యత్తు దృష్ట్యా వారిని విద్యకు దూరం చేయకూడదనే ఉద్దేశంతో తాత్కాలికంగా టెంట్ ఏర్పాటు చేసి ఆ పిల్లలను ఆర్టీసీ కాలనీ పాఠశాలలో చేర్పించినట్లు చెప్పారు.
పిల్లలకు బడి ఉండాలి.. విద్య అందాలి.. అనే లక్ష్యంతో తాత్కాలిక ఏర్పాట్లతో ప్రారంభించిన ఈ కార్యక్రమం ఇప్పుడు శాశ్వత భవన నిర్మాణ దిశగా ముందుకు సాగడం ఆనందంగా ఉందన్నారు.
స్థల సేకరణలో గ్రామస్థులు పంచాయతీ ప్రతినిధుల సహకారం
మున్సిపల్ పరిధిలో పాఠశాల నిర్మాణానికి అనువైన స్థలం అందుబాటులో లేకపోవడంతో సమస్య ఏర్పడిందని తెలిపారు.



అయితే చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పంచాయతీ ప్రతినిధులు సహకరించి స్థలాన్ని గుర్తించి తీర్మానం చేయడంతో నూతన పాఠశాల భవన నిర్మాణానికి మార్గం సుగమమైందన్నారు.
ప్రజల సహకారం ప్రజాప్రతినిధుల చొరవతోనే ఈ మంచి కార్యక్రమం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.
ముందుగా బడిలో చదువుకోవాలి.. విద్యను నేర్చుకోవాలి.. అప్పుడే మంచి ఆలోచనలు వస్తాయి.. ఆ తర్వాతే గుడికి వెళ్లే సంస్కారం ఆలోచన పెరుగుతుంది అని అగ్గనూరు బస్వం అన్నారు.
అందుకే గుడి కంటే ముందే బడి అనే ఆలోచనతో విద్యకు ప్రాధాన్యత ఇస్తున్న ఎమ్మెల్యే శంకరయ్య సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.
పిల్లల భవిష్యత్తు కోసం చేపడుతున్న పాఠశాల నిర్మాణ కార్యక్రమానికి ప్రజలు. దాతలు ప్రజాప్రతినిధులు తమవంతు సహకారం అందించాలని కోరారు. నేటి పిల్లలకు నాణ్యమైన విద్య. మెరుగైన మౌలిక వసతులు అందిస్తేనే రేపటి సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు.

## ఉమాకు కాంగ్రెస్ ఎస్సీ సెల్‌లో కీలక పదవి

### జిల్లా స్పోక్స్‌పర్సన్‌గా నియమించిన గద్దల రమేష్



**సెప్టెంబర్ 30 (ట్రైనెట్ న్యూస్):**
కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ స్పోక్స్‌పర్సన్‌గా విద్యావేత్త నకిరేకంటి ఉమా నియమితులయ్యారు. టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు బుధవారం పాల్వంచలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గద్దల రమేష్ ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గద్దల రమేష్ మాట్లాడుతూ.. పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువ నాయకత్వం కీలక భూమిక పోషిస్తుందని అన్నారు. పార్టీ పట్ల నకిరేకంటి ఉమా చూపుతున్న అంకితభావం, చురుకైన సేవలను గుర్తించి జిల్లా స్పోక్స్‌పర్సన్‌గా బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. జిల్లాలో ఎస్సీ వర్గాల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు పార్టీ బలోపేతానికి ఉమా కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. బాధ్యతలు స్వీకరించిన నకిరేకంటి ఉమా మాట్లాడుతూ.. తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గద్దల రమేష్‌తో పాటు పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ఎస్సీ వర్గాల సమస్యల పరిష్కారం, సామాజిక అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా జనరల్ సెక్రటరీ ధార చిరంజీవి, పాల్వంచ టౌన్ అధ్యక్షుడు గోలి సదాశివ, బిల్లా సుజిత్, బొల్లెపోగు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్‌లో ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజ

- ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- విద్యాభివృద్ధికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే వీరపల్లి శంకర్

**సెప్టెంబర్ 30 (ట్రైనెట్ న్యూస్):**
షాద్ నగర్: షాద్‌నగర్‌లోని డబుల్ బెడ్‌రూమ్ పరిధిలోని సిండికేట్ కాలనీలో ప్రభుత్వ పాఠశాల నూతన భవన నిర్మాణ భోత్సవానికి పూజ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ శాసనసభ్యులు (ఎమ్మెల్యే) వీరపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై పూజ కార్యక్రమం నిర్వహించారు
ఈ సందర్భంగా విద్యాశాఖ మండల విద్యాధికారి (ఎంఈఓ) మనోహర్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ..
ఎంఈఓ మనోహర్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు
విద్య ప్రాధాన్యత. రాతియుగం కాలం నుండి ఇప్పటివరకు




సమాజంలో జరిగిన సమగ్ర అభివృద్ధి అంతా విద్య ద్వారానే సాధ్యమైందని. మనం సముద్రాల లోతులను కొలవాలన్నా లేదా ఇతర గ్రహాలపై నివాసాలు ఏర్పాటు చేసుకోవాలన్నా దానికి మూలం చదువే అని పేర్కొన్నారు.
పేదలకు నాణ్యమైన విద్య
విద్య అనేది సమాజంలోని చివరి వ్యక్తికి. పేదవారి గుడిసెల



వరకు చేరడం అత్యంత గొప్ప విషయమని ఆయన అన్నారు.
?విజన్ ఉన్న ప్రజాప్రతినిధులు అధికారులు వ్యవస్థలో ఉన్నప్పుడే విద్యారంగం అట్టడుగు స్థాయి వరకు విస్తరిస్తుందని. నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యావ్యవస్థ బలోపేతానికి పాఠశాలల వసతుల మెరుగుదలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.
?ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు. స్థానిక ప్రజాప్రతినిధులు. నాయకులు మరియు కాలనీవాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# గ్రీన్ ఎనర్జీ కారిడార్ మూడో దశకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం

- రాష్ట్రాల అంతర్గత విద్యుత్ ప్రసార వ్యవస్థల బలోపేతం
- 135 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ తరలింపునకు మార్గం
- 50 గిగావాట్ అవర్ బ్యాటరీ నిల్వ వ్యవస్థల ఏర్పాటు
- పథకం మొత్తం వ్యయం రూ.1,86,405 కోట్లు

**ఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 30:**
దేశంలో పునరుత్పాదక ఇంధన రంగాన్ని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో రూపొందించిన 'గ్రీన్ ఎనర్జీ కారిడార్--మూడో దశ' (జీఈసీ--×××) పథకానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు.
ఈ పథకం ద్వారా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని అంతర్గత విద్యుత్ ప్రసార వ్యవస్థలను బలోపేతం చేయనున్నారు. తద్వారా దేశవ్యాప్తంగా 135 గిగావాట్ల వరకు పునరుత్పాదక విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానించి, సమర్థంగా తరలించేందుకు అవకాశం ఏర్పడుతుంది.
పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిలో ఏర్పడే హెచ్చుతగ్గులు, విద్యుత్ ప్రసార రద్దీ, గరిష్ఠ డిమాండ్ సమయాల్లో విద్యుత్ కోతలు, సౌర విద్యుత్ ఉత్పత్తి లేని వేళల్లో తలెత్తే డిమాండ్‌ను అధిగమించేందుకు 50 గిగావాట్ అవర్ సామర్థ్యంతో బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ (బీఈఎస్ఎస్)ను ఏర్పాటు చేయనున్నారు. వీటిని పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తిదారుల కేంద్రాల్లో లేదా గ్రిడ్ నిర్వహణకు కీలకమైన ఇతర ప్రాంతాల్లో నెలకొల్పుతారు.
2032--33 ఆర్థిక సంవత్సరం నాటికి ఈ పథకాన్ని పూర్తిచేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. పథకం మొత్తం అంచనా వ్యయం రూ.1,86,405 కోట్లు. ఇందులో గ్రీన్ ఎనర్జీ కారిడార్--××× కింద రాష్ట్రాల అంతర్గత విద్యుత్ ప్రసార వ్యవస్థల అభివృద్ధికి రూ.1,36,378 కోట్లు, 50 గిగావాట్ అవర్ బ్యాటరీ విద్యుత్ నిల్వ వ్యవస్థల ఏర్పాటుకు రూ.50 వేల కోట్లు కేటాయించనున్నారు.
ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం రూ.54,082 కోట్ల ఆర్థిక సహాయం అందించనుంది. దీనివల్ల రాష్ట్రాల అంతర్గత విద్యుత్ ప్రసార చార్జీల భారం తగ్గడంతోపాటు విద్యుత్ ధరలను నియంత్రణలో ఉంచేందుకు అవకాశం కలుగుతుంది. అంతిమంగా దేశ ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.
రాష్ట్రాల అంతర్గత విద్యుత్ ప్రసార వ్యవస్థల విభాగంలో చేపట్టే కొత్త ప్రాజెక్టులను టారిఫ్ ఆధారిత పోటీ బిడ్డింగ్ (టీబీసీబీ) విధానంలో అమలు చేస్తారు. ప్రస్తుతం ఉన్న వ్యవస్థల ఆధునికీకరణ, నెట్‌వర్క్ బలోపేతం పనులను 'కాస్ట్ ప్లస్ బేసిస్' విధానంలో నిర్వహిస్తారు. రాష్ట్ర విద్యుత్ ప్రసార సంస్థలు ఈ పథకానికి ప్రధాన అమలు సంస్థలుగా వ్యవహరిస్తాయి. విద్యుత్ ప్రసార సేవా సంస్థలు 'నిర్మించు--యాజమాన్యం వహించు--నిర్వహించు--సంరక్షించు' నమూనాలో ప్రాజెక్టులను చేపడతాయి.
2035 నాటికి దేశంలో శిలాజేతర ఇంధన వనరుల ఆధారిత విద్యుత్ స్థాపిత సామర్థ్యాన్ని 900 గిగావాట్లకు పెంచాలన్న లక్ష్య సాధనకు ఈ పథకం దోహదపడనుంది. కర్బన ఉద్గారాలను తగ్గించడం ద్వారా పర్యావరణహిత అభివృద్ధికి, దేశ దీర్ఘకాలిక ఇంధన భద్రతకు తోడ్పడనుంది.
విద్యుత్, తయారీ, నిర్మాణ రంగాల్లో పెద్దఎత్తున ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు ఏర్పడతాయి. బ్యాటరీ విద్యుత్ నిల్వ వ్యవస్థల తయారీ, ఏర్పాటుతో దేశీయ ఇంధన నిల్వ పరిశ్రమలోనూ ఉపాధి పెరుగుతుంది. పథకంలో భాగస్వాములయ్యే రాష్ట్రాల్లో నిర్వహణ, మరమ్మతులు, గ్రిడ్ మేనేజ్‌మెంట్ విభాగాల్లో దీర్ఘకాలిక నైపుణ్య ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

# సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా ఉద్యోగులు పనిచేయాలి

**సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 30:**





పేదలకు సంక్షేమ పథకాలు అందాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు(బుధవారం) జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి.. కలెక్టరేట్ భవన సముదాయాన్ని ప్రారంభించారు. ఆపై కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఉద్యోగులే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతినిధులని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లేది అధికారులే అని చెప్పుకొచ్చారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తున్నామని, మిగతా సమస్యలను కూడా పరిష్కరిస్తామని వెల్లడించారు.
ప్రభుత్వానికి మంచిపేరు వచ్చినా.. చెడ్డపేరు వచ్చినా అది ప్రభుత్వ ఉద్యోగుల వల్లే అని సీఎం అన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం రూ.944 కోట్లతో పనులను ప్రారంభించుకున్నామని తెలిపారు. సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా ఉద్యోగులు పనిచేయాలని సూచించారు. అందరి సహకారంతోనే ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. సహాయం కోసం వచ్చినవారిలో కుటుంబసభ్యులను చూడాలన్నారు. సమస్యలతో వచ్చిన పేదలకు వెంటనే పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలను ముందు కార్యక్రమాలను ఎన్నికల సమయంలోనే రాజకీయం చేయాలన్నారు. ఎన్నికలు లేని సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిపుచ్చుకునే ధోరణితో ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# కేటీఆర్, సంతోష్ రావు ఇసుక దందాలు

**పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిరిసిల్ల "ఉరిసిల్ల" గా మారింది**
**సీఎం రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 30:**
పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నేతన్నల గడ్డ సిరిసిల్ల అభివృద్ధి చెందకపోగా, అది కాస్తా 'ఉరిసిల్ల'గా మారిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సిరిసిల్లలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కేసీఆర్ కుటుంబ పాలనపై, సిరిసిల్లలో జరిగిన అవినీతిపై నిప్పులు చెరిగారు. దైవం, ధైర్యం కలిసి వెలిసిన పవిత్ర ప్రాంతం సిరిసిల్ల అని, చేనేత కార్మికులు తమ అద్భుతమైన వృత్తి నైపుణ్యంతో 'అగ్గిపెట్టె చీర'ను సృష్టించి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చారని సీఎం కొనియాడారు. అలాంటి సిరిసిల్లను గత పాలకులు తమ స్వార్థ రాజకీయాల కోసం సమస్యల నిలయంగా మార్చేశారని విమర్శించారు. కార్మికుల కన్నీళ్లు, మగ్గాల చప్పుళ్లు నిలిచిపోయి, సంఘాల ఆందోళనలతో సిరిసిల్ల అంధకారంలోకి నెట్టబడిందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఉద్యమ సమయంలో క్రియాశీలకంగా పనిచేసిన కేకే మహేందర్ రెడ్డికి మొండిచెయ్యి చూపి, అమెరికా నుంచి కేసీఆర్ తన కొడుకును ఇక్కడ బరిలోకి దింపారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమాన్ని అడ్డుపెట్టుకుని కల్వకుంట్ల కుటుంబం వేల కోట్ల ఆస్తులను వెనకేసుకుందని ఆరోపించారు. అధికారంలో ఉన్న పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం గల్ఫ్ వలసలను ఎందుకు నివారించలేకపోయిందని సీఎం రేవంత్ నిలదీశారు. ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి అక్కడ కార్మికులు మృతి చెందితే, కనీసం వారి మృతదేహాలను స్వస్థలాలకు తీసుకొచ్చేందుకు కూడా ఆనాడు ప్రభుత్వం సహకరించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్న ఒక్కరోజు కూడా గల్ఫ్ బాధితుల గురించి కేసీఆర్ కుటుంబం పట్టించుకున్న పాపాన పోలేదని దుయ్యబట్టారు. గతంలో కేసీఆర్ను ఎంపీగా గెలిపించినా పాలమూరు జిల్లాలో కూడా ఎలాంటి మార్పు రాలేదని గుర్తుచేశారు. అమెరికాలో ఎన్ని చిప్పలు కడిగితే లక్ష కోట్లు వస్తాయని కేసీఆర్ను సీఎం రేవంత్ ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబానికి ఏ వ్యాపారం చేస్తే రూ. లక్ష కోట్లు వచ్చాయో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ రూ. లక్ష కోట్లు కొల్లగొట్టారని ఆరోపించారు. ఆయన సడ్డకుడి కొడుకు సంతోష్ రావు మానేరు వాగులో ఇసుకను విచక్షణారహితంగా తోడేసి దోచుకున్నారని మండిపడ్డారు. కేటీఆర్తో కలిసి వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకున్నారని, వారి అవినీతిని ప్రశ్నించిన దళితులను లారీలతో తొక్కి చంపించింది నిజం కాదా అని తీవ్ర స్థాయిలో నిలదీశారు.

## అంతర్జాల వేదిక గా విఖ్యాత గాయకుడు బాల సుబ్రహ్మణ్యం వర్ధంతి

**న్యూయార్క్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 30:**




అమెరికా లోని న్యూ యార్క్ నగరం లో విఖ్యాత గాయకుడు పద్మ విభూషణ్ పురస్కార గ్రహీత ఎస్ పి బాలసుబ్రహ్మణ్యం అభిమానులు స్థాపించిన ఎస్ పి బి మ్యూజిక్ అకాడమీ నిర్వహణలో అంతర్జాల వేదిక గా బాల సుబ్రహ్మణ్యం అరవ వర్ధంతి నిర్వహించారు ప్రముఖ నటుడు రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ బాలు తెలుగు భాష తో పాటు తమిళ హిందీ కన్నడ మలయాళం తదితర భాషలో గానం చేసి ఆయా ప్రాంతాల వారు తమవాడే అనేంతగా పాటను తన గాన మాధుర్యం తో ఆవిష్కరించారు అని చెప్పారు ఆయనకు మృత్యువు తొందరలో వచ్చిందని ఇంకా కొంత కాలం ఉంటే తెలుగు భాషకు ఆయన పాట మాట ద్వారా ఎంతో మేలు జరిగేది అని పేర్కున్నారు వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు మాట్లాడుతూ ఘంటసాల తరువాత బాలు ఆయన స్థానం భర్తీ చేశారు అని బాలు తరువాత అంతటి గాయకుడు ఇంకా రాలేదు అని చెప్పారు ప్రముఖ గాయకులు రామా చారి నేమాని పార్థసారధి సందీప్ వినోద్ ధీరజ్ లు బాలు తో తమకు వున్న అనుబంధం గుర్తు చేసుకుని ఆయన పాటలను మధురం గా ఆలపించారు గీత రచయిత రస రాజు పాల్గొన్న కార్యక్రమానికి అకాడమీ అధ్యక్షుడు శ్రీనివాస్ గూడూరు సంస్థ కార్యక్రమాలు తెలిపారు చైర్మన్ హారి ఇప్పనపల్లి స్వాగతం పలికగా బుర్ర రాజేశ్వరి సుజాత లావణ్య , శ్రీనివాస్ రెడ్డి రాము గేదెల చంద్ర రవి అయ్యగారి కుమారి రాణీ తదితరులు కార్యక్రమ నిర్వహణ చేశారు. వివిధ దేశాలకు చెందిన తెలుగు ప్రతినిధులు తమ సందేశాలు తెలిపారు

## ప్రత్యేక ప్రచారం--6 సన్నద్ధతపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సమీక్ష

**పరిశుభ్రతకు సంస్థాగత రూపం.. పెండింగ్ సమస్యల పరిష్కారంపై దృష్టి**
**'వ్యర్థాల నుంచి సంపద', ఈ--వ్యర్థాల నిర్వహణకు ప్రాధాన్యం**
**బొగ్గు ప్రభుత్వ రంగ సంస్థల్లో 1,500కు పైగా ప్రదేశాల గుర్తింపు**
**సమీక్షకు దాదాపు 60 వేల ఫైళ్లు**

**ఢిల్లీ, సెప్టెంబర్ 30 (ట్రైనెట్ న్యూస్ న్యూస్):**



ప్రత్యేక ప్రచారం--6 అమలుకు సంబంధించి కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్) చేపట్టిన సన్నాహాలు, సాధించిన పురోగతిని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి సమీక్షించారు.బొగ్గు శాఖ కార్యదర్శి, సీఐఎల్ ఛైర్మన్, అనుబంధ సంస్థల సీఎండీలు, ఇతర సీనియర్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ప్రచార కార్యక్రమాలపై మంత్రి సమగ్రంగా చర్చించారు. పరిశుభ్రతను సంస్థాగత సంస్కృతిగా మార్చడంతోపాటు పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా 'వ్యర్థాల నుంచి సంపద' సృష్టించడం, ఈ--వ్యర్థాల సమర్థ నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. ప్రత్యేక ప్రచారం--6లో భాగంగా బొగ్గు రంగ ప్రభుత్వ సంస్థల పరిధిలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టేందుకు 1,500కు పైగా ప్రదేశాలను గుర్తించారు. అలాగే దాదాపు 60 వేల ఫైళ్లను సమీక్షించాలని లక్ష్యంగా నిర్ణయించారు.

## మత్తును కలిగించే సిరప్ ల పట్టివేత..

**హైదరాబాద్ సెప్టెంబర్ 30**



అమ్మడమే నేరం. ఆపై ఎక్కువ ధరకు అమ్మకాలు. డ్రగ్స్ ఎడిక్ట్ వ్యక్తులకు మత్తు కోసం మత్తును కలిగించే సిరప్ లను డాక్టర్ పిక్స్రిప్షన్ లేకుండా వినియోగదారులకు రూ.200 బదులు రూ.500 తీసుకుంటూ అమ్మకాలు జరుపుతూ సొమ్ము చేసుకుంటున్న మెడికల్ యజమాని మెడికల్ హాల్ యజమానిపై ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ టీం ఎ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై మంజు సిబ్బంది కలిసి దాడి చేసి 50 మత్తు కలిగించే 50 బాటిల్లను పట్టుకున్నారు. తార్నాక నాగార్జున కాలనీలో ఏబీ జెనరిక్ అనే మందుల దుకాణంలో ఈ మత్తు మందు కలిగించే సిరప్ లను అమ్మకాలు జరుపుతున్నారు. ఈ కేసులో కాజా బషీర్ ఉద్దీన్ ఖాన్ అనే వ్యక్తి మత్తు కలిగించే సిరుకులను డాక్టర్ ప్రేక్షిప్సన్ లేకుండా అమ్మకాలు జరుపుతున్నట్లు అతనిపై కేసు నమోదు చేశారు. మరో అడుగు ముందుకు వేసిన నిందితుడు అవసరం ఉన్న డ్రగ్ ఎడిక్ట్ వ్యక్తులకు రాపిడో లాంటి సౌకర్యాలను కూడా కల్పిస్తూ రూ 200 సిరప్ కు మరింతగా డిమాండ్ ఎక్కువ తీసుకుంటూ సొమ్ము చేసుకుంటున్నాడని సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. నిందితుడిని నుంచి 50 మత్తుమందు కలిగించే సిరప్ లను సికింద్రాబాద్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సిఐ తెలిపారు.

## 1.15 కేజీల గంజాయి పట్టివేత కేజీల..

**హైదరాబాద్ సెప్టెంబర్ 30**



దూల్పేట్ జుమ్మీరాజ్ బజారులో మనోజ్ సింగ్ అనే వ్యక్తి గంజాయి అమ్మకాలు జరుపుతుండగా దూల్పేట్ ఎక్సైజ్ సిఐలు ప్రవీణ్ కుమార్ విప్లవ రెడ్డితో పాటు ఎస్ఐలు వెంకన్న వెంకటేశ్వర్లు సిబ్బంది కలిసి పట్టుకున్నారు. నిందితుడిని, గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## 2026 అక్టోబర్ 2న గొర్రెలు, మేకలు మరియు పశువుల వధశాలలు, అలాగే మాంసం మరియు గోమాంసం విక్రయశాలలను మూసివేయాలని +ఎవీజ ఆదేశాలు జారీ చేసింది.

**హైదరాబాద్, 30 సెప్టెంబర్**
మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (+ఎవీజ) పరిధిలోని గొర్రెలు, మేకలు మరియు పశువుల వధశాలలు, అలాగే మాంసం మరియు గోమాంసం విక్రయశాలలన్నింటినీ 2026 అక్టోబర్ 2న మూసివేయాలని +ఎవీజ ఆదేశాలు జారీ చేసింది.
జారీ చేసిన నోటీసు ప్రకారం, మహాత్మా గాంధీ జయంతి ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, స్టాండింగ్ కమిటీ తీర్మానం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు.
+ఎవీజ పరిధిలో వధశాలలు మరియు మాంసం, గోమాంసం విక్రయశాలల మూసివేతను అమలు చేయడంలో మున్సిపల్ అధికారులకు సహకరించాలని +ఎవీజ కమిషనర్ శ్రీ ఆర్.వి. కర్ణన్ హైదరాబాద్ పోలీస్ కమిషనర్లను కోరారు.

## బిజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో పీఎం విశ్వకర్మ అవగాహన సదస్సు

**చేనేత కార్మికుల సమస్యల కోసం బిజెపి నేతల పర్యటన**

**కరీంనగర్ సెప్టెంబర్ 30**



భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో బుధవారం రోజున జమ్మికుంట పట్టణంలో శంకర్ నందన గార్డెన్ లో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి విశ్వకర్మ లబ్ధిదారులతో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. అదేవిధంగా, స్థానిక శతరంజి చేనేత (నేతన్నల) కార్మికుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఆ ప్రాంతంలో పర్యటించి వారితో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు . ఆయా కార్యక్రమాలకు బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్, కరీంనగర్ జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి లు హాజరై , దిశా నిర్దేశం చేశారు.

**ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన అవగాహన**
కేంద్ర ప్రభుత్వం సంప్రదాయ కుల వృత్తులవారి అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన 'పీఎం విశ్వకర్మ' పథకం ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం, ఆధునిక శిక్షణ , రాయితీ రుణాల వివరాలను లబ్ధిదారులకు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

**చేనేత కార్మికుల సమస్యల పరిశీలన**
జమ్మికుంటలో ప్రసిద్ధి చెందిన శతరంజి చేనేత కార్మికుల (నేతన్నల) పని ప్రదేశాలను సందర్శించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నేతన్నలు ఎదుర్కొంటున్న ముడి సరుకు కొరత, గిట్టుబాటు ధరల సమస్య మరియు జీవన ప్రమాణాల మెరుగుదలపై సుదీర్ఘంగా చర్చించారు. కార్మికులకు కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన సహకారం అందేలా కృషి చేస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కరీంనగర్ జోనల్ ఇంచార్జ్ కందికట్ల సత్యనారాయణ , రాష్ట్ర కార్యదర్శి ఆడిచర్ల రాజు, బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, మాజీ జిల్లా కొత్త చైర్మన్ కనుమల్ల విజయ- గణపతి, కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్, తూర్పాటి చందన- శంకర్, గుర్రం కావ్య -పరశురాములు, సర్పంచ్ కే విడ కుమార్ స్వామి, ఓబీసీ మోర్చా నాయకులు రాచకొండ కొమురయ్య, టంగుటూరి రాజ్ కుమార్, కదర్ల రతన్ కుమార్, గర్దాస్ సతీష్, సంపెల్లి సంపత్ రావు, ఇంగిలి ప్రభాకర్, నరాల రాజశేఖర్, కైలాసకోటి గణేష్, ఆడవాల శ్రీధర్, పొన్నగంటి రవికుమార్, దయ్యాల ప్రభాకర్, సిరియాల విజయ్, ఆకుల పోచయ్య, కడెం సతీష్, గుర్రం సంతోష్, నాగపురి విక్రం, కడిపికొండ వీరారెడ్డి, పొనగంటి సతీష్ మరియు ప్రధానమంత్రి విశ్వకర్మ లబ్ధిదారులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

**సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ...**
భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్ సూచన మేరకు, ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కరీంనగర్ లోని వీరబ్రహ్మేంద్రస్వామి వృద్ధాశ్రమంలోపండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం , రాష్ట్ర కార్యదర్శి ఓబిసి మోర్చా రాజు అడిచెర్ల పాల్గొని వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్, పుప్పల రఘు, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాచకొండ కొమురయ్య, గర్దాస్ సతీష్, కదర్ల రతన్ కుమార్, రమేష్, రవి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
గురువారం అక్టోబర్ 01,2026
www.trinetnews.com



# విండీస్‌పై టీమ్‌ఇండియా 'రికార్డు' విజయం..

# సిరీసూ కైవసం

మూడు వన్డేల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే భారత్ కైవసం చేసుకుంది. రెండో వన్డేలో వెస్టిండీస్ నిర్దేశించిన 406 పరుగుల లక్ష్య ఛేదనను టీమ్‌ఇండియా 8 వికెట్ల తేడాతో అలవోకగా ఛేదించింది. మరో 39 బంతులు మిగిలి ఉండగానే.. పూర్తి చేసి విజయం సాధించింది. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (223లి: 133 బంతుల్లో 26 ఫోర్లు, 8 సిక్స్‌లు) డబుల్ సెంచరీ.. రోహిత్ శర్మ (101: 75 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్స్‌లు) శతకం చేయడంతో 43.3 ఓవర్లలోనే 406 పరుగులు చేసి విజయం సాధించింది. రుతురాజ్ గైక్వాడ్ (31లి), విరాట్ కోహ్లీ (29) విలువైన పరుగులు చేశారు. జైడెన్ సీల్స్, షమార్ జోసెఫ్ చెరో వికెట్ తీశారు. తొలిసారి భారత్ 400ం స్కోరును ఛేదించింది. ఇంతకుముందు 360 పరుగులను ఆసీస్‌పై ఛేదించి గెలిచింది.

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ నిర్ణీత 50 ఓవర్లలో 405/7 స్కోరు చేసింది. జాన్ క్యాంప్‌బెల్ (101), షై హోప్ (104), అమిర్ జంగో (114) శతకాలు సాధించారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా 2, కుల్‌దీప్ 2, గుర్నూర్ బ్రార్ 2, ప్రసిద్ధ్ ఒక వికెట్ తీశారు.

అంతకుముందు ఏమైందంటే?

వెస్టిండీస్‌తో రెండో వన్డేలో భారత్ విజయానికి చేరువైంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (214లి) తన అత్యుత్తమ వ్యక్తిగత స్కోరును మెరుగుపర్చుకున్నాడు. ఇంతకుముందు కివీస్‌పై 208 పరుగులు చేశాడు. ప్రస్తుతం భారత్ స్కోరు 41 ఓవర్లకు 385/2. టీమ్‌ఇండియా విజయానికి ఇంకా 21 పరుగులు అవసరం.

భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (200లి) డబుల్ సెంచరీ సాధించాడు. కెరీర్‌లో అతడికిది రెండో ద్విశతకం. 117 బంతుల్లో డబుల్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ప్రస్తుతం భారత్ స్కోరు 39 ఓవర్లకు 368/2.

విరాట్ కోహ్లీ (29) పెవిలియన్‌కు చేరాడు. షమార్ జోసెఫ్ (32.1వ ఓవర్) బౌలింగ్‌లో థర్డ్ మ్యాన్ దిశగా సిక్స్ కోసం ప్రయత్నించాడు. కానీ, బౌండరీ లైన్ వద్ద రూథర్‌ఫర్డ్ అద్భుతంగా క్యాచ్‌ను పట్టాడు. దీంతో 320 పరుగుల వద్ద రెండో వికెట్‌ను భారత్ నష్టపోయింది. ప్రస్తుతం టీమ్‌ఇండియా స్కోరు 34 ఓవర్లకు 332/2. క్రీజ్‌లో గిల్ (177లి), రుతురాజ్ గైక్వాడ్ (10లి) ఉన్నారు. భారత్ విజయానికి 96 బంతుల్లో 74 పరుగులు అవసరం.

రోహిత్ శర్మ ఔటైన తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన విరాట్ కోహ్లీ (18లి) కూడా దూకుడు మొదలుపెట్టాడు. అప్పటికే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (171లి) జోరు మీదున్నాడు. జైడెన్ సీల్స్ వేసిన 29వ ఓవర్‌లో మూడు ఫోర్లు, రెండు సిక్స్‌లు సహా 25 పరుగులు వచ్చాయి. ఆ తర్వాత విటెల్ వేసిన ఓవర్‌ను కాస్త ఆచితూచి ఆడారు. భారత్ స్కోరు 30 ఓవర్లకు 305/1. టీమ్‌ఇండియా విజయానికి 120 బంతుల్లో 101 పరుగులు అవసరం.

భారత్ తొలి వికెట్‌ను నష్టపోయింది. రోహిత్ శర్మ (101) ఔటయ్యాడు. సీల్స్ బౌలింగ్‌లో (26.2వ ఓవర్) ఎల్బీగా పెవిలియన్‌కు చేరాడు. డీఆర్ఎస్ తీసుకున్నా.. సమీక్షలో ఔట్‌గా తేలింది. దీంతో 255 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. దీంతో భారత్ అత్యధిక ఓపెనింగ్ పార్టనర్‌షిప్ (258) రికార్డు కాస్తలో చేజారింది. పాతికేళ్ల కిందట సచిన్ – గంగూలీ ఈ రికార్డును నమోదు చేశారు.

రోహిత్ శర్మ ఫామ్ కొనసాగిస్తూ అద్భుతమైన శతకం చేశాడు. గత మ్యాచ్‌లో మంచి ఆరంభం లభించినా.. దానిని భారీ స్కోరుగా మలచలేకపోయాడు. ఈసారి మాత్రం అలాంటి పొరపాటు చేయలేదు. 72 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. కెరీర్‌లో అతడికిది 35వది. మరో ఓపెనర్, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (142లి) ఇప్పటికే శతకం చేసిన సంగతి తెలిసిందే. మరింత దూకుడుగా ఆడేస్తున్నాడు. ప్రస్తుతం భారత్ స్కోరు 26 ఓవర్లకు 254/0. టీమ్‌ఇండియా విజయానికి ఇంకా 144 బంతుల్లో 152 పరుగులు అవసరం.

భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (106లి) సెంచరీ సాధించాడు. కేవలం 62 బంతుల్లోనే ఈ మార్క్‌ను అందుకొన్నాడు. అల్జారీ జోసెఫ్ వేసిన 21వ ఓవర్ తొలి బంతినే బౌండరీ పంపించి శతకం పూర్తి చేశాడు. ప్రస్తుతం భారత్ స్కోరు 21 ఓవర్లకు 199/0. టీమ్‌ఇండియా విజయానికి 29 ఓవర్లలో 207 పరుగులు అవసరం. క్రీజ్‌లో గిల్‌తోపాటు రోహిత్ (84లి) ఉన్నాడు.





భారత స్టార్ రోహిత్ శర్మ వన్డేల్లో 12వేల పరుగుల చేసిన బ్యాటర్ల జాబితాలో చేరాడు. భారత్ తరఫున మూడో ఆటగాడు కావడం గమనార్హం. అతడి కంటే ముందు సచిన్, విరాట్ ఉన్నారు. ప్రస్తుతం భారత్ స్కోరు 16 ఓవర్లకు 152/0. క్రీజ్‌లో రోహిత్ (73లి), గిల్ (73లి) ఉన్నారు.

భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (59లి) కూడా హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. 38 బంతుల్లో పూర్తి చేసుకున్నాడు. కీమో పాల్ (14.2వ ఓవర్) వేసిన బంతిని బలంగా కొట్టి మరీ బౌండరీ పంపించాడు. ఆ తర్వాత సిక్స్ బాదేశాడు. ఈ ఓవర్‌లో 15 పరుగులు వచ్చాయి. ప్రస్తుతం భారత్ స్కోరు 15 ఓవర్లకు 136/0. క్రీజ్‌లో గిల్‌తోపాటు రోహిత్ శర్మ (71లి) ఉన్నాడు. టీమ్‌ఇండియా విజయానికి ఇంకా 210 బంతుల్లో 270 పరుగులు అవసరం.

భారత స్టార్ ఆటగాడు రోహిత్ శర్మ (51లి) హాఫ్ సెంచరీ చేసేశాడు. 32 బంతుల్లో అర్ధశతకం మార్క్‌ను అందుకొన్నాడు. కెరీర్‌లో 63వ హాఫ్ సెంచరీ. ఇప్పటికే నాలుగు సిక్స్‌లు కొట్టిన అతడు.. ఓవరాల్‌గా భారత్ వేదికగా వన్డేల్లో 200 సిక్స్‌లు సాధించిన బ్యాటర్‌గా అవతరించాడు. ప్రస్తుతం భారత్ స్కోరు 10 ఓవర్లకు 92/0. క్రీజ్‌లో రోహిత్‌తోపాటు శుభ్‌మన్ గిల్ (38లి) ఉన్నాడు. భారత్ విజయానికి 240 బంతుల్లో 314 పరుగులు అవసరం.

ఆరంభంలో కాస్త ఆచితూచి ఆడిన రోహిత్ (35లి), శుభ్‌మన్ గిల్ (36లి) దూకుడు పెంచారు. ఆరో ఓవర్‌లో పదకొండు.. ఏడో ఓవర్‌లో 12, ఎనిమిదో ఓవర్‌లో 17 పరుగులు రాబట్టారు. దీంతో భారత స్కోరుబోర్డు పరుగులు పెట్టింది. ప్రస్తుతం భారత్ స్కోరు 8 ఓవర్లకు 73/0. ఈ క్రమంలో గిల్ అద్భుతమైన రికార్డు సాధించాడు. ఒకే దేశంలో 2వేల పరుగులను అతి తక్కువ ఇన్నింగ్స్‌ల్లో (33) సాధించిన ప్లేయర్‌గా ఘనతకెక్కాడు. విండీస్ మాజీ క్రికెటర్ డెస్మాండ్ హేన్స్ (36)ను అధిగమించాడు.

వెస్టిండీస్ నిర్దేశించిన 406 పరుగుల లక్ష్య ఛేదనలో భారత ఓపెనర్లు మంచి ఆరంభం ఇచ్చేందుకు చూస్తున్నారు. మరోవైపు విండీస్ బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేస్తున్నారు. ప్రస్తుతం టీమ్‌ఇండియా స్కోరు 5 ఓవర్లకు 33/0. రోహిత్ శర్మ (18లి), శుభ్‌మన్ గిల్ (14లి) ఉన్నారు. భారత్ విజయానికి 45 ఓవర్లలో 372 పరుగులు అవసరం.

## ఆసియా క్రీడలు 2026..

## రెజ్లింగ్‌లో భారత్‌కు తొలి పతకం



ఆసియా క్రీడలు 2026 ఎడిషన్‌లో రెజ్లింగ్‌లో భారత్‌కు తొలి పతకం వచ్చింది. 87 కేజీల విభాగంలో సునీల్ కుమార్ కాంస్యం గెలిచాడు. ఫిలిప్పీన్స్‌కు చెందిన రాబర్ట్స్ జాన్‌స్టన్‌ను సునీల్ కుమార్ చిత్తు చేశాడు. ఏకపక్షంగా సాగిన పోరులో సునీల్ 9–0 తేడాతో రాబర్ట్స్‌ను ఓడించాడు. 2022 ఆసియా క్రీడల్లోనూ సునీల్ కుమార్ కాంస్యం నెగ్గాడు. దీంతో వరుసగా రెండు పతకాలను తన ఖాతాలో వేసుకున్నట్లయింది. దీంతో గ్రీకో– రోమన్ స్టైల్స్‌లో పతకాలు సాధించిన తొలి భారత రెజ్లర్‌గా సునీల్ కుమార్ ఘనత సాధించాడు. గ్రీకో – రోమన్ స్టైల్‌లో.. నడుం కింది భాగం అస్సలు వినియోగించకూడదు. ప్రత్యర్థిని అడ్డుకోవడానికి కాళ్లు వాడితే ఫౌల్ అయినట్లే.

ప్రస్తుతం ఆసియా క్రీడల్లో (ూంఋఅ +ఋఎవం) భారత్ పతకాల సంఖ్య 60కి చేరుకుంది. ఇందులో 10 స్వర్ణాలు, 21 రజతాలు, 29 కాంస్యాలు ఉన్నాయి. గత ఎడిషన్‌లో టీమ్‌ఇండియా 107 పతకాలను నెగ్గిన సంగతి తెలిసిందే. అయితే, ఇప్పుడు బాక్సింగ్‌లో మరిన్ని పతకాలు ఖాయమయ్యాయి. ఇక క్రికెట్, హాకీలోనూ పతకాలు వచ్చే అవకాశాలు అధికంగానే ఉన్నాయి.

ఫైనల్‌కు హాకీ మహిళా జట్టుభారత మహిళా హాకీ జట్టు స్వర్ణం దిశగా సాగుతోంది. సెమీస్‌లో దక్షిణ కొరియాను ఓడించిన టీమ్‌ఇండియా ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఆరంభం నుంచి ఆధిపత్యం ప్రదర్శించిన మన అమ్మాయిలు 2–0 తేడాతో కొరియాను చిత్తు చేశారు. ఫైనల్‌లో చైనాను టీమ్‌ఇండియా ఢీ కొట్టనుంది.

## ఆసియా గేమ్స్ క్రికెట్.. సెమీస్‌లూ వాష్‌అవుట్ అయితే ఫైనల్‌కు వెళ్లేది ఎవరు?

ఆసియా గేమ్స్‌లో భారత్‌కు కచ్చితంగా స్వర్ణం వస్తుందని భావించే క్రీడల్లో క్రికెట్ ఉంటుంది. ఇప్పటికే భారత మహిళా జట్టు సొంతం చేసుకుంది. ఇక పురుషుల టీమ్ వంతు వచ్చింది. సెమీస్‌లోకి అడుగు పెట్టిన సంగతి తెలిసిందే. శ్రేయస్ సేన నేరుగా క్వార్టర్ ఫైనల్స్ నుంచే బరిలోకి దిగింది. అయితే, నాలుగు క్వార్టర్ ఫైనల్స్‌కు వర్షం అడ్డంకిగా మారింది. మ్యాచులు రద్దు కావడంతో మెరుగైన ర్యాంకింగ్ వల్ల భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ సెమీస్‌కు చేరాయి. మరి ఇక్కడా వర్షం పడితే పరిస్థితేంటి? అసలు నిస్సిన్‌లో వాతావరణం ఎలా ఉంది?

సెమీస్‌లో శ్రీలంకతో భారత్ తలపడనుంది. పాకిస్థాన్ – బంగ్లాదేశ్ జట్ల మధ్య మరో సెమీస్ జరగనుంది. భారత కాలమానం ప్రకారం.. పాక్ – బంగ్లా సెమీస్ గురువారం తెల్లవారుజామున 5.30 గంటలకు మొదలువుతంది. టీమ్‌ఇండియా మ్యాచ్ గురువారం ఉదయం 10.00 గంటలకు ప్రారంభమవుతుంది. ప్రస్తుతం వాతావరణ శాఖ నివేదిక ప్రకారం వర్షం లేనట్లుగానే ఉంది. కానీ, జపాన్‌లో ఏ క్షణంలోనైనా వర్షం పడే అవకాశం ఉంది. మ్యాచ్ జరిగి టీమ్‌ఇండియా గెలిస్తే ఫైనల్‌కు చేరుకుంటుంది. వర్షం వల్ల ఈ సెమీస్ మ్యాచులకూ అంతరాయం కలిగితే.. పరిస్థితి ఏంటి? అప్పుడు టీమ్‌ఇండియాకే బెనిఫిట్. ఐసీసీ ర్యాంకుల్లో శ్రీలంక కంటే భారత్ మెరుగ్గా ఉండటమే అందుక్కారణం. దీంతో టీమ్‌ఇండియా ఫైనల్‌లో అడుగుపెడుతుంది.

ఇక రెండో సెమీస్‌లోనూ ఇదే పరిస్థితి ఉంటే.. అప్పుడు పాకిస్థాన్ ఫైనల్‌కు చేరుకుంటుంది. స్వర్ణ పతకం కోసం భారత్ – పాకిస్థాన్ జట్ల మధ్య మ్యాచ్ జరుగుతుంది. విజేతకు బంగారం.. ఓడిన వారికి రజత పతకాలు వస్తాయి.

ఒకవేళ ఫైనల్ కూడా రద్దు అయితే.. భారత్ ఖాతాలో స్వర్ణం పడినట్లే. పాక్ కంటే మెరుగైన ర్యాంక్ మనదే కదా.. ఇక మూడో స్థానానికి.. అంటే కాంస్య పతకం కోసం కూడా బంగ్లా–శ్రీలంక మధ్య మ్యాచ్ జరుగుతుంది. అప్పుడు కూడా వర్షం పడి ఆగిపోతే శ్రీలంకకు కాంస్యం దక్కుతుంది.



# ఒడుదొడుకులు ఎదుర్కొని నష్టాల్లో ముగిసిన సూచీలు




ముంబయి: దేశీయ స్టాక్‌మార్కెట్ సూచీలు (సెన్సెక్స్, నిఫ్టీ) బుధవారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో తీవ్ర ఒడుదొడుకులు ఎదుర్కొని చివరికి స్వల్ప నష్టాల్లో ముగిశాయి. ఇంట్రాడే గరిష్ఠాల నుంచి సెన్సెక్స్ దాదాపు 650 పాయింట్లు పతనమైంది. క్రూడాయిల్ ధరలు అధిక స్థాయుల్లో కొనసాగుతుండడం, విదేశీ మదుపర్ల విక్రయాలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి.

సెన్సెక్స్ ఉదయం 72,441.15 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 72,529.07) నష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటికే లాభాల్లోకి వచ్చిన సూచీ.. ఇంట్రాడేలో 73,062.23 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 48.78 పాయింట్ల 72,480.29 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 95.75 పాయింట్ల నష్టంతో 22,620.45 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.81గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటర్నల్, సన్‌ఫార్మా, టైటాన్, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. కోటక్ మహీంద్రా, ఐసీఐసీఐ బ్యాంక్, ఇండిగో, యాక్సిస్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 97 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 4188 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## ముఖ్య మార్కెట్ సూచీలు

| | | |
|---|---|---|
| సెన్సెక్స్ 72,480.29 | ▼ | 48.78 (0.07%) |
| నిఫ్టీ 22,620.45 | ▼ | 95.75 (0.42%) |
| డాలర్ / రూపాయి 95.81 | | – |

**సెన్సెక్స్ 30 – ప్రధానంగా నష్టపోయిన షేర్లు**

ఎటర్నల్, సన్‌ఫార్మా, టైటాన్, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్

**లాభపడ్డ షేర్లు**

కోటక్ మహీంద్రా, ఐసీఐసీఐ బ్యాంక్, ఇండిగో, యాక్సిస్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్

| బ్రెంట్ క్రూడ్ | బంగారం |
|---|---|
| $97 (బారెల్) | $4188 (ఔన్స్) |

## ఇంటర్నెట్ లేకుండానే.. మొబైల్‌లో లైవ్ టీవీ ఛానల్స్!



ఇప్పటివరకూ ఏదైనా వీడియోను మొబైల్‌లో చూడాలంటే కచ్చితంగా ఇంటర్నెట్ సదుపాయం ఉండాల్సిందే. ఇకపై వైఫై, డేటా అవసరం లేకుండానే ఫోన్‌లో లైవ్ టీవీ ఛానల్స్‌ను చూడబోతున్నాం. ఇందుకు కేంద్ర ప్రభుత్వానికి చెందిన ప్రసార భారతి సిద్ధమవుతోంది. త్వరలోనే డైరెక్ట్ టు మొబైల్ (డి2వీ) టెక్నాలజీని తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది. కమర్షియల్‌గా అమలు చేసేందుకు అక్టోబర్‌లో రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ జారీ చేయనున్నట్లు పలు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.

ఇందుకు సంబంధించిన ప్రాజెక్ట్‌పై ఐఐటీ కాన్పూర్, తేజస్ నెట్‌వర్క్స్‌తో కలిసి ప్రసార భారతి పనిచేస్తోంది. ఈ టెక్నాలజీకి అవసరమైన ట్రయల్స్ కూడా పూర్తయ్యాయి. 470–582 మెగా. స్పెక్ట్రమ్ బ్యాండ్‌లో డి2వీ ప్రసారాలు ఉంటాయని పరిశోధనల్లో తేలింది. దీనివల్ల సెల్యులార్ నెట్‌వర్క్‌లకు ఎలాంటి ఇబ్బంది ఉండదని, ఫోన్లు కూడా వేడెక్కవని స్పష్టమైంది. దేశవ్యాప్తంగా 19కి పైగా నగరాల్లో ప్రస్తుతం డి2వీ టెక్నాలజీపై ట్రయల్స్ జరుగుతున్నాయి.

'యాపిల్ పే' భారత్‌కు వచ్చేసింది.. పిన్/ఓటీపీ లేకుండానే పేమెంట్స్

డీ2ఎమ్ టెక్నాలజీ అంటే..

ఇంటర్నెట్, వైఫై, సిమ్ కార్డు సాయం లేకుండానే ప్రజలకు లైవ్ టీవీ, ఇంటర్నెట్, కాల్స్ అందించే సరికొత్త టెక్నాలజీ ఈ డీ2ఎమ్. ముఖ్యంగా గిరిజన, అటవీ, కొండ ప్రాంతాలు, మారుమూల పల్లెల్లో నివసించే ప్రజలకు ఈ సాంకేతికత ద్వారా తయారైన ఫోన్, ట్యాబ్‌లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి.

సవాళ్లు ఇవే..

ఈ టెక్నాలజీ అమలులో కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. ఫోన్లలో దీన్ని వినియోగించడానికి ~ూజ 3.0 ప్రమాణాలు అవసరం. అయితే, ప్రస్తుతం మార్కెట్లో ఉన్న చాలా స్మార్ట్‌ఫోన్లు ఇందుకు సపోర్ట్ చేయవు. మరోవైపు, ఈ టెక్నాలజీ రాకతో డేటా వినియోగం కూడా తగ్గుతుంది. దీనివల్ల తమ ఆదాయానికి గండి పడుతుందని ప్రముఖ టెలికాం సంస్థలు ఆందోళన లేవనెత్తుతున్నట్లు సమాచారం.



## ట్రాయ్ ఆదేశాలు.. ఇక మరిన్ని వాయిస్ం SMS రీఛార్జి ప్లాన్స్

ఇంటర్నెట్ డెస్క్: వాయిస్, ఎస్సెమ్మెస్ ప్రయోజనాలతో మరిన్ని స్పెషల్ టారిఫ్ వోచర్లను (~ు) అందించాలని టెలికాం నియంత్రణ సంస్థ ట్రాయ్ (~=ూ×) టెల్కోలను ఆదేశించింది. వాయిస్ం ఎస్సెమ్మెస్ ప్రయోజనాలు కలిగిన రీఛార్జి ఆప్షన్లు పరిమితంగా ఉన్నాయని, అధిక వ్యాలిడిటీ కలిగిన ప్లాన్లే ఎక్కువగా ఉన్నాయని గుర్తించింది. ఈ నేపథ్యంలో తక్కువ కాలవ్యవధితో అందుబాటు ధరలో ఈ స్పెషల్ టారిఫ్ వోచర్లను అందించాలని టెలికాం కంపెనీలను ఆదేశించింది.

వాయిస్, ఎస్సెమ్మెస్ ప్లాన్లపై గతేడాది ఏప్రిల్ 7న సంప్రదింపుల పత్రాన్ని ట్రాయ్ విడుదల చేసింది. దీనిపై భాగస్వామ్యపక్షాల నుంచి అభిప్రాయాలను సేకరించింది. 1132 మంది తమ అభిప్రాయాలను తెలియజేశారు. జూన్ 15న ఓపెన్ హౌస్ డిస్కషన్ కూడా నిర్వహించింది. ఈ క్రమంలోనే టెలికాం కన్జ్యూమర్ ప్రొటెక్షన్ (13వ సవరణ) రెగ్యులేషన్, 2026 నిబంధనలను తాజాగా జారీ చేసింది.

నాసిరకం స్క్రీన్ ప్రొటెక్టర్లపై నిషేధం.. దీ×ూ ప్రమాణాలు ఉండాల్సిందే

దీని ప్రకారం.. వాయిస్, ఎస్సెమ్మెస్, డేటా ప్లాన్ల మాదిరిగానే వాయిస్, ఎస్సెమ్మెస్ ప్రయోజనాలతో కూడిన ప్లాన్లనూ అన్ని కాలవ్యవధులకు అందుబాటులో ఉంచాలని సూచించింది. 30 రోజులతో పాటు.. 30 రోజుల కంటే తక్కువ వ్యాలిడిటీ కలిగిన ప్లాన్లు కూడా ఉండాలని సూచించింది. ఆపరేటర్లు ప్రతి నెలా ఒకే తేదీన రెన్యువల్ చేసుకోగలిగే వ్యాలిడిటీతో వాయిస్, ఎస్సెమ్మెస్‌లు ఉండే ఎస్‌టీవీలను అందించాల్సి ఉంటుంది. దీనివల్ల తక్కువ ఆదాయ వర్గాల వారు తమ అవసరాలకు అనుగుణంగా రీఛార్జు చేసుకునే వెసులుబాటు లభిస్తుందని ట్రాయ్ తెలిపింది. ట్రాయ్ ఆదేశాల నేపథ్యంలో భారతీ ఎయిర్‌టెల్ షేర్లు స్వల్పంగా క్షీణించగా.. వొడాఫోన్ ఐడియా షేర్లు 2 శాతం మేర రాణించాయి.

## నాసిరకం స్క్రీన్ ప్రొటెక్టర్లపై నిషేధం.. BIS ప్రమాణాలు ఉండాల్సిందే

ఇంటర్నెట్ డెస్క్: మనం నిత్యంవాడే మొబైల్ ఫోన్ స్క్రీన్ ప్రొటెక్టర్లకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నిర్ణీత ప్రమాణాలు అందుకోని నాసిరకం ప్రొటెక్టర్ల అమ్మకాలపై నిషేధం విధించింది. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రమాణాలు అందుకున్న ప్రొటెక్టర్లనే ఇకపై విక్రయించాలని స్పష్టంచేసింది. వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి ఈ నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ఈ మేరకు ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది.

ప్రతి ఒక్కరి చేతిలో మొబైల్ ఫోన్ ఇప్పుడు అనివార్యమైపోయింది. మొబైల్ ఫోన్ స్క్రీన్‌పై గీతలు పడకుండా, పొరపాటున చేజారినా పాడవకుండా ఉండేందుకు దాదాపు అందరూ ఈ స్క్రీన్ ప్రొటెక్టర్లను వినియోగిస్తుంటారు. రోడ్డు మీద రూ.50 మొదలుకొని రూ.500 వరకు వివిధ ధరల్లో లభ్యమవుతుంటాయి. ధరను బట్టి వీటి నాణ్యతలోనూ తేడాను గమనించొచ్చు. ఈ నేపథ్యంలో స్మార్ట్‌ఫోన్ స్క్రీన్ ప్రొటెక్టర్లను బీఐఎస్ పరిధిలోకి తీసుకొచ్చారు. ఈ నిబంధనలు పాటించేందుకు 2027 ఏప్రిల్ 1 వరకు తయారీదారులు, దిగుమతిదారులకు కేంద్రం గడువు ఇచ్చింది. కొన్ని నాణ్యతా ప్రమాణాలను, నిబంధనలను నిర్దేశించింది.గ్లాస్ పరిమాణం, దృఢత్వం ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని కేంద్రం పేర్కొంది. డిస్‌ప్లే స్పష్టంగా కనిపించేలా ఉండాలని, బ్లూలైట్ ఫిల్టర్ ఉండాల్సిందేనని స్పష్టంచేసింది. స్క్రీన్‌గార్డు ప్యాకెట్‌పై తయారీదారుల వివరాలు, బ్యాచ్ నంబర్, గ్లాస్ మందం వంటి వివరాలు తప్పనిసరిగా ముద్రించాల్సి ఉంటుంది. ఈ నిర్ణయం వల్ల తక్కువ ధరకు లభించే నాసిరకమైన ప్రొడక్టుల స్థానంలో నాణ్యమైన స్క్రీన్ ప్రొటెక్టర్లు మార్కెట్‌లోకి అందుబాటులోకి వస్తాయి. అదే సమయంలో వీటికి కాస్త అధిక ధర చెల్లించాల్సి రావొచ్చు.



## భారత మార్కెట్‌లోకి గూగుల్ ఫిట్‌బిట్ ఎయిర్

ప్రముఖ టెక్ దిగ్గజం గూగుల్ (+శీశీస్త్రశ్రీవ) దేశీయ మార్కెట్‌లోకి తన తొలి స్క్రీన్‌లెస్ ఫిట్‌నెస్ ట్రాకర్ ఫిట్‌బిట్‌ఎయిర్‌ను (+శీశీస్త్రశ్రీవ ఫీఔఎఔ ~ాఖతీ) విడుదల చేసింది. దీని ధరను రూ.13,999గా నిర్ణయించింది. అక్టోబర్ 2 నుంచి విక్రయానికి రానుంది. ఎంపిక చేసిన గ్లోబల్ మార్కెట్స్‌లో ఈ ఏడాది మే నెలలో దీన్ని గూగుల్ విడుదల చేసింది. భారత్‌లో నిర్వహించిన 'మేడ్ బై గూగుల్' ఈవెంట్‌లో దీన్ని తొలిసారి ప్రదర్శించింది. తాజాగా అందుబాటులోకి తెచ్చింది.

ఫిట్‌బిట్ ఎయిర్‌లో స్క్రీన్ ఉండదు. కాబట్టి నోటిఫికేషన్లు కనిపించవు. మీ చేతికి ఓ బ్యాండ్‌లా దీన్ని ధరించుకోవాల్సి ఉంటుంది. మీ ఫోన్ యాప్‌లో మొత్తం డేటా దర్శనమిస్తుంది. ఫిట్‌బిట్ ఎయిర్ సాయంతో 24/7 హార్ట్‌రేట్, ఎస్‌పీఓ2, ఆటో యాక్టివిటీ డిటెక్షన్, స్లీప్ స్టేజెస్, స్లీప్ డ్యూరేషన్ వంటివి తెలుసుకోవచ్చు. ఒకసారి బ్యాటరీ ఛార్జింగ్ చేస్తే ఏడు రోజుల పాటు పనిచేస్తుంది. కేవలం ఐదు నిమిషాల ఛార్జింగ్‌తో రోజంతా వినియోగించుకోవచ్చని కంపెనీ చెబుతోంది.

ఇంటర్నెట్ లేకుండానే.. మొబైల్‌లో లైవ్ టీవీ ఛానల్స్!

గూగుల్ హెల్త్‌కోచ్‌ను వినియోగించుకోవడానికి వీలుగా 3 నెలల గూగుల్ హెల్త్ ప్రీమియం సబ్‌స్క్రిప్షన్‌తో వస్తోంది. మొత్తం నాలుగు రంగుల్లో లభిస్తుంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ కార్డులతో కొనుగోళ్లపై రూ.1000 క్యాష్‌బ్యాక్ లభిస్తుంది. నో-కాస్ట్ ఈఎంఐ సదుపాయం కూడా ఉంది. గూగుల్ స్టోర్, ఫ్లిప్‌కార్ట్, క్రోమా, రిలయన్స్ డిజిటల్, విజయ్ సేల్స్‌లో ఫిట్‌బిట్ ఎయిర్‌ను కొనుగోలు చేయొచ్చు.

## మొబైల్ ఫోన్ల ధరలు 16% పెరిగాయ్.. 10వేల్లోపు వాటిపైనే అధిక భారం



దిల్లీ: మెమొరీ ధరల కారణంగా దేశీయంగా మొబైల్ ఫోన్ ధరలు సగటున 16 శాతం మేర పెరిగాయని కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ నివేదిక వెల్లడించింది. మొబైల్ ఫోన్ తయారీలో కీలకమైన వీటి దిగుమతులపై రూపాయి పతనం కూడా మరింత ప్రభావం చూపిందని పేర్కొంది. చైనాకు చెందిన వన్‌ప్లస్ మాత్రమే పెద్దగా ధరలు పెంచలేదని తెలిపింది. ఈ మేరకు మంగళవారం ఓ నివేదిక వెలువరించింది.

"2026 తొలి అర్ధ భాగంలో దేశంలో స్మార్ట్‌ఫోన్ ధరలు సగటున 16 శాతం పెరిగాయి. వన్‌ప్లస్ మాత్రం 8 శాతం మాత్రమే పెంచింది. మెమొరీ ధరల కారణంగా స్మార్ట్‌ఫోన్ విక్రయాల సగటు రెండో త్రైమాసికంలో ధర రూ.30వేలకు (318 డాలర్లు) చేరింది" అని కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ తెలిపింది.

10వేల ఫోన్లపైనే..

మెమొరీ చిప్‌ల ధరల పెరుగుదల కారణంగా రూ.10వేల్లోపు బడ్జెట్ ఫోన్లపై అధిక ప్రభావం పడిందని నివేదిక తెలిపింది. సగటున 32 శాతం వీటి ధరలు పెరిగాయని పేర్కొంది. మొబైల్ తయారీలో దీని వాటానే అధికం కావడం ఇందుకు కారణమని తెలిపింది. దీంతో 2026 తొలి అర్ధభాగంలో రూ.10వేల్లోపు సెగ్మెంట్‌లోని స్మార్ట్‌ఫోన్ విక్రయాలు గతేడాదితో పోలిస్తే 65 శాతం మేర క్షీణించినట్లు నివేదిక వెల్లడించింది. అత్యధికంగా అమ్ముడయ్యే రూ.10-15వేల సెగ్మెంట్‌లోని స్మార్ట్‌ఫోన్ విక్రయాలు కేవలం 20 శాతానికి పరిమితమైనట్లు పేర్కొంది.

వన్‌ప్లస్ ముందుగానే విడిభాగాలు కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవడం వల్ల మెమొరీ ధరల ప్రభావం పడలేదని నివేదిక తెలిపింది. ప్రస్తుతం భారత్‌లో అమ్ముడవుతున్న స్మార్ట్‌ఫోన్‌లు 99 శాతం స్థానికంగా తయారైనవేనని కౌంటర్ పాయింట్ పేర్కొంది. 2028 కంటే ముందు మెమొరీ ధరలు దిగొచ్చే అవకాశం లేదని కౌంటర్ పాయింట్ అంచనా వేసింది.

# ఫిలిం ఫెడరేషన్‌పై భగ్గుమన్న పలు సినీ సంఘాలు

**చిత్రపురి హౌసింగ్ సొసైటీలో భారీ అక్రమాల ఆరోపణలు**
**సినీ యూనియన్లను విచ్ఛిన్నం చేస్తున్నారంటూ విమర్శలు**
**వల్లభనేని అనిల్‌ను వదిలిపెట్టబోమంటూ తీవ్ర హెచ్చరిక**
**విచారణ నివేదికలను బయటపెట్టాలని డిమాండ్**
**ఫిలిం ఛాంబర్‌కు బాధితులు, కార్మిక సంఘాల ప్రతినిధుల వినతిపత్రం**



వల్లభనేని అనిల్‌ను జైలులో పెట్టాలి: పాశం యాదగిరి డిమాండ్

హైదరాబాద్: తెలుగు సినీ పరిశ్రమకు వెన్నెముకగా భావించే 24 క్రాఫ్ట్స్ కార్మిక సంఘాల వ్యవస్థలో అంతర్గత పోరు రచ్చకెక్కింది. ఫిలిం ఫెడరేషన్‌లోని అధికార వ్యవహారశైలి, టాలీవుడ్ ఫిలిం ఎంప్లాయిస్ ఫెడరేషన్ (తెలుగు ఫిలిం వర్కర్స్ ఫెడరేషన్) అధ్యక్షుడిగా వల్లభనేని అనిల్ అక్రమాలు, యూనియన్లలో జోక్యం, ఎన్నికల ప్రక్రియ, కార్మికుల హక్కులు, చిత్రపురి హౌసింగ్ సొసైటీ వ్యవహారాలపై తీవ్ర ఆరోపణలు ఒక్కసారిగా తెరపైకి వచ్చాయి. ఒకవైపు ఫెడరేషన్‌పై నియంతృత్వ పోకడల ఆరోపణలు వినిపిస్తుండగా.. మరోవైపు చిత్రపురి హౌసింగ్ సొసైటీకి సంబంధించిన ఆర్థిక వ్యవహారాలు, సభ్యత్వాలు, ఇళ్ల కేటాయింపులు, విచారణ నివేదికలపై అనేక ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో సినీ కార్మిక సంఘాల ప్రతినిధులు తెలుగు ఫిలిం ఛాంబర్‌ను ఆశ్రయించడం పరిశ్రమలో చర్చనీయాంశంగా మారింది.

చిత్రపురి సాధన సమితి నాయకులు, 24 క్రాఫ్ట్స్--చిత్రపురి కాలనీ బాధితుల ప్రతినిధులు, తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ ఫిల్మ్ వింగ్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రతినిధులు, తెలంగాణ సినిమా వేదిక సభ్యులు తదితరులు కలిసి తెలుగు ఫిలిం ఛాంబర్ సెక్రటరీ అశోక్ కుమార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఫెడరేషన్‌లో జరుగుతున్నాయని వారు ఆరోపిస్తున్న పరిణామాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని, చిత్రపురి వ్యవహారాలపై సమగ్ర విచారణ జరపాలని కోరారు.

తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ తీవ్రంగా మండిపడ్డారు. ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షుడిగా వల్లభనేని అనిల్ అక్రమాలపై కేసులు పెట్టి జైలులో పెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఇలాంటి మోసగాళ్లను వదిలిపెట్టకూడదన్నారు.

**'24 క్రాఫ్ట్స్‌ను గుప్పిట్లో పెట్టుకునే ప్రయత్నం'**

డైరెక్టర్స్ అసోసియేషన్ మాజీ సెక్రటరీ మద్దినేని రమేష్ చేసిన వ్యాఖ్యలు ఈ వ్యవహారాన్ని మరింత తీవ్రంగా మార్చాయి. 24 కార్మిక సంఘాలతో కూడిన ఫెడరేషన్‌లో ఒక వ్యక్తి ఆధిపత్యం పెరుగుతోందని ఆయన ఆరోపించారు. డ్యాన్సర్స్ యూనియన్, మహిళా వర్కర్స్ యూనియన్, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్ మేనేజర్స్ యూనియన్ వంటి పలు సంఘాల వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూ, వాటిలో విభేదాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. ఫెడరేషన్ ఎన్నికలు, యూనియన్ ఎన్నికల సమయంలో డబ్బు, ఓట్ల వ్యవహారం జరుగుతోందని ఆయన ఆరోపించారు. తనకు అనుకూలంగా లేని వర్గాలను బలహీనపరిచి, అనుకూల వ్యక్తులను వివిధ సంఘాల్లోకి తీసుకురావడం ద్వారా మొత్తం ఫెడరేషన్‌ను ఆధీనంలోకి తెచ్చుకునే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు.

**'ఫెడరేషన్‌కు 26 వేల మంది కార్మికులు.. నిర్ణయాలు కొందరి చేతుల్లోనా?'**

24 క్రాఫ్ట్స్‌లో సుమారు 26 వేల మంది కార్మికుల ప్రయోజనాలు ముడిపడి ఉన్నాయని ప్రతినిధులు పేర్కొన్నారు. ఇంత పెద్ద వ్యవస్థలో ప్రజాస్వామ్యబద్ధమైన విధానం, యూనియన్ల స్వతంత్రత, కార్మికుల హక్కులు కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికలు పూర్తయిన తర్వాత ఫెడరేషన్ నాయకత్వం అన్ని యూనియన్లను సమన్వయం చేయాల్సి ఉండగా, విభేదాలు సృష్టించడం, ప్రత్యర్థి వర్గాలతో చేతులు కలపడం, బైలాస్‌కు విరుద్ధంగా వ్యవహరించడం వంటి ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీశాయి.

**చిత్రపురిపై రూ.110 కోట్ల స్కామ్ ఆరోపణలు!**

చిత్రపురి సాధన సమితి ప్రతినిధి కస్తూరి శ్రీనివాస్ చిత్రపురి హౌసింగ్ సొసైటీ వ్యవహారాలపై తీవ్ర ఆరోపణలు చేశారు. గతంలో జరిగిన విచారణ నివేదికల్లో సుమారు రూ.110 కోట్ల మేర ఆర్థిక అవకతవకలు జరిగినట్లు పేర్కొన్నారని ఆయన తెలిపారు. 2020--2025 కాలానికి సంబంధించి మరో విచారణ నివేదిక కూడా సిద్ధమైందని, అందులోని వివరాలను పూర్తిగా బహిర్గతం చేయలేదని ఆరోపించారు. విచారణ నివేదిక బయటకు వచ్చిన తర్వాత నిర్దిష్ట కాలవ్యవధిలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించాల్సి ఉన్నప్పటికీ అది జరగలేదని పేర్కొన్నారు. అయితే ఈ రూ.110 కోట్లకు సంబంధించిన ఆరోపణలు సంబంధిత విచారణ పత్రాలు, అధికారిక నివేదికల ఆధారంగా స్వతంత్రంగా నిర్ధారించాల్సి ఉంది.

**సభ్యత్వాలు.. ఓటర్ల జాబితాపైనా తీవ్ర ఆరోపణలు**

చిత్రపురి హౌసింగ్ సొసైటీలో సభ్యత్వాలు, ఓటర్ల జాబితా, ఇళ్ల కేటాయింపులు, రిజిస్ట్రేషన్ల విషయంలో కూడా తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. సుమారు 1,300 మంది నాన్-మెంబర్ల అంశాన్ని గత న్యాయపరమైన వ్యవహారాలతో ముడిపెట్టి కస్తూరి శ్రీనివాస్ ప్రశ్నించారు. అర్హత, సభ్యత్వం, కేటాయింపు ప్రక్రియపై పూర్తిస్థాయిలో పరిశీలన జరిపిన తర్వాతే రిజిస్ట్రేషన్లు, ఇళ్ల కేటాయింపులు జరగాలని ఆయన డిమాండ్ చేశారు.

**డ్యాన్సర్స్ యూనియన్ వివాదం కూడా ముదిరింది**

ఇదే సమయంలో డ్యాన్సర్స్ యూనియన్ వ్యవహారం కూడా వివాదానికి కేంద్రంగా మారింది. తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డ్యాన్సర్స్ అండ్ డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు వి.వి. సుమలతా దేవి ఫిలిం ఫెడరేషన్ వైఖరిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఫెడరేషన్ అధ్యక్షుడు అనిల్ కుమార్, కార్యదర్శి రాయపల్లి ప్రసాద్‌లు తమ యూనియన్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారని ఆమె ఆరోపించారు. యూనియన్‌లో జరుగుతున్నాయని తాము ఆరోపిస్తున్న అవకతవకలను ప్రశ్నించినందుకే తమపై కక్షసాధింపు చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. 30 ఏళ్ల తర్వాత తొలిసారిగా మహిళా అధ్యక్షురాలిగా ఎన్నికైన తనను ప్రశాంతంగా పనిచేయనివ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆమె ఆరోపించారు. జానీ మాస్టర్‌పై విధించిన నాన్-కోఆపరేషన్/సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని కూడా డిమాండ్ చేశారు.

**'ఫెడరేషన్‌లో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి'**

ఫెడరేషన్‌లో వ్యక్తిగత ఆధిపత్యం కాకుండా 24 క్రాఫ్ట్స్‌లోని అన్ని సంఘాలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని ప్రతినిధులు కోరారు. యూనియన్ల అంతర్గత సమస్యలను సంబంధిత సంఘాల పరిధిలోనే పరిష్కరించాలని, ఫెడరేషన్ స్థాయిలో పారదర్శక విధానాన్ని పాటించాలని డిమాండ్ చేశారు. ఫిలిం ఛాంబర్, ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్, సినిమాటోగ్రఫీ శాఖ, సహకార శాఖతో పాటు సంబంధిత అధికార సంస్థలు ఈ ఆరోపణలపై సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని వారు కోరారు.

**'విచారణ జరిపితే వాస్తవాలు బయటకు వస్తాయి'**

చిత్రపురి హౌసింగ్ సొసైటీకి సంబంధించిన భూములు, సభ్యత్వాలు, ఓటర్ల జాబితా, ఇళ్ల కేటాయింపులు, రిజిస్ట్రేషన్లు, నిధుల వినియోగం వంటి అంశాలపై సమగ్ర ఆడిట్, విచారణ అవసరమని ప్రతినిధులు పేర్కొన్నారు. తాము అధికారులకు, వివిధ ప్రభుత్వ సంస్థలకు ఇప్పటికే పలు ఫిర్యాదులు, వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు. సంబంధిత పత్రాలు, విచారణ నివేదికలు, కోర్టు ఆదేశాలను పరిశీలించి వాస్తవాలను బహిర్గతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో చిత్రపురి సాధన సమితి ప్రతినిధి డా. కస్తూరి శ్రీనివాస్, డైరెక్టర్స్ అసోసియేషన్ మాజీ సెక్రటరీ మద్దినేని రమేష్, తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డ్యాన్సర్స్ అండ్ డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు వి.వి. సుమలతా దేవి, పలు సినీ సంఘాల ప్రతినిధులు హేమ జిల్లోజు, కలగారా సుధీర్, భీమ్ రెడ్డి గుర్రం రాజు, ఉస్మానియా నగేష్, శివ శంకర్ పటేల్, తోట హరిత, తడివేలు తదితరులు పాల్గొన్నారు.

**ఇప్పుడు ఫిలిం ఛాంబర్ నిర్ణయంపైనే దృష్టి**

24 క్రాఫ్ట్స్ ఫెడరేషన్ వ్యవహారం, డ్యాన్సర్స్ యూనియన్ వివాదం, చిత్రపురి హౌసింగ్ సొసైటీ ఆరోపణలు ఒకేసారి తెరపైకి రావడంతో తెలుగు సినీ పరిశ్రమలో ఈ అంశం చర్చనీయాంశమవుతోంది. బాధితులు, కార్మిక సంఘాల ప్రతినిధులు సమర్పించిన వినతిపత్రంపై తెలుగు ఫిలిం ఛాంబర్ ఎలాంటి చర్యలు తీసుకుంటుందన్నది ఇప్పుడు కీలకంగా మారింది.

## 'అనకాపల్లి' ఇంటర్వెల్, క్లైమాక్స్ సర్ప్రైజింగ్‌గా ఉంటాయి - మీడియా మీట్‌లో లగడపాటి శ్రీధర్



'అనకాపల్లి' అక్టోబర్ 2న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కాబోతోంది. అందరూ చూసి సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాను - మీడియా మీట్‌లో త్రినాథరావు నక్కిన

భవ్య శ్రీ మూవీ మేకర్స్, నక్కిన నెరేటివ్స్ బ్యానర్ల మీద కాంద్రేగుల నాయుడు, త్రినాథరావు నక్కిన నటిస్తూ, నిర్మించిన రా అండ్ రస్టిక్ చిత్రం 'అనకాపల్లి'. ఈ మూవీలో విక్రమ్ సహిదేవ్, సంధ్యా వశిష్ట, తారక్ పొన్నప్ప ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ సినిమాకి ఖగేష్ తమ్మినేని దర్శకత్వం వహించారు. కాంద్రేగుల కుమార్ రాజా కో ప్రొడ్యూసర్‌గా చేసిన ఈ మూవీకి త్రినాథరావు నక్కిన కథ, స్క్రీన్ ప్లేని అందించారు. ఈ చిత్రాన్ని అక్టోబర్ 2న విడుదల చేయబోతోన్నారు. ఈ క్రమంలో బుధవారం నాడు మీడియాతో ఇంటరాక్ట్ అయ్యారు. ఈ మీడియా మీట్‌లో

లగడపాటి శ్రీధర్ మాట్లాడుతూ .. "అనకాపల్లి' మూవీ అక్టోబర్ 2న రాబోతోంది. ఆగస్ట్‌లోనే ఈ సినిమా రావాల్సింది. అయితే చాలా మందికి ఈ మూవీని చూపించాం. అందరి సలహాల్ని తీసుకున్నాం. సినిమాని మరింత బెటర్ చేశాం. ఈ మూవీ కోసం మా విక్రమ్‌ని అడిగిన త్రినాథరావు గారికి థాంక్స్. నేను ఎప్పుడో ఆయన్ను నాకు ఓ సినిమా చేసి పెట్టండని అడిగాను. విక్రమ్‌కి ఇంత మంచి అవకాశం ఇచ్చిన త్రినాథరావు గారికి థాంక్స్. నాయుడు గారు పడ్డ కష్టం, ఆయనకి ఉన్న ప్యాషన్ కోసమైనా 'అనకాపల్లి' పెద్ద విజయం సాధించాలి. సంధ్య పోషించిన పాత్ర కొత్తగా ఉంటుంది. తారక్ పొన్నప్ప అయితే అందరినీ భయపెట్టేస్తాడు. ఇంటర్వెల్, క్లైమాక్స్ సర్ ప్రైజింగ్‌గా ఉంటాయి. మ్యూజిక్, ఆర్ఆర్ అద్భుతంగా కుదిరింది. ఈ చిత్రం అందరినీ ఆకట్టుకుంటుందని అనుకుంటున్నాను' అని అన్నారు.

త్రినాథరావు నక్కిన మాట్లాడుతూ .. 'నిర్మాతల కష్టం నాకు ఇప్పుడిప్పుడు అర్థం అవుతోంది. సినిమా తీయడం కంటే ఆడియెన్స్ ముందుకు తీసుకు రావడం మరింత కష్టంగా మారింది. నిర్మాతగా కంటే దర్శకుడిగా ఉండటమే బెటర్ అనిపిస్తోంది. కానీ నిర్మాణం అనేది నాకు ప్యాషన్. నిర్మాతగా నా ఈ జర్నీని ఎంజాయ్ చేశాను. మేం ఓపెన్ చేసిన బుకింగ్స్ అన్ని చోట్లా ఫుల్ అవుతున్నాయి. ఇంటర్వెల్‌లో వచ్చే ట్విస్ట్‌ని ఎవ్వరూ ఊహించరు. క్లైమాక్స్ చాలా ఎమోషనల్‌గా ఉంటుంది. 'మేం వయసుకు వచ్చాం' తర్వాత నేను మళ్లీ అలాంటి ఓ ఫీల్ గుడ్ లవ్ స్టోరీని చేయలేదు. ఇన్నేళ్ల తర్వాత నాకు మళ్లీ ఓ అద్భుతమైన ప్రేమ కథ తట్టింది. అదే 'అనకాపల్లి'. ఇందులోని ఫ్యామిలీ డ్రామా గొప్పగా ఉంటుంది. విక్రమ్ ఈ మూవీ కోసం ఎంతో కష్టపడ్డాడు. ఈ సినిమాతో విక్రమ్‌కి మంచి పేరు వస్తుంది. సంధ్య అద్భుతంగా నటించింది. తారక్ పొన్నప్ప అందరినీ భయపెడతాడు. మా నిర్మాత నాయుడు కూడా ఈ చిత్రంలో మంచి పాత్రను పోషించాడు. 'అనకాపల్లి' సినిమాని అనకాపల్లిలో ప్రదర్శించాం. అక్కడ మాకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. 'అనకాపల్లి' అక్టోబర్ 2న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కాబోతోంది. అందరూ చూసి సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాను' అని అన్నారు.

నిర్మాత కాంద్రేగుల నాయుడు మాట్లాడుతూ .. "అనకాపల్లి' చిత్రంలో విక్రమ్ చాలా కొత్తగా కనిపిస్తారు. ఈ సినిమా కోసం విక్రమ్ చాలా కష్టపడ్డాడు. సంధ్య, త్రినాథరావు, తారక్ పొన్నప్ప, ఇంద్రజ ఇలా అందరి పాత్రలు అందరినీ ఆకట్టుకుంటాయి. అక్టోబర్ 2న మా సినిమా రాబోతోంది. అందరూ చూసి సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాను' అని అన్నారు.

సంధ్య వశిష్ట మాట్లాడుతూ .. "అనకాపల్లి' చిత్రం అక్టోబర్ 2న రాబోతోంది. ఇంటెన్స్, లవ్, ఫ్యామిలీ, యాక్షన్ డ్రామాగా మా సినిమా రానుంది. మా మూవీ అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది' అని అన్నారు.

## ప్రముఖ నటుడు నాగమహేశ్ చేతుల మీదుగా వైభవంగా 'వేల్' సినిమా ట్రైలర్ లాంచ్



రవిచంద్ర, ఆదిత్య, అమృత శ్రీవాత్సవ, రాధిక రామ్ హీరో హీరోయిన్స్ గా నటిస్తున్న సినిమా 'వేల్'. ఈ చిత్రాన్ని క్షత్రియ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రొడ్యూసర్ జి. అశోక్ (రాజు), వై మురళి(రాజు) నిర్మిస్తున్నారు. డైరెక్టర్ నాగేంద్ర ఆవుల రూపొందిస్తున్నారు. వచ్చే నెలలో 'వేల్' సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. మంగళవారం హైదరాబాద్ లో జరిగిన ఈవెంట్ లో ఈ చిత్ర ట్రైలర్ ను ప్రముఖ నటుడు నాగమహేశ్ చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో

మ్యూజిక్ డైరెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ - ఈ సినిమా మొత్తం గోవాలో చిత్రీకరించారు. ప్రతి సీన్ ఎక్కడా ల్యాగ్ లేకుండా వెళ్తూ మనల్ని ఎంటర్ టైన్ చేస్తుంది. ఈ కథలో అనేక కోణాలు ఉన్నాయి. స్టోరీలోని ఎలిమెంట్స్ అన్నీ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటాయి. ఈ సినిమాకు మంచి మ్యూజిక్ చేసే అవకాశం రావడం సంతోషంగా ఉంది. అన్నారు.

హీరోయిన్ అమృత శ్రీవాత్సవ మాట్లాడుతూ - నేను మిస్ ఇండియా విన్నర్ అయ్యాక మిస్ వరల్డ్ పోటీలకోసం సన్నద్ధమవుతూ వచ్చాను. ఆ క్రమంలో ఈ సినిమా ఆఫర్ వచ్చింది. నాకు దక్షిణాది చిత్రాలు అంటే ఇష్టం. ఇక్కడి నుంచి మంచి మంచి మూవీస్ వస్తున్నాయి. ఇలాంటి ఇండస్ట్రీలో నేనూ భాగమవ్వాలని కోరుకున్నా. ఈ చిత్రంలో నాయికగా నటించే అవకాశం దక్కడం సంతోషంగా ఉంది. ప్రతి ఒక్కరూ ఈ సినిమా కోసం కష్టపడి పనిచేశారు. మంచి కంటెంట్ ఉన్న సినిమా చేశారు. త్వరలోనే మా మూవీ మీ ముందుకు రాబోతోంది. మీ అందరి సపోర్ట్ ఉంటుందని కోరుకుంటున్నాం. అన్నారు.

హీరో రవిచంద్ర మాట్లాడుతూ - మా మూవీ ట్రైలర్ మీకు నచ్చిందని నమ్ముతున్నాం. మాది స్ట్రాంగ్ కంటెంట్ ఉన్న మూవీ. హిట్ కొడుతున్నాం అనే నమ్మకం మాలో ఉంది. ఈ సినిమాలో యాక్షన్ , రొమాన్స్ తో పాటు అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఉంటాయి. ఈ సినిమాను డే అండ్ నైట్ షెడ్యూల్స్ లో మా డైరెక్టర్ గారు కష్టపడి రూపొందించారు. ఈ సినిమా మా టీమ్ అందరికీ మంచి పేరు తేవాలని కోరుకుంటున్నా. అన్నారు.

హీరో ఆదిత్య మాట్లాడుతూ - ఒక మనిషి తనకు కావాల్సిన పనులు చేయించుకోవడం కోసం ఎలాంటి మసుగులు వేసుకుని ప్రవర్తిస్తున్నాడు అనే పాయింట్ తో మా డైరెక్టర్ ఈ చిత్రాన్ని ఆద్యంతం ఆసక్తికరంగా తెరకెక్కించాడు. ఈ సినిమా చూస్తున్నంతసేపు నెక్స్ట్ సీన్ ఎం జరుగుతుంది అనేది ఊహించలేం. సినిమా మంచి పేస్ తో వెళ్తూ ఎంటర్ టైన్ చేస్తుంది. ఇలాంటి మంచి మూవీలో నటించే అవకాశం రావడం హ్యాపీగా ఫీలవుతున్నా. అన్నారు.

ప్రొడ్యూసర్ జి. అశోక్ కుమార్ మాట్లాడుతూ - మా సినిమా ట్రైలర్ ఎంత బాగుందో సినిమా అంతకంటే బాగుంటుంది. మా మూవీ ట్రైలర్ కు మీరు ఇస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే సంతోషంగా ఉంది. మంచి సస్పెన్స్, రొమాన్స్, యాక్షన్ అన్నీ ఉన్న చిత్రమిది. యూత్ తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్ ను ఆకట్టుకుంటుంది. వచ్చే నెలలో మా చిత్రాన్ని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. అన్నారు.

డైరెక్టర్ నాగేంద్ర మాట్లాడుతూ - మా మూవీ ఇంత బాగా రావడానికి మా ప్రొడ్యూసర్ కారణం. ఆయన ఇచ్చిన సపోర్ట్ వల్లే కథను బాగా తెరకెక్కించగలిగాం. ఈ సినిమాకు ఏం కావాలన్నా ఆయన సమకూర్చారు. మా సినిమా ప్రేక్షకులకు ఒక సరికొత్త ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. మా టీమ్ అంతా కంప్లీట్ గా సపోర్ట్ చేసి క్వాలిటీ మూవీ చేసేందుకు కష్టపడ్డారు. మా హీరోలు, హీరోయిన్ ఇతర టీమ్ అందరికీ థ్యాంక్స్ చెబుతున్నా. అన్నారు.

నటుడు నాగమహేశ్ మాట్లాడుతూ - ప్రొడ్యూసర్ అశోక్ కుమార్ గారు ఈ చిత్రాన్ని ప్యాషనేట్ గా నిర్మించారు. ఆయనలాంటి నిర్మాతలు ఇప్పుడు ఇండస్ట్రీకి అవసరం. ఇద్దరు యంగ్ ఎనర్జిటిక్ హీరోలు రవితేజ, ఆదిత్య ఈ చిత్రంలో నటించారు. మిస్ ఇండియా అమృత హీరోయిన్ గా మనల్ని ఆకట్టుకోనుంది. ట్రైలర్ చాలా బాగుంది. హీరో హీరోయిన్స్ బాగా నటించారు. డైరెక్టర్ నాగేంద్ర పగలూ రాత్రీ షెడ్యూల్స్ లో తక్కువ టైమ్ లో ఈ చిత్రాన్ని క్వాలిటీగా నిర్మించారని తెలిసింది. ఈ సినిమా టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. అన్నారు.

నటీనటులు - రవిచంద్ర, ఆదిత్య, అమృత, రాధికా రామ్, ముని కుమార్, సురేష్ మరియన్న, శివుంబైర కొడియాల, వంశీరాజ్, శివానందన్, జి.ఉమేష్

టెక్నీషియన్స్
ఎడిటర్ - భాను
డీవోపీ - సాయి శ్రీరామ్
మ్యూజిక్ - వెంకటేష్
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ - వంశీ రాజు
ప్రొడ్యూసర్స్ - జి. అశోక్(రాజు), వై.మురళి (రాజు)
స్క్రిప్ట్, డైరెక్షన్ - నాగేంద్ర ఆవుల
పీఆర్ఓ - బి. వీరబాబు

## ఎవరూ అడగరనేగా మీ ధైర్యం.. యూట్యూబర్లపై నటి రాధిక ఫైర్



సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్ల తీరుపై సీనియర్ నటి, నిర్మాత రాధిక శరత్‌కుమార్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సినిమాలతో పాటు నటీనటులు, వారి కుటుంబ సభ్యులపై కొందరు అసభ్యకరంగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రివ్యూల పేరుతో హద్దులు దాటుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె.. ఈ తరహా వ్యాఖ్యలు చేశారు.

"డిజిటల్ మీడియా విస్తరిస్తున్న కొద్దీ ఇన్‌ఫ్లుయెన్సర్లకు విమర్శలు చేయడం చాలా సులువైంది. సినిమాలు, నటీనటులు, మహిళలు, వారి కుటుంబాల గురించి చాలా దారుణంగా మాట్లాడుతున్నారు. తమను అడిగేవారు, ఆపేవారు ఎవరూ లేరనే ధైర్యంతోనే వాళ్లు ఇలా చేస్తున్నారు. స్మార్ట్‌ఫోన్లు, ఇంటర్నెట్ సులభంగా అందుబాటులోకి రావడం వల్లే ఇలాంటివి పెరిగిపోతున్నాయి" అని రాధిక పేర్కొన్నారు.

"ప్రస్తుతం సినిమా రివ్యూలు ఎవరి నియంత్రణలోనూ లేకుండా పోయాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న సమస్యే అయినా, మన దగ్గర మరీ ఎక్కువగా ఉంది. కొన్నిసార్లు సినిమా బాగున్నా.. బాగాలేదంటూ కావాలనే తప్పుడు రివ్యూలను ప్రచారం చేస్తున్నారు. ఇది చాలా బాధాకరం" అని రాధిక ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఫిర్యాదులపై చర్యలు తీసుకునేందుకు ఒక బలమైన వ్యవస్థ అవసరమన్నారు.

## 'ధురంధర్'కు మరోసారి సెన్సార్.. ఈసారి 50 కట్స్!

పాన్ ఇండియా స్థాయిలో ఘనవిజయం సాధించిన చిత్రం 'ధురంధర్'. రెండు భాగాలుగా వచ్చిన ఈ సినిమా ఓటీటీలోనూ విశేషాదరణ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. రణ్‌వీర్ సింగ్ (=ఖుఅజవవతీ ాఅఅస్త్రష్ట్ర) కథానాయకుడిగా నటించిన ఈ మూవీ తాజాగా మరోసారి సెన్సార్ బోర్డు ముందుకు వెళ్లింది. సెన్సార్ బోర్డు దాదాపు 50 కట్స్‌ను సూచించింది. ఇప్పటికే విడుదలైన చిత్రం మళ్లీ సెన్సార్‌కు ఎందుకు వెళ్లిందనుకుంటున్నారా? బుల్లితెర ప్రేక్షకుల కోసం 'ధురంధర్: ది రివెంజ్' (ఐష్ట్రబతీఖుఅస్త్రుతీ: ఎష్ట్రవ =వజవఅస్త్రవ)ను టెలివిజన్‌లో ప్రసారం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

థియేటర్లలో విడుదలైనప్పుడు ఈ సినిమాకు సెన్సార్ బోర్డు 'ఏ' సర్టిఫికెట్ జారీ చేసింది. దీంతో టీవీలో ప్రసారం చేయాలంటే, మరోసారి సెన్సార్ బోర్డు అనుమతి తీసుకోవాలి. ఈ నేపథ్యంలోనే సినిమాను మళ్లీ సెన్సార్ చేయించారు. సినిమాను వీక్షించిన సెన్సార్ బోర్డు బుల్లితెర ప్రేక్షకులకు ఇబ్బందిగా అనిపించే దృశ్యాలను తొలగించాలని చెప్పింది. మొత్తంగా 45-50 కట్స్‌ను సూచించింది. వాటిని తొలగించిన అనంతరం 'యూ/ఏ 16ం' సర్టిఫికెట్‌ను జారీ చేసింది. దీంతో సినిమా నిడివి దాదాపు 10 నిమిషాలు తగ్గినట్లు తెలుస్తోంది. అక్టోబరు 18న ఈ చిత్రం స్టార్‌గోల్డ్‌లో ప్రసారం కానుంది.



# ఒక కుటుంబానికి ఆరోగ్య బీమా ఎంతుంటే సరిపోతుంది..

ఆరోగ్య బీమా అవసరం గురించి చాలా మందికి తెలిసిందే. అలాగని, మీకు మీ కుటుంబానికి ఏదో ఒక మొత్తానికి బీమా ఉంటే సరిపోదు. మీ కుటుంబ వైద్య అవసరాలను బట్టి మీరు బీమా మొత్తాన్ని నిర్ణయించుకోవాలి. నిరంతరం పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా, ఈ రోజు సరిపోతుందని అనిపించే బీమా మొత్తం భవిష్యత్తులో మీ చిన్న వైద్య చికిత్స అవసరాలకు కూడా సరిపోకపోవచ్చు. ఇటువంటి పరిస్థితుల్లో, ఆరోగ్య బీమాను కొనుగోలు చేసేటప్పుడు సరైన బీమా హామి మొత్తాన్ని ఎంచుకోవాలి. పూర్తి ఆరోగ్య రక్షణ కోసం..ఆదాయం, వయసు, కుటుంబ పరిమాణం ఆధారంగా సరైన ఆరోగ్య బీమా కవరేజ్ ఎంత ఉంటే సరిపోతుందో ఇక్కడ తెలుసుకుందాం.

**ప్రాథమిక పరిమితి**

ప్రస్తుతం దేశంలోని ఒక సగటు కుటుంబానికి రూ.10 లక్షల బీమా కవరేజీ సరిపోతుందని బీమాకు సంబంధించిన మార్కెటింగ్ ప్రతినిధులు ప్రాథమిక అంచనాగా చెబుతున్నారు. అయితే, పెరుగుతున్న వైద్య ద్రవ్యోల్బణం తీరును బట్టి చూస్తే, ముఖ్యంగా గుండె శస్త్రచికిత్సలు, క్యాన్సర్లు, జీవితాన్ని మార్చేసే తీవ్రమైన ఇతర అనారోగ్య సంఘటనలు వంటి విషయంలో ఈ మొత్తం ప్రధాన నగరాల్లో సరిపోకపోవచ్చు. ఎందుకంటే, భారత్‌లో వైద్య ద్రవ్యోల్బణం సంవత్సరానికి 12 నుంచి 13 శాతంగా ఉంది. ఏళ్ల తరబడి చికిత్స ఖర్చులు నిరంతరం పెరుగుతున్నందున, మెట్రో నగరంలో కొద్దికాలం ×జఖలో ఉండడానికి లేదా ఒక సాధారణ శస్త్రచికిత్సకు కూడా రూ.6 నుంచి 8 లక్షల వరకు ఖర్చు కావచ్చు.

అధునాతన చికిత్సల వల్ల ఆసుపత్రి బిల్లులు పెరుగుతున్నందున, చాలా బీమా సంస్థలు ఇప్పుడు రూ.10 లక్షల ఆరోగ్య బీమాను ఒక ప్రాథమిక పరిమితిగా పరిగణిస్తున్నారు. కాబట్టి, కొనుగోలుదారులు ముందుగానే తమ పాలసీలో సూపర్ టాప్-అప్‌లను చేర్చుకోవాలి. వయసు, నగరం, జీవనశైలి మొదలగువాటిని పరిగణనలోకి తీసుకోవాలని బీమా మార్కెటింగ్ నిపుణులు చెబుతున్నారు. ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని ఆరోగ్య బీమాకు సంబంధించిన ప్రాథమిక భావన, ఆధునిక కాలంలో దాని ప్రాముఖ్యత, ఒక నిర్దిష్ట ఆరోగ్య బీమా పాలసీని ఎంచుకునే ముందు పరిగణించవలసిన అనేక కీలక అంశాలను తప్పక తెలుసుకోవాలి.

**వయసు**

ఆరోగ్య బీమా కవరేజీ ఎంత ఉండాలో నిర్ణయించుకునేటప్పుడు పాలసీదారుల వయసు చాలా కీలకం. చాలా మంది యువకులు పెద్దగా అనారోగ్య సమస్యలు లేకుండా ఉంటారు. మీరు యువకులై ఉండి, గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్ అందించే సంస్థల్లో



పనిచేస్తుంటే, తక్కువ బీమా మొత్తాన్ని ఎంచుకోవచ్చు. అయితే, మీ వయసు 40 ఏళ్లు పైబడి ఉంటే, బీమా మొత్తం మీ వార్షిక ఆదాయానికి కనీసం 3 రెట్లు ఉండడం మేలు. అంటే, మీరు సంవత్సరానికి రూ.6 లక్షలు సంపాదిస్తుంటే, రూ.18 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు కవరేజీ ఉండడం సరైంది.

**బీమా మొత్తం ఎక్కువ..ఎందుకు?**

వృద్ధుల(75, అంతకంటే ఎక్కువ వయసు ఉన్న వ్యక్తులు)కు..ముఖ్యంగా మెట్రో నగరాల్లో రూ.10 లక్షల ఆరోగ్య బీమా కవరేజ్ సరిపోకపోవచ్చు. అటువంటి వ్యక్తులు ఆరోగ్య నిపుణులతో చర్చించి రూ.15 నుంచి 25 లక్షల కవరేజ్ పరిధిని లేదా బేస్ ం సూపర్ టాప్-అప్‌ను పరిగణించడం మేలు. భారత్ అంతటా ఆరోగ్య సంరక్షణ ఖర్చులు ఒకేలా లేవు. చిన్న పట్టణాల కంటే మెట్రో నగరాల్లో వైద్య ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. మీ బీమా కవరేజ్ పెద్ద పట్టణంలో కూడా చికిత్స ఖర్చులను భరించడానికి సరిపోవాలి. రోబోటిక్ సర్జరీలు, ఆసుపత్రుల గది ఛార్జీలు, అధునాతన స్కానర్లు వంటి వాటికి గ్రామీణ ప్రాంతాల కంటే మెట్రో నగరాల్లో చాలా ఎక్కువ ఖర్చు అవుతుంది. కాబట్టి, ఆరోగ్య బీమా కవరేజీని నిర్ణయించేటప్పుడు ఒక వ్యక్తికి సంబంధించిన ఆరోగ్య బీమా కవరేజ్, కుటుంబ కవరేజ్‌తో పాటు నగర వైద్య ఖర్చులను కూడా తప్పక గమనించాలి.

**పరిగణించాల్సినవి**

సంపాదించే వ్యక్తిపై భార్య, పిల్లలు ఆధారపడి ఉంటే, ప్రాథమికంగా రూ.10-20 లక్షల ఫ్యామిలీ ఫ్లోటర్ ప్లాన్ ఉంటే సరిపోవచ్చు. అయితే, అదే కుటుంబంలో సీనియర్ సిటిజన్లు ఉంటే వారికి రూ.20-25 లక్షల(క్రిటికల్ ఇల్‌నెస్ కవరేజ్‌తో సహా) హామీ మొత్తం ఉండాలి. పాలసీలో క్యాన్సర్, కిడ్నీ ఫెయిల్యూర్, గుండె జబ్బుల వంటి వ్యాధులకు కవరేజీ ఉండేలా చూసుకోవాలి. విస్తృతమైన క్యాష్‌లెస్ ఆసుపత్రుల నెట్‌వర్క్ ఉన్న ప్లాన్‌ను ఎంచుకోవాలి. ప్లాన్‌లో క్లెయింలపై పరిమితులు లేదా కో-పేమెంట్ నిబంధనలు ఉన్నాయో లేదో తనిఖీ చేయండి. తక్కువ వెయిటింగ్ పీరియడ్ ఉన్న ప్లాన్ కోసం చూడండి.

వృద్ధాప్యంలో ఉన్నవారు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఎక్కువ. వారికి ముందు నుంచే ఏదైనా వ్యాధి ఉండే అవకాశం లేదా గతంలో హార్ట్ బైపాస్ వంటి పెద్ద శస్త్రచికిత్స చేయించుకున్న పరిస్థితి ఉండొచ్చు. సీనియర్ సిటిజన్ల కోసం ఆరోగ్య బీమాలో కవరేజీ మొత్తాన్ని నిర్ణయించేటప్పుడు వారి వైద్య చరిత్ర, ప్రస్తుత జీవనశైలి, వ్యక్తిగత ఆదాయాన్ని పరిగణించండి. యువతతో పోలిస్తే సీనియర్ సిటిజన్లకు ప్రీమియం ఎక్కువే ఉంటుంది. దీన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి.

**చివరిగా**

ప్రతి ఒక్కరి వైద్య చికిత్స అవసరాలు ఒకేలా ఉండవు. ఈ విషయాన్ని ఆరోగ్య బీమా సంస్థలు చాలా ఏళ్లుగా గమనిస్తూ వస్తున్నాయి. వ్యక్తుల ప్రత్యేక వైద్య అవసరాలను తీర్చడానికి, వారు 'రైడర్స్'(తీఱుaవతీం) రూపంలో అదనపు సదుపాయాలను రూపొందించారు. అవసరాన్ని బట్టి, తమ బీమా ప్లాన్‌ను మరింత సమర్థవంతంగా, సమగ్రంగా మార్చుకోవడానికి ఎవరైనా ఈ రైడర్లను ఎంచుకోవచ్చు. ప్రసూతి రైడర్(ఝవతీఅఱఎ తీఱuవతీ), తీవ్ర అనారోగ్య రైడర్(ఎతీఱఅఝశ్రీ అశ్రీశ్రీఅవంం తీఱuవతీ), హాస్పిటల్ క్యాష్, సూపర్ టాప్-అప్ వంటివి కొన్ని ప్రసిద్ధ రైడర్లు లేదా అదనపు సదుపాయాలు. వీటిని కూడా పరిగణనలోకి తీసుకోవచ్చు.

## పదవీ విరమణ ప్రణాళికను దెబ్బతీసే ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కోవడమెలా..



చాలా మంది పొదుపుపై దృష్టి పెట్టి పదవీ విరమణ కోసం ప్రణాళిక వేసుకుంటారు. కానీ, వారు కాలక్రమేణా డబ్బు విలువ తగ్గిపోతుందని మర్చిపోతారు. ద్రవ్యోల్బణ ప్రభావం వల్ల ఖర్చులు/జీవన వ్యయం పెరిగిపోతుంది. మీ పదవీ విరమణ ప్రణాళిక, పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా లేకపోతే మీ పొదుపు ఆశించినంత కాలం నిలవకపోవచ్చు. ద్రవ్యోల్బణం మార్కెట్ పతనంలా ఒక్కసారే భయాందోళనలను సృష్టించదు. ఇది నెమ్మదిగా, నిశ్శబ్దంగా పనిచేస్తూ, కాలక్రమేణా మీ సంపద విలువను క్షీణింపజేస్తుంది. ద్రవ్యోల్బణ ప్రభావం ఎలా పనిజేస్తుంది, దాన్ని ఎదుర్కోవడానికి మన పెట్టుబడులు ఎలా ఉంటే బాగుంటుందో ఇక్కడ తెలుసుకుందాం.

**ద్రవ్యోల్బణ ప్రభావం**

మీరు 30 సంవత్సరాల్లో పదవీ విరమణ చేయాలని ప్రణాళిక వేసుకుని, సురక్షితంగా జీవించడానికి రూ. 3 కోట్లు అవసరమని అంచనా వేసారనుకుందాం. ఈ రోజు అది ఒక పెద్ద, సురక్షితమైన మొత్తంగా అనిపిస్తుంది. కానీ, ఇక్కడే అసలు విషయం ఉంది. సగటు వార్షిక ద్రవ్యోల్బణ రేటు 6 శాతం అనుకున్నట్లయితే, రూ. 3 కోట్ల మొత్తం 30 ఏళ్ల తర్వాత సుమారు రూ. 52 లక్షలకు పడిపోతుంది. ఇప్పుడు మీ నెలవారీ ఖర్చులకు రూ. 50,000 ఖర్చు చేస్తే, 30 సంవత్సరాల తర్వాత అదే జీవనశైలిని కొనసాగించడానికి మీకు నెలకు దాదాపు రూ. 2.87 లక్షలు అవసరం అవుతాయి. ఇక్కడ ద్రవ్యోల్బణమనేది కేవలం ఒక సంఖ్య మాత్రమే కాదు. అది మీ పదవీ విరమణ కలలను హరించే ఒక అత్యంత ప్రభావిత శక్తి.

**ఆరోగ్య సంరక్షణ**

పదవీ విరమణ చెందినవారికి ఆందోళన కలిగించే అంశం, ఆరోగ్య సంరక్షణ ఖర్చులు పెరగడం. ఇవి సగటు ద్రవ్యోల్బణం కంటే వేగంగా పెరుగుతున్నాయి. భారత్‌లో వైద్యానికి సంబంధించిన వార్షిక ద్రవ్యోల్బణం 10% కంటే ఎక్కువ ఉంది. కాబట్టి, ఇలాంటి ఖర్చులకు ద్రవ్యోల్బణానికి అనుగుణంగా ప్రణాళిక వేసుకోకపోతే, పదవీ విరమణలో ఆరోగ్య సంరక్షణ అనేది అతి పెద్ద ఖర్చుగా మారవచ్చు. సమగ్ర ఆరోగ్య బీమాలో పెట్టుబడి పెట్టండి. భవిష్యత్తు వైద్య అవసరాల కోసం వైద్య రిజర్వ్ నిధిని పక్కన పెట్టండి.

**పెట్టుబడి ఎందులో?**

పదవీ విరమణ చేసిన చాలా మంది రిస్క్‌ను నివారించడానికి పూర్తిగా 'డెట్' పెట్టుబడి సాధనాలు మేలని అనుకుంటారు. కానీ, అధిక ద్రవ్యోల్బణం ఉన్న పరిస్థితుల్లో ఈ వ్యూహం విఫలం కావచ్చు. ఈ పెట్టుబడులు నామమాత్రంగా కొంత రక్షణను అందించినప్పటికీ, అవి పరిమిత రాబడిని అందిస్తాయి. దీనివల్ల మీ సంపద ద్రవ్యోల్బణం కంటే తక్కువగా పెరుగుతుంది. మరి, మెరుగైన విధానం ఏదనే విషయాన్ని కూడా తెలుసుకోవాలి. 5-8 ఏళ్ల కాలవ్యవధి పెట్టుబడులకయితే..రక్షణ, మితమైన వృద్ధి కలయిక కోసం బ్యాలెన్స్‌డ్ లేదా హైబ్రిడ్ ఫండ్లను పరిగణించడం మేలు. 8 ఏళ్లు, అంతకంటే ఎక్కువ కాలవ్యవధి ఉన్న పెట్టుబడులకయితే ఈక్విటీకి గణనీయంగా కేటాయించి దీర్ఘకాలంలో ద్రవ్యోల్బణాన్ని అధిగమించే రాబడులను లక్ష్యంగా పెట్టుకోవచ్చు.

గరిష్ఠ రాబడులను పొందడానికి, నష్టాలను తగ్గించుకోవడానికి, డెట్, ఈక్విటీ ఆస్తుల స్థిరమైన మిశ్రమంతో కూడిన వైవిధ్యభరితమైన పోర్ట్‌ఫోలియోను కలిగి ఉండండి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, 30% ఈక్విటీలో, 30% ఫిక్స్‌డ్ ఇన్‌కంలో, 30% స్థిరాస్తిలో, 10% బంగారంలో పెట్టుబడి పెట్టడం మేలు. వైవిధ్యభరితమైన పోర్ట్‌ఫోలియోలో పెట్టుబడి పెట్టడం వల్ల ద్రవ్యోల్బణం సమయంలో కూడా మీరు వివిధ పెట్టుబడులకు సంబంధించి నష్టాలను తగ్గించుకోవడానికి వీలుంటుంది. తద్వారా నష్టాన్ని తగ్గించుకుంటూనే మెరుగైన రాబడులను పొందవచ్చు.

**ఫ్లోటింగ్-రేట్ బాండ్లు**

అధిక ద్రవ్యోల్బణం ఉన్న కాలంలో ఫ్లోటింగ్-రేట్ బాండ్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడం ఒక తెలివైన చర్య కావచ్చు. ఇవి స్వల్పకాలిక లాభాలను అందించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. సాధారణంగా, ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్లు రెండూ ఒకేసారి పెరుగుతాయి. ద్రవ్యోల్బణం అంచనా వేసిన స్థాయిలను మించినప్పుడు, డిమాండ్‌ను నియంత్రించడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) స్వల్పకాలిక రెపో రేట్లను పెంచుతుంది. ఫ్లోటింగ్-రేట్ బాండ్ ఫండ్లు, ప్రామాణిక వడ్డీ రేటుకు అనుగుణంగా సర్దుబాటు అయ్యే కూపన్ రేట్లు గల బాండ్లలో పెట్టుబడి పెడతాయి.

**ఫైనాన్షియల్ ప్లానర్**

ఒక పటిష్ఠమైన పదవీ విరమణ ప్రణాళికను సరళంగా, చైతన్యవంతంగా ఉంచడంతో పాటు క్రమం తప్పకుండా సమీక్షించడం చాలా అవసరం. పదవీ విరమణ ప్రణాళిక అంటే ఒకే లక్ష్య నిధిని నిర్దేశించుకోవడం మాత్రమే కాదు. అది నిరంతర అనుకూలతకు సంబంధించినది. దీనికై మీరు అనుభవజ్ఞుడైన ఫైనాన్షియల్ ప్లానర్(ఆర్థిక సలహాదారు)ను సంప్రదించడం చాలా మంచిది. వీరు కేవలం పెట్టుబడులు పెట్టించడమే కాదు, ఊహించని ఖర్చులు/భవిష్యత్తు కోసం ఖాతాదారులను దిశా నిర్దేశం చేసి వారి ఆర్థిక ప్రగతికి సహాయపడతారు.

## వివిధ మిడ్ క్యాప్ ఫండ్లపై రాబడులివే..

ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టే విషయానికొస్తే, మీ పెట్టుబడి లక్ష్యాలను చేరుకోవడానికి సరైన మార్కెట్ క్యాపిటలైజేషన్ గల పథకాన్ని ఎంచుకోవడం చాలా ముఖ్యం. కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ ఆధారంగా వర్గీకరించిన వివిధ రకాల ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ పథకాలున్నాయి. ఈ పథకాలలో మిడ్‌క్యాప్ ఫండ్లు ప్రముఖమైనవి. మిడ్‌క్యాప్ ఫండ్లు మధ్యస్థ స్థాయి కంపెనీల్లో పెట్టుబడి పెడతాయి. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా(రాజుదీ×) నిర్ణయించిన మార్కెట్ క్యాపిటలైజేషన్ ప్రకారం కంపెనీల జాబితాలో 101-250 మధ్య ర్యాంక్ ఉన్న వాటిని మిడ్‌క్యాప్ కంపెనీలు అంటారు. ఈ ఫండ్లు సాధారణంగా లార్జ్ క్యాప్ ఫండ్ల కంటే మెరుగైన రాబడిని అందించగలవు. భారత్‌లో మిడ్‌క్యాప్ కంపెనీలు వృద్ధి దశలో ఉన్నాయి కాబట్టి, వీటికి లార్జ్ క్యాప్ కంపెనీలుగా మారే అవకాశం కూడా ఉంది. అందువల్ల, మిడ్‌క్యాప్ స్టాక్స్ ద్వారా ప్రయోజనం పొందడానికి 8-10 సంవత్సరాల పెట్టుబడి వ్యవధి కలిగి ఉండడం ముఖ్యం.

మిడ్‌క్యాప్ ఫండ్‌ను ఎంచుకునే ముందు ఫండ్‌కు సంబంధించిన మునుపటి పనితీరును విశ్లేషించడం చాలా కీలకం. అనేక మార్కెట్ సైకిళ్లలో ఫండ్ పనితీరును అంచనా వేయాలి. 2026, సెప్టెంబరు 25 వరకు అత్యుత్తమ పనితీరు కనబరిచిన మిడ్ క్యాప్ మ్యూచువల్ ఫండ్ల జాబితాను ఇక్కడ చూడొచ్చు.

గమనిక: మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు మార్కెట్ రిస్క్‌లకు లోబడి




ఉంటాయి. ఇవే ఫలితాలు భవిష్యత్తులోనూ వస్తాయని హామీ లేదు. కొన్ని పరిస్థితుల్లో నష్టాలు కూడా రావచ్చు. కాబట్టి, ఏదైనా మ్యూచువల్ ఫండ్ పథకంలో పెట్టుబడి పెట్టే ముందు సెబీ రిజిస్టర్డ్ ఫైనాన్షియల్ అడ్వైజర్‌ను సంప్రదించడం మేలు.

## టర్మ్ ఇన్సూరెన్స్ ప్రీమియం వెనక్కి.. లాభమేనా?



కుటుంబానికి ఆర్థిక భరోసాను కల్పించడంలో టర్మ్ ఇన్సూరెన్స్‌కు ఎంతో ప్రాధాన్యం ఉంది. సాధారణ టర్మ్ పాలసీలో పాలసీ కాలపరిమితి ముగిసే వరకూ జీవించి ఉంటే, ఎలాంటి సొమ్మూ వెనక్కి రాదు. దీంతో చాలామంది ఇప్పటికీ, ఈ పాలసీని తీసుకునేందుకు ఇబ్బంది పడుతుంటారు. దీన్ని గమనించిన బీమా సంస్థలు రిటర్న్ ఆఫ్ ప్రీమియం పేరుతో ప్రత్యేక ప్లాన్లను అందించడం ప్రారంభించాయి. పాలసీ కాలపరిమితి పూర్తయ్యే వరకూ పాలసీదారు జీవించి ఉంటే, చెల్లించిన మొత్తం ప్రీమియాన్ని తిరిగి ఇస్తామని చెబుతున్నాయి. పాలసీ కాలపరిమితిలో మరణం సంభవిస్తే, నామినీకి బీమా మొత్తం లభిస్తుంది. చెల్లించిన సొమ్ము తిరిగి వస్తుందనే ఆలోచనతో చాలామంది ఈ ప్లాన్ల వైపు మొగ్గు చూపుతారు. కానీ, వీటిలో ఉండే వాస్తవ ఖర్చు, ఇతర అంశాలను పరిశీలించడం అవసరం.

ప్రీమియం భారం..

ఈ పాలసీల్లో ప్రధానంగా గమనించాల్సింది ప్రీమియం ధర. ఒకే బీమా మొత్తం, కాల పరిమితి కలిగిన సాధారణ టర్మ్ పాలసీతో పోలిస్తే, వీటి ప్రీమియం రెండు నుంచి మూడు రెట్లు ఎక్కువగా ఉంటుంది. పెరిగిన ప్రీమియం భారం వల్ల చాలామంది తమ కుటుంబ అవసరాలకు సరిపడా రక్షణ కాకుండా తక్కువ బీమా మొత్తాన్ని ఎంచుకుంటారు. ఇది అనూహ్య పరిస్థితులు ఎదురైనప్పుడు కుటుంబానికి లభించాల్సిన రక్షణను తగ్గిస్తుంది. అంతేకాకుండా ఈ పాలసీల్లో లభించే సగటు రాబడి కేవలం 4.5 శాతం నుంచి 5.5శాతం మధ్య మాత్రమే ఉంటుంది. 20 నుంచి 30 ఏళ్ల సుదీర్ఘ కాలంలో ద్రవ్యోల్బణం ప్రభావం వల్ల తిరిగి వచ్చే సొమ్ము కొనుగోలు శక్తి ఇప్పటి విలువతో పోలిస్తే గణనీయంగా తగ్గిపోతుంది.

రద్దు చేసుకుంటే...

వ్యక్తిగత కారణాల వల్ల పాలసీని మధ్యలోనే రద్దు చేసుకుంటే నష్టం వాటిల్లే అవకాశం ఉంది. 2024 అక్టోబరు 1 నుంచి అమల్లోకి వచ్చిన నిబంధనల ప్రకారం ఏడాది కాలపరిమితి పూర్తయి, పూర్తి ప్రీమియం చెల్లిస్తే, ప్రత్యేక స్వాధీన విలువ లభిస్తుంది. గ్యారెంటీ సరెండర్, స్పెషల్ సరెండర్.. ఈ రెండింటిలో విలువ ఎక్కువగా ఉన్న మొత్తాన్ని కంపెనీ చెల్లించాల్సి ఉంటుంది. సాధారణంగా మూడేళ్ల తర్వాత పాలసీ రద్దు చేసుకుంటే, చెల్లించిన ప్రీమియంలో కేవలం 30 నుంచి 35 శాతమే వెనక్కి వస్తుంది. అయిదేళ్లకు 50 నుంచి 65 శాతం, పదేళ్లు దాటితేనే 80-90 శాతం వరకూ లభిస్తుంది. ముందస్తు స్వాధీనం వల్ల అసలు ప్రీమియంపై ఎలాంటి రాబడి రాకపోగా, చెల్లించిన సొమ్ములో కొంత కోల్పోవాల్సి వస్తుంది.

ఇలా చేస్తే..

తక్కువ వయసున్నవారు, సుదీర్ఘ కాలపరిమితితో బీమా తీసుకునే వారు ప్రీమియం వెనక్కి వచ్చే పాలసీలకు బదులుగా, సాధారణ టర్మ్ పాలసీని తీసుకోవడమే మేలు. ఆ రెండింటి మధ్య ఉన్న వ్యత్యాసం మొత్తాన్ని దీర్ఘకాలిక పెట్టుబడులకు కేటాయించవచ్చు. 30-40 ఏళ్ల కాలంలో ఆ మిగులు సొమ్ము మ్యూచువల్ ఫండ్ల చక్రవడ్డీ ప్రభావంతో మంచి నిధిగా మారుతుంది. పాలసీ తీసుకునే ముందు వివిధ కంపెనీల క్లెయిం పరిష్కార చరిత్ర, మినహాయింపులు, వేచి ఉండే వ్యవధిని గమనించి నిర్ణయం తీసుకోవడం మంచిది.

# పట్టాల పంపిణీతో 26వేల పేద కుటుంబాలకు భరోసా

- డబుల్ ఇంజన్ సర్కార్‌తో పేదలకు వందల రెట్ల లబ్ధి
- ఎన్టీఆర్ జిల్లాలో ఇంటి పట్టాలు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు
- రూ.28,112 కోట్ల విలువైన 707ఎకరాల భూములకు హక్కులు
- విమెన్ వర్క్ ఫోర్సులో అగ్రస్థానంలో విశాఖ, విజయవాడ
- కూటమి ప్రభుత్వ ప్రతి అడుగూ స్వర్ణాంధ్ర సాధన వైపే
- ప్రభుత్వం చేసే అభివృద్ధికి అడ్డు పడటమే గొడ్డలి పార్టీ పని
- -విజయవాడలో 'పేదలకు పట్టాభిషేకం' బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 30:**
ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రజలు వేసిన ప్రతీ ఓటుకూ న్యాయం చేస్తూ ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ జెట్ స్పీడుతో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ ముందుకు వెళ్తోందని వ్యాఖ్యానించారు. విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో నిర్వహించిన పేదలకు పట్టాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న సీఎం దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న భూములకు హక్కులు కల్పిస్తూ పేదలకు పట్టాలు పంపిణీ చేశారు. బహిరంగ సభలో ఏర్పాటు చేసిన ర్యాంపుపై మంత్రులు సత్యకుమార్ యాదవ్, నాదెండ్ల మనోహర్ తో కలిసి నడుస్తూ ప్రజలకు అభివాదం చేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి సీఎం ప్రసంగించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ.." విశాఖపట్నంలో 28 వేల మందికి, మంగళగిరిలో 5,800 కుటుంబాలకు భూములపై హక్కులు కల్పిస్తూ పట్టాలు ఇచ్చాం. ఇప్పుడు విజయవాడలో 26,401 వేల మంది కుటుంబాలకు పట్టాలు ఇస్తున్నాం. మొత్తం కలిపి ఇప్పటి వరకూ 60 వేల మంది పేదలకు పట్టాలు ఇవ్వటం నా అదృష్టంగా భావిస్తున్నాను. రూ.52 వేల కోట్ల విలువైన భూముల్ని పేదలకు ఇవ్వటం సంతోషంగా ఉంది. పేదలకు జరుగుతున్న పట్టాభిషేకం ఇది. విజయవాడలో ఇస్తున్న భూముల విలువ రూ.28,112 కోట్లుగా ఉంది. 707 ఎకరాల్లోని 34 లక్షల చదరపు గజాల స్థలానికి పేదలకు హక్కులు కల్పించాం. ఒక్కో స్థలం విలువ రూ.50 లక్షల నుంచి రూ.2 కోట్ల వరకూ ఉంటుంది. ఇదే పేదల ఆత్మగౌరవానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న పట్టాభిషేకం. దశాబ్దాలుగా పేదలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూసి చలించి మీ స్థలాలకు హక్కుల కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నాం. ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో పేదలకు పట్టాలు వచ్చేలా కృషి చేసిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు అభినందనలు తెలియచేస్తున్నా. గత పాలనలో ఐదేళ్ల పాటు విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాం, ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటాం. ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను భవిష్యత్తు కోసం జాగ్రత్తగా కాపాడుకోవాలని అందరికీ సూచిస్తున్నాను. రాష్ట్రంలో దశాబ్దాలుగా ఉన్న భూ సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ముందుకు వెళు_న్నాం. విశాఖ, వట్టిచెరుకూరు, కంగుమంది, కైకలూరు, అమలాపురం లాంటి చోట్ల ఉన్న ఈ తరహా సమస్యల్ని పరిష్కరించి పట్టాలు ఇచ్చాం." అని ముఖ్యమంత్రి అన్నారు.

**అభివృద్ధికి గొడ్డలి పార్టీ అడ్డంకులు**
"2019-24లో గత పాలకులు ప్రతి ఇంట్లోనూ ఆస్తుల వివాదాలు సృష్టించారు. పట్టాదారు పాస్ పుస్తకాలపై వారి బొమ్మలేసుకున్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టుతో ఇబ్బందులు సృష్టించారు. సర్వేరాళ్లపై బొమ్మలు వేసుకోడానికి రూ.800 కోట్లు ఖర్చు చేశారు. ఆ డబ్బులు ఉంటే పేదలకు మరింత సంక్షేమం జరిగేది. ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో భూములన్నిటిని రీసర్వే చేసి రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నాం. ఎలాంటి వివాదాలు లేని కొత్త వ్యవస్థను తీసుకువచ్చేలా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. సంక్షేమం-అభివృద్ధి- సంపద సృష్టి అనేది నిరంతరం జరిగేలా వివిధ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నాం. ఇప్పటికే రూ.1.50 లక్షల కోట్లు అభివృద్ధికి ఖర్చు చేశాం. వైసీపీ రాక్షసులు పట్టిసీమ ప్రాజెక్టుకు అడ్డంపడ్డారు. కానీ పట్టుదలతో ప్రాజెక్టు పూర్తి చేసి ఇప్పటికే 490 టీఎంసీల నీటిని తీసుకువచ్చాం. ఎల్ నినో కారణంగా కృష్ణా నదిలో శ్రీశైలం, ప్రకాశం బ్యారేజీకి నీరే రాలేదు. పట్టిసీమ నుంచి నీరు తెచ్చి డెల్టా ప్రాంతానికి నీరు ఇచ్చాం. విజయవాడకు కూడా నీటి సమస్య లేకుండా చేయగలిగాం. గోదావరి నదిలో ఈ ఏడాది ఇప్పటి వరకూ 1400 టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్లాయి. రోజుకు 75 టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్తోంది. అందులో ఓ 100 టీఎంసీలు తెచ్చుకుంటే అంతా సస్యశ్యామలం అవుతుంది. పోలవరం ప్రాజెక్టును వచ్చే ఏడాదికి పూర్తి చేసి గ్రావిటీపై తీసుకువస్తాం. కృష్ణా డెల్టాలో పొదుపు చేసిన నీటిని రాయలసీమ ప్రాంతానికి ఇస్తాం. అన్ని ప్రాంతాలకూ తాగు, సాగునీరు ఇవ్వాలన్నదే మా లక్ష్యం. మనతో పాటు మన పొరుగు రాష్ట్రాల వారు కూడా బాగుండాలన్నదే మా సిద్దాంతం. గోదావరి - కావేరి నదుల అనుసంధానం జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు నీటి కొరతే రాదు. వచ్చే మూడేళ్లలో రూ.35 వేలకోట్లతో 36 ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. 2028 కృష్ణా పుష్కరాల నాటికి కృష్ణా-గోదావరి నీళ్లు పుష్కలంగా మనకు వస్తాయి" అని సీఎం వ్యాఖ్యానించారు.

**మహిళా వర్క్ ఫోర్సులో ఏపీ కీలకం**
"అభివృద్ధి భవిష్యత్తులో సంపద సృష్టికి అవసరం. అభివృద్ధి- సంక్షేమమే కూటమి ప్రభుత్వానికి రెండు కళ్లు. ప్రజల ఆదాయాన్ని పెంచేలా మా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. పేదల సంక్షేమం మా మొదటి ప్రాధాన్యం ఇస్తున్నాం. ఠంచనుగా మొదటి తేదీనే వారికి పెన్షన్ ఇస్తున్నాం. స్త్రీశక్తి ద్వారా ఆడబిడ్డలకు డబ్బులు ఆదా అవుతున్నాయి. గత పాలకులు రూ.32 వేల కోట్ల మేర విద్యుత్ ఛార్జీల భారం వేశారు. మేం ట్రూ డౌన్ చేసి విద్యుత్ భారం తగ్గించాం. కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చాం. ఆ మాట నిలబెట్టుకున్నాం. అన్నా క్యాంటీన్ ద్వారా పేదల కడుపు నింపేలా మేం చర్యలు తీసుకుంటున్నాం. మత్స్యకారుల సేవలో, ఆటోడ్రైవర్ల సేవలో, నేతన్నల సేవలో కార్యక్రమాల ద్వారా ఆయా వర్గాలకు చేయూత అందుతోంది. వడ్డెర్లు, గీత కార్మికులకు కూడా సహకారం అందిస్తున్నాం. పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా పీ4 కార్యక్రమం తీసుకువచ్చాం. కుప్పంలో ఓ సాధారణ మహిళను టీవీఎస్ కంపెనీ దత్తత తీసుకుంది. నిన్నటి వరకూ కూలీగా ఉన్న ఆ మహిళ ఇటుకల బట్టీ యూనిట్ ను ఏర్పాటు చేసుకుని 20 మందికి ఉపాధి అందిస్తోంది. కేంద్ర గణాంకశాఖ విమెన్ వర్క్ ఫోర్సుపై ఓ నివేదిక విడుదల చేసింది. విశాఖ మొదటి స్థానంలో ఉంది. ప్రతీ వంద మందిలో 42 మంది మహిళలు ఉన్నారు. విజయవాడలో ప్రతీ వంద మందిలో 37 మంది పనిచేస్తున్నట్టు వెల్లడైంది. పారిశ్రామిక వేత్తలుగా ప్రతీ వంద మందిలో 30 శాతం మంది మహిళలే ఉన్నారు. రాష్ట్రంలో డ్వాక్రా మహిళలు ఉత్పత్తి చేస్తున్న ఉత్పత్తులను స్వయం బ్రాండ్ కింద మార్కెటింగ్ చేయిస్తున్నాం. ఇప్పటికే 5.5 లక్షల ఇళ్లు పూర్తి చేసి లబ్దిదారులకు అందించే వచ్చే ఏడాదిలోగా మరో 5.5 లక్షల ఇళ్లు ఇస్తాం. పేదలందరికీ ఇంటిజాగా, ఇల్లు, తాగునీటికి కుళాయి ఉండేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని" సీఎం వ్యాఖ్యానించారు.

**గ్లోబల్ సిటీస్ ఇండెక్స్‌లో ఏపీ నగరాలు**
పురాణ కాలంలో రాజులు యజ్ఞాలు చేస్తే రాక్షసులు అడ్డుపడే వారు. ఇప్పుడు గొడ్డలి పార్టీ అదే పనిచేస్తోంది. పేదలకు పట్టాలు ఇస్తుంటే ఎలా ఇస్తారంటూ గొడ్డలి పార్టీ అడ్డుపడుతోంది. ఇలా ఏ పనిచేసినా ఆ పార్టీ నేతలు అడ్డుపడుతున్నారు. అమరావతి ప్రజా రాజధాని నిర్మాణాల్ని కూడా ఆ పార్టీ అడ్డుకుంటోంది. ప్రపంచ బ్యాంకులు లేఖలు రాశారు. చెరుకు తోటలు తగులబెట్టారు. ఇలా నానా విన్యాసాలు చేశారు. రాజధాని నిర్మాణానికి నిధులు రాకుండా అడ్డుకునేందుకు ప్రపంచబ్యాంకుకు లేఖలు రాశారు. చెరుకు తోటలు తగలబెట్టారు. నానా విన్యాసాలు చేశారు. మూడు రాజధానులని, అమరావతి శ్మశానమని వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటులో అమరావతికి చట్టబద్ధత వచ్చిన రోజే మావిగన్ అంటూ కొత్త ఆటలు మొదలు పెట్టారు. మావిగన్ అంటే విజయవాడలో ఉన్నవారికైనా అర్థం అయ్యిందా అని ప్రశ్నిస్తున్నా. ఎవరికి ఇష్టం ఉన్నా లేకపోయినా అమరావతి అత్యుత్తమ రాజధాని నగరంగా తయారవుతుంది. విజయవాడకు, అమరావతికి అందం తెచ్చిపెట్టేది నీళ్లే. ఇది బ్లూ సిటీ, 50 శాతం పచ్చదనంతో కళకళలాడేలా నగర నిర్మాణం జరుగుతోంది. రాజధాని అమరావతిలో వినియోగించే విద్యుత్ అంతా గ్రీన్ ఎనర్జీనే. నెట్ జీరోగా నగరాన్ని తీర్చిదిద్దుతున్నాం. విజయవాడ, గుంటూరులో భూములకు విలువ పెరిగింది. ఇన్నర్ రింగ్ రోడ్డు, అవుటర్ రింగ్ రోడ్ల ద్వారా కనెక్టివిటీ పెరుగుతుంది. బుల్లెట్ ట్రైన్ సహా, 4 లేన్ రైల్వే లైన్ వస్తుంది. అమరావతి-విజయవాడ-గుంటూరు ఒకే నగరంగా తయారవుతాయి. మన విజయవాడ ప్రపంచంలోని వెయ్యి నగరాల్లో చోటు సంపాదించింది. నాణ్యమైన జీవన ప్రమాణాలు, మానవ వనరులు, పర్యావరణం లాంటి అంశాల్లో విజయవాడ, గుంటూరు, నెల్లూరు, విశాఖ చోటు సంపాదించాయి. విజయవాడ నగరంలో కాలుష్యం లేకుండా వాటర్ స్ప్రేయింగ్ చేయిస్తున్నాం. విజయవాడ ఎయిర్ పోర్టులో కొత్త టెర్మినల్ తో అత్యద్భుతంగా తీర్చిదిద్దుతున్నాం. మచిలీపట్నంలో గోవాషిప్ యార్డు షిప్ బిల్డింగ్ సెంటర్ నిర్మిస్తోంది. రూ.8 వేల కోట్ల పెట్టుబడులతో ఈ నౌకా నిర్మాణ కేంద్రం ఏర్పాటు చేస్తుంది. ప్రకాశం బ్యారేజి ఎగువన దిగువన వైకుంఠపురం, చోడవరం దగ్గర బ్యారేజీలను నిర్మించి నీటిని నిల్వచేస్తాం. అమరావతికి కనెక్టివిటీ పెరిగేలా వెస్ట్ బైపాస్ తో పాటు మరో బ్రిడ్జి కూడా నిర్మాణం చేస్తాం. రూ.50 వేల కోట్లతో పట్టణాల్లో అభివృద్ధి కార్యక్రమాలు మొదలు పెట్టాం. గ్రామీణ ప్రాంతాల్లో రూ.11 వేల కోట్లతో పనులు ప్రారంభించాం
ఒక్క కియా ప్రాజెక్టు అనంతపురంలో, వెలిగొండ మార్కాపురంలో, భోగాపురం విజయనగరంలో మార్పులు తీసుకువస్తున్నాయి. అమరావతి ఈ ప్రాంతంలో భూముల రేట్లు పెరిగాయి. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రోడ్, రైల్ నెట్వర్క్లు పూర్తై అవకాశాలను అందిపుచ్చుకోవాలి" అని ముఖ్యమంత్రి అన్నారు.

**పేటీఎం బ్యాచ్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి**
"2019-24 మధ్య కాలంలో విభజన కంటే ఎక్కువగా రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. ఇప్పుడు ఆ కష్టనష్టాలను అధిగమించి వికాసం వైపు మనం ముందడుగు వేస్తున్నాం. ప్రతీ అడుగు స్వర్ణాంధ్ర సాధన దిశగా వేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం. ఇక ఎవరి వల్లా రాష్ట్రం నష్ట పోకూడదనే కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపటమే లక్ష్యంగా మేం పనిచేస్తున్నాం. మంచి చేసే ప్రభుత్వాన్ని గుర్తించాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రజా బలమే శ్రీరామ రక్షగా 2024లో మేం అధికారంలోకి వచ్చాం. గొడ్డలి పార్టీని చిత్తుగా ఓడించి శాశ్వతంగా సమాధి చేయాలని కోరుతున్నా .ప్రభుత్వం చేసిన మంచి గురించి ప్రజలు సామాజిక మాధ్యమాల్లో పంచుకోవాలి. పేటీఎం బ్యాచ్‌ల రీల్స్‌తో సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారు. లబ్దిపొందిన వారంతా అనుభవాలు పంచుకుంటే సోషల్ మీడియా బద్దలవుతుంది. గతంలో సీఈఓ సీఎం అని పిలిచినా కలగని ఆనందం వాటర్ మాన్ అంటూ చేసిన వ్యాఖ్యతో కలిగింది. పలు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి సాగునీరు, తాగు నీరందిస్తున్నందుకు వాటర్ మాన్ అంటూ పత్రికలు రాశాయని" సీఎం వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, నాదెండ్ల మనోహర్ సహా ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## ప్రజాపాలన--2 ప్రభుత్వం ఖాయం: టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 30:**



రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారంలోకి వచ్చి ప్రజాపాలన--2 ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. సిరిసిల్లలో నిర్వహించిన 'ప్రజాపాలన ప్రగతి బాట' బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.
వేములవాడ రాజన్న సాక్షిగా చెబుతున్నానని, యూపీఏ-1, యూపీఏ-2 ప్రభుత్వాల మాదిరిగానే సీఎం రేవంత్ రెడ్డి--తన సారథ్యంలో ప్రజాపాలన ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తుందని అన్నారు. "వచ్చే ఎన్నికల్లో ప్రజాపాలన--2 ప్రభుత్వాన్ని సాధించి తీరుతాం" అని స్పష్టం చేశారు. సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని పేర్కొంటూ, "కేటీఆర్ రాసి పెట్టుకో.. మళ్లీ ఎమ్మెల్యేగా గెలవడం కల్ల" అని వ్యాఖ్యానించారు. రాజుల కాలానికి, దోపిడీ చేసిన దొరల రాజ్యాలకు కాలం చెల్లిందన్నారు. 2023లో అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని గుర్తుచేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులు, కార్మికులు, నేతన్నలు, గీత కార్మికులు సహా అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. సిరిసిల్లలో అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.
కేటీఆర్ ఆస్తులు ప్రతి ఎన్నికల అఫిడవిట్‌లో పెరుగుతున్నాయని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. కేటీఆర్‌కు సంబంధించిన ఆస్తులపై ఆయన సోదరి కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. సిరిసిల్లలో జరిగిన నేరెళ్ల ఘటనను ప్రజలు మరిచిపోలేదన్నారు. దళితులపై జరిగిన అఘాయిత్యాల విషయంలో కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు పలుమార్లు సిరిసిల్లలో పర్యటించి ప్రశ్నించారని పేర్కొన్నారు. గత పదేళ్లలో సంపాదించిన సొమ్ముతో సోషల్ మీడియా వ్యవస్థను నడుపుతూ అసత్య ప్రచారాలు చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలపై ఆరోపణలు చేశారు. సోషల్ మీడియాలో వస్తున్న కథనాలను చూసి కేసీఆర్, హరీశ్‌రావు భ్రమల్లో ఉన్నారని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు తిరిగి అధికారంలోకి వస్తామని కలలు కనవద్దని సూచించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన పరిణామాలను ప్రజలు మరిచిపోలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కులగణన నిర్వహించి దాని వివరాలను డాక్యుమెంట్ చేశామని తెలిపారు. ఈటల రాజేందర్, రాజయ్య వంటి నేతలను బీఆర్ఎస్ నుంచి ఎలా బయటకు పంపించారో ప్రజలు చూశారని అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి--డి శ్రీనివాస్ జోడీ తరహాలో రేవంత్ రెడ్డి--తన జోడీ కాంగ్రెస్‌ను మరోసారి అధికారంలోకి తీసుకు వస్తుందని స్పష్టం చేశారు. 2034 వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండేలా ప్రజల మద్దతుతో పనిచేస్తామని మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు.

## "ఖేలో తెలంగాణ" కార్యక్రమం ప్రారంభం

- ఆరోగ్యవంతమైన, చురుకైన తెలంగాణ కోసం రాష్ట్రవ్యాప్త ఫిట్‌నెస్ ఉద్యమం

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 30:**
పౌరుల్లో ఫిట్‌నెస్, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం క్రీడల శాఖ, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్+) ఆధ్వర్యంలో"ఖేలో తెలంగాణ" కార్యక్రమాన్ని ప్రారంభించింది. పౌరులు తమ దైనందిన జీవితంలో శారీరక వ్యాయామాన్ని అంతర్భాగంగా చేసుకునేలా ప్రోత్సహించడం ద్వారా తెలంగాణను ఆరోగ్యవంతమైన, చురుకైన, ఉత్సాహభరితమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడం ఈ కార్యక్రమం లక్ష్యం. నడక, పరుగు, యోగా, క్రీడలు, ఇతర ఫిట్‌నెస్ కార్యకలాపాల్లో ప్రజలు క్రమం తప్పకుండా పాల్గొనాలని ఈ ప్రచారం ప్రోత్సహిస్తోంది.
రాష్ట్ర క్రీడల మంత్రి వాకిటి శ్రీహరి ప్రజలందరూ ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు శారీరక వ్యాయామానికి కేటాయించాలని పిలుపునిచ్చారు. ఎల్బీ స్టేడియంలో జరిగిన "ఖేలో తెలంగాణ" కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ప్రజారోగ్యమే అభివృద్ధి చెందిన, సుసంపన్నమైన తెలంగాణకు పునాది అని ఆయన పేర్కొన్నారు. ఫిట్‌నెస్‌ను జీవితాంతం అలవాటుగా చేసుకోవాలని పౌరులను కోరారు.



విద్యార్థులు, యువత, మహిళలు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, వృద్ధులు, అన్ని వర్గాల ప్రజలు ఈ ఉద్యమంలో చురుకుగా పాల్గొని, తమ కుటుంబాలు మరియు సమాజాలను ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించేలా ప్రేరేపించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

**సీఎంకు ఖేలో తెలంగాణ బంధన్ చాలెంజ్**
ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మాజీ భారత క్రికెట్ కెప్టెన్ మొహమ్మద్ అజహరుద్దీన్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఐఏఎస్, శాట్స్+ చైర్మన్ శ్రీ కె. శివసేన రెడ్డి, శాట్స్+ వైస్ చైర్‌పర్సన్ ఒ మేనేజింగ్ డైరెక్టర్ డా. ఎ. సోనిబాలా దేవి, ఐఎఫ్ఎస్, డీజీపీ సి.వి. ఆనంద్, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పి.వి. సింధు, బాక్సింగ్ ఛాంపియన్ నిఖత్ జరీన్, పారా అథ్లెట్ దీప్తి జీవాంజి, షూటర్ ఈషా సింగ్ తదితర ప్రముఖులకు మంత్రి ఫిట్‌నెస్ ఛాలెంజ్ విసిరారు. పాల్గొనేవారు మరో తొమ్మిది మందిని నామినేట్ చేయాలని ప్రోత్సహించారు. తద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్యం, ఫిట్‌నెస్ సందేశాన్ని విస్తృతం చేయవచ్చని తెలిపారు. ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు, పౌరులు తమ ఫిట్‌నెస్ కార్యకలాపాలను ప్రదర్శించే 27 సెకన్ల వీడియో రీల్ రూపొందించి, మరో తొమ్మిది మందిని ఈ ఉద్యమంలో చేరాలని సవాలు చేయాలని కోరారు. ఫిట్‌నెస్ అవగాహనను సమర్థవంతంగా పెంపొందించే ఉత్తమ వీడియోలను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ

**గుర్తించి ప్రోత్సహిస్తుంది.**
స్వామి వివేకానంద ప్రేరణాత్మక సందేశమైన "లేచి నిలబడండి, మేల్కొనండి, లక్ష్యాన్ని చేరుకునే వరకు ఆగకండి" అని ఉటంకిస్తూ, ప్రతి ఇల్లు, గ్రామం, పట్టణం "జాగో తెలంగాణ -- భాగో తెలంగాణ -- ఖేలో తెలంగాణ" స్ఫూర్తిని స్వీకరించాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ థర్టీ డిప్యూటీ డైరెక్టర్ అశోక్ కుమార్ పిఆర్ ఓ కాలేరు సురేష్ గచ్చిబౌలి స్టేడియం అడ్మినిస్ట్రేటర్ కన్నం మధు కోచ్ లు క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాచిగూడలో నో పార్కింగ్ బోర్డులు ఏర్పాటు

- అక్రమ పార్కింగ్ చేస్తే కఠిన చర్యలు :
- కాచిగూడ ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్ బీ.వీరకౌశిక్

**ట్రైనెట్ న్యూస్, హైదరాబాద్ సెప్టెంబర్ 30 :**
అక్రమ పార్కిం గ్ సమస్యలను అరికట్టడానికి, ట్రాఫిక్ నియంత్రణ కోసం నో పా ర్కింగ్ బోర్డుల ఏర్పాటు అత్యం త కీలకమైన పాత్ర పోషిస్తుందని కాచిగూడ ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్ బీ.వీరకౌశిక్ అన్నారు. ట్రాఫి క్ రద్దీలను నివారించి, వాహనాలు సజా వుగా సాగేందుకు మెడిమిక్స్ వారు కాచి గూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నో పార్కింగ్ బోర్డులు ఏర్పాటు చేసేందుకు బుధవారం 26 నో పార్కింగ్ బోర్డులు అందజేశారు. ఈ మేర కు ట్రాఫిక్ సిబ్బంది, మెడిమిక్స్ సిబ్బంది తో కలిసి రామంతాపూర్ విశాల్ మార్ట్ వద్ద, చే నెంబర్ చౌరస్తా, బర్కత్ పుర రాఘవేంద్ర వద్ద, ఇండియా ఆయిల్ పెట్రో బంకు వద్ద వివిధ ప్రాంతాల్లో నో పార్కిం గ్ బోర్డులు, నింబోలిఅడ్డ ఫ్రీ లెఫ్ట్ బోర్డులు ఏర్పాటు చేశారు. అనంతరం సీఐ వీర కౌశిక్ మాట్లాడుతూ....వాహనాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్న ప్రస్తుత రోజు ల్లో, రోడ్లపై క్రమశిక్షణను కాపాడటానికి ఇవి




ఎంతో అవసరం అని అన్నారు. నో పార్కింగ్ జోన్లను స్పష్టంగా గుర్తించడం వల్ల వాహనదారులు అక్కడ పార్క్ చే యకుండా ఉంటారు, దీనివల్ల వాహనా ల రాకపోకలు సజావుగా సాగుతాయ న్నారు. ముఖ్యంగా పాదచారుల భద్రత, ప్రమాదాల తగ్గింపు, అత్యవసర సేవల ఆటంకాలు లేకుండా నో పార్కింగ్ బోర్డులు ఈ సమస్యను అరికడతాయని పేర్కొన్నారు. వివిధ ప్రాంతాలతో పాటు నో పార్కింగ్ బోర్డులు వద్ద అక్రమ పార్కిం గ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

త్రినెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సాంస్కృతికం
మన సంస్కృతి... మన గర్వం...


# ఇండియన్ బ్యాంక్ రిటైరీల సంఘం రజతోత్సవ వేడుకలు




●ముఖ్య అతిథిగా ఇండియన్ బ్యాంక్ మాజీ ఎండీ, సీఈవో పద్మజా చుండూరు
●విశిష్ట అతిథిగా సినీ నటుడు తనికెళ్ల భరణి
●జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు ప్రత్యేక ప్రదర్శన

హైదరాబాద్, సెప్టెంబర్ 30 (త్రినెట్ న్యూస్): ఇండియన్ బ్యాంక్ రిటైరీల సంఘం (ఐబీఆర్ఏ), హైదరాబాద్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక దినోత్సవం, రజతోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కాచిగూడలోని మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ప్రాంగణంలోని మాడం అంజయ్య మెమోరియల్ హాల్‌లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కార్యక్రమం జరిగింది.

ఐబీఆర్ఏ 25 సంవత్సరాల సేవలను విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకలను ఇండియన్ బ్యాంక్ మాజీ మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో పద్మజా చుండూరు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ప్రముఖ సినీ నటుడు తనికెళ్ల భరణి విశిష్ట అతిథిగా పాల్గొని తన ప్రసంగంతో సభ్యుల్లో స్ఫూర్తి నింపారు. గౌరవ అతిథులుగా ఇండియన్ బ్యాంక్ హైదరాబాద్ ఎఫ్‌జీఎం ఎం. శ్రీరామచంద్రబాబు, కిమ్స్--రెనోవా క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ చీఫ్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ పి.ఎస్. దత్తాత్రేయ, ఇండియన్ బ్యాంక్ హైదరాబాద్ జోనల్ మేనేజర్ కె. శ్రీనివాస్, మల్కాజిగిరి జోనల్ మేనేజర్ కె. సాయిప్రసాద్ పాల్గొన్నారు.

ప్రముఖ కవి, సినీ గేయ రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు ప్రత్యేక ప్రదర్శనలో భాగంగా కవిత్వం, హాస్య పేరడీలతో సభికులను అలరించారు. ఆయన ప్రదర్శన కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈ సందర్భంగా సంఘం పాతికేళ్ల ప్రస్థానాన్ని, విశ్రాంత బ్యాంకు ఉద్యోగుల సంక్షేమానికి చేపట్టిన కార్యక్రమాలను వక్తలు గుర్తుచేశారు. సభ్యుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, ఆరోగ్య--సంక్షేమ అంశాల్లో ఐబీఆర్ఏ చేస్తున్న సేవలను అభినందించారు. భవిష్యత్తులోనూ సభ్యుల మధ్య ఐక్యతను బలోపేతం చేస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. రజతోత్సవాన్ని పురస్కరించుకుని సంఘం సభ్యులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# గేమింగ్, వీఎఫ్‌ఎక్స్, యానిమేషన్ రంగాలకు జాతీయ, అంతర్జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు

●తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో ప్రత్యేక కార్యక్రమాలు: సీఎస్ సంజయ్ జాజు



హైదరాబాద్, త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 30: ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు హైదరాబాద్ నగరాన్ని గేమింగ్, వీఎఫ్‌ఎక్స్, యానిమేషన్ రంగాలకు జాతీయ, అంతర్జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు.

డిసెంబర్‌లో హైదరాబాద్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై బుధవారం డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీఎస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి సహా పలువురు ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని వన్ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. యానిమేషన్, గేమింగ్, వీఎఫ్‌ఎక్స్, కామిక్ తదితర క్రియేటివ్, ఎంటర్‌టైన్‌మెంట్ రంగాల్లో ప్రపంచ ప్రసిద్ధ సంస్థలను హైదరాబాద్‌కు ఆకర్షించి, తమ కేంద్రాలను రాష్ట్రంలో ఏర్పాటు చేసేలా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు.

"కథలు -- ఆటలు -- కలలు" అనే థీమ్‌తో యువతను ఆకర్షించేలా పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సీఎస్ వెల్లడించారు. ఇందులో భాగంగా కామిక్, గేమింగ్, వీఎఫ్‌ఎక్స్ బిజినెస్ డే నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే కామిక్ కాన్, డ్రీమ్‌హాక్, ఇండియా గేమ్ ఉత్సవ్ వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా బీ2బీ ఎక్స్‌పో, ఇన్నోవేషన్ జోన్, యానిమేషన్ స్టాళ్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆయా రంగాల్లోని సాంకేతిక పరిజ్ఞానం, నూతన ఆవిష్కరణలు, పెట్టుబడి వ్యాపార అవకాశాలను ప్రదర్శించేందుకు ఈ కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.

హైదరాబాద్‌లో ఇప్పటికే సుమారు 50 పెద్ద, 150 వరకు మధ్యతరహా యానిమేషన్, గేమింగ్ సంస్థలు ఉన్నాయని సీఎస్ తెలిపారు. మరిన్ని అంతర్జాతీయ సంస్థలను హైదరాబాద్‌కు ఆకర్షించడంతో పాటు, ఈ అభివృద్ధి చెందుతున్న రంగాల్లో రాష్ట్ర యువతకు విస్తృత అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో ఏర్పాటు చేసే కార్యక్రమాలు, ఎక్స్‌పోలు, స్టాళ్లను నగరంలోని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ప్రత్యక్షంగా సందర్శించేలా చర్యలు తీసుకుంటున్నట్లు సీఎస్ తెలిపారు. సుమారు 70 కళాశాలలకు చెందిన విద్యార్థులతో పాటు దాదాపు 50 వేల మంది సందర్శకులు ఈ కార్యక్రమాలను సందర్శించేలా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.

యువతలో సృజనాత్మకత, నైపుణ్యాలను ప్రోత్సహిస్తూ హైదరాబాద్ నగరాన్ని గ్లోబల్ క్రియేటివ్ ఎంటర్‌టైన్‌మెంట్ పరిశ్రమలకు కేంద్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సీఎస్ సంజయ్ జాజు తెలిపారు.

# విఖ్యాత గాయని సుశీల స్వర సామ్రాజ్ఞి

హైదారాబాద్, రవీంద్రభారతి, త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 30: విఖ్యాత నేపథ్య గాయని డాక్టర్ పి సుశీల లను గాంధీ స్ఫూర్తి పురస్కారం తో పాటు స్వర సామ్రాజ్ఞి బిరుదుతో సత్కార సభ రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై శృతి లయ ఫౌండేషన్ సీల్ వెల్ కార్పొరేషన్. నిర్వహణలో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యం తో జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసన మండలి సభ్యులు దాసోజు శ్రవణ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కోలేటి దామోదర్ సంఖ్యా శాస్త్ర వేత్త దైవజ్ఞ శర్మ తదితరులు తో సత్కరించి మాట్లాడారు సుశీల పాట తర తరాలు నిలిచి ఉంటుందని అన్నారు గాంధీ సత్య పవిత్రతకు ప్రతీక కాగా సుశీల శృతి పవిత్రతకు ప్రతీక గాంధీ వలెనే సుశీల మృదు భాషి మిత భాషి అని చెప్పి గాంధీ పురస్కారం ఆమెకు ప్రదానం చేయటం సముచితం అన్నారు అధ్యక్షత వహించిన పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కోలేటి దామోదర్ మాట్లాడుతూ సుశీల దక్షిణ భారతం లోని అన్ని భాషలూ లో పాడారు అని చెప్పారు ఆమెకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డు ప్రకటించాలనీ కోరారు సుశీల మాట్లాడుతూ ప్రజల హృదయంలో తనకు తొమ్మిది పదుల వయసు పై పడినా ప్రజల హృదయాలలో నిలిచి ఉంటాం గొప్ప అవార్డ్ అన్నారు ఎందరో మహానుభావులు అడుగిడిన రవీంద్ర భారతి



వేదిక కు అవార్డ్ ఇవ్వాలి అని అన్నారు ఇదే వేదికపై ఇటీవల ఏ సి పి గా పదవీ విరమణ చేసిన జితేందర్ రెడ్డి నీ అతిథులు సర్వీస్ ఐకాన్ అవార్డ్ తో సత్కరించారు వేదిక పై టి జి ఓ నాయకుడు శ్రీనివాస్ ముత్యాల హరి కిషన్ రత్నాకర్ గంగా ప్రసాద్ రహీమ్ తదితరులు పాల్గొన్నారు మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు ప్రముఖ గాయనీ గాయకులు ఆమని సుభాష్ చంద్ర తేజ ఆంజనేయ శాస్త్రి అరుణ శ్రీదేవి శోభ తదితరులు మధురమైన పాటలు ఆలపించారు వీణా పాణి వేద ఆశీర్వాదం గాంధీ వ్యాఖ్యానం సందర్భోచితం గా ఉన్నాయి

# అలరించిన తెలుగు--హిందీ సినీ సంగీత విభావరి




●మధుర గీతాలతో ఆకట్టుకున్న గాయనీ గాయకులు

హైదరాబాద్, సెప్టెంబర్ 30 (త్రినెట్ న్యూస్): శ్రీ శ్రేష్ఠ మ్యూజికల్ ఈవెంట్స్ సంస్థ అధ్యక్షురాలు, గాయని, వ్యాఖ్యాత శ్రీమతి సీత గరిమెళ్ల ఆధ్వర్యంలో ఈ నెల 22న హైదరాబాద్‌లోని చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వహించిన తెలుగు--హిందీ సినీ సంగీత విభావరి సంగీతాభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. "మనసు కోవెలగా... మమతల మల్లెలుగా..." పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు గాయనీ గాయకులు పాత, కొత్త సినీ గీతాలను ఆలపించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.మంగళవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు జరిగిన ఈ సంగీత కార్యక్రమంలో తెలుగు, హిందీ చిత్రాలకు చెందిన సుమధుర గీతాలను కళాకారులు తమదైన శైలిలో ఆలపించారు. గాయకుల గాన ప్రతిభకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ప్రతి పాట ముగిసిన అనంతరం సభికుల కరతాళధ్వనులతో గానసభ ప్రాంగణం మార్మోగింది.గాయకులు హేమ హారిక, అనురాధ, కృష్ణవేణి, శోభ, దుర్గతో పాటు సుబ్బారెడ్డి, భీమేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, లక్ష్మీనారాయణ, ఏవీఆర్ రత్నం, ఆనంద్, నరేంద్ర, వెంకటరెడ్డి తదితరులు తమ గానంతో అలరించారు. కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు కళాకారుల ప్రతిభను అభినందించారు.సంగీతం మనసుకు ప్రశాంతతను అందించడంతోపాటు మానవ సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని వక్తలు పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా వర్ధమాన గాయనీ గాయకులకు మంచి వేదిక లభిస్తుందని తెలిపారు. కళలు, కళాకారులను ప్రోత్సహించేందుకు శ్రీ శ్రేష్ఠ మ్యూజికల్ ఈవెంట్స్ చేస్తున్న కృషిని ప్రశంసించారు.ఈ కార్యక్రమాన్ని త్రినెట్ లైవ్ టీవీ, గానసభ టీవీ 1966 ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేశారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన అతిథులు, కళాకారులు, సంగీతాభిమానులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా 'స్వర లహరి--పాడుతా తీయగా చల్లగా'




మధుర గీతాలతో అలరించిన గాయనీ గాయకులు

హైదరాబాద్, సెప్టెంబర్ 30 (త్రినెట్ న్యూస్): మహిళా మ్యూజికల్ ఈవెంట్స్ సీజన్--68 ఆధ్వర్యంలో బుధవారం చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ సంగీత కళావేదికలో నిర్వహించిన 'స్వర లహరి--పాడుతా తీయగా చల్లగా' సంగీత కార్యక్రమానికి త్రినాథరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సాగిన ఈ సంగీత విభావరిలో గాయనీ గాయకులు అలనాటి, ఆధునిక సినీ గీతాలను ఆలపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సంగీత ప్రియుల కరతాళ ధ్వనుల మధ్య కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది.

కృష్ణ నాయక్, జగదీశ్, సుబ్బిరెడ్డి, మనోహర్, లక్ష్మీనారాయణ, పద్మశ్రీ, సౌభాగ్య, రమాదేవి, అక్కి నరసింహులు, రాజారాం, బీఎస్ఎన్ఎల్ ప్రసాద్, కామేశ్వరి, చిత్ర, కల్యాణి, శోభ, జ్యోతి, నిత్యానంద్, చక్రపాణి, సుబ్రహ్మణ్యం, కావ్య తదితరులు తమ గానంతో శ్రోతలను అలరించారు.

డాక్టర్ ప్రేమారెడ్డి తదితర ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొని గాయనీ గాయకులను అభినందించారు. నిర్వాహకురాలు, గాయని మహేశ్వరి కాసోజు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. సంగీతాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా 'వెండితెర స్వర వైభవం'






లైవ్ ఆర్కెస్ట్రాతో అలనాటి మధుర గీతాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 30 (త్రినెట్ న్యూస్): కాకినాడ మ్యూజికల్ గ్రూప్ ఆధ్వర్యంలో బుధవారం చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన మందిరంలో నిర్వహించిన 'వెండితెర స్వర వైభవం' సంగీత కార్యక్రమం ఘనంగా ముగిసింది.

కాకినాడ మ్యూజికల్ గ్రూప్ మాజీ అధ్యక్షుడు, ఎన్ఆర్ఎస్ఏ--ఇస్రో మాజీ డిప్యూటీ డైరెక్టర్ దివంగత డి.వి. రాజు స్మారకార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ మాజీ జాయింట్ కలెక్టర్ డాక్టర్ బీఎస్‌వీఎస్ మూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రముఖ సాహితీవేత్త, 'ప్రసార కళా ప్రవీణ' డాక్టర్ ఓలేటి పార్వతీశం అధ్యక్షత వహించారు.

ప్రముఖ గాయకులు డాక్టర్ కొమాండూరి రామాచారి, బి. వినోద్‌బాబు, చింతలపాటి సురేష్ గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. నంది, కీర్తి పురస్కార గ్రహీత వి. శశికళా స్వామి, 'సింగింగ్ స్టార్' బి. విజయలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలువురు ప్రముఖులు, సంగీతాభిమానులు హాజరయ్యారు.

గాయకులు జి.ఎస్.జె. కుమార్, బి. కృష్ణకుమార్, వి.ఎస్. రామచంద్రం, ఎం.ఆర్. ప్రసాద్, ఇందునయన, కె. భవ్య, ఏ.వి. అష్మితారెడ్డి, సి. శరణ్యాక్షిత తదితరులు లైవ్ ఆర్కెస్ట్రా సహకారంతో ఆలపించిన అలనాటి మధుర గీతాలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి.

కీబోర్డుపై బి. సూర్యతేజ, పి. రవితేజ, రిథమ్ ప్యాడ్స్‌పై ఎన్. శివరామిరెడ్డి, తబలా--ఢోలక్‌పై పి. విద్యాసాగర్, ఎన్. అనిల్ సంగీత సహకారం అందించారు. కార్యక్రమాన్ని జి.ఎస్.జె. కుమార్, కార్యదర్శి టి. రవికుమారి తదితరులు సమన్వయం చేశారు.

edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136